తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం : fb.com/vaartha
PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM
21-1-2024 ఆదివారం సంపుటి : 29 సంచిక : 351, పేజీలు : 10+4 వెల : 8.00





శనివారం శ్రీరంగంలోని రంగనాథస్వామి ఆలయంలో ఐరావతం ఆశీస్సులందుకుంటున్న ప్రధాని మోడీ

# శ్రీరంగనాథస్వామి ఆశీస్సులందుకున్న ప్రధాని

## మోడీ పర్యటనలతో పెరుగుతున్న టెంపుల్ టూరిజం

**చెన్నై, జనవరి 20:** భూలోక వైకుంఠంగా పేరుపొందిన శ్రీరంగనాథస్వామి ఆలయాన్ని ప్రధాని నరేంద్రమోడీ శనివారం సందర్శించారు. సాంప్రదాయ తమిళ వస్త్రధారణ ధోతి అంగవస్త్రంతో ఆలయానికి వచ్చిన మోడీ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసారు. అనంతరం ఆలయపూజారులు ఆయనకు ఆశీర్వచనాలు చేసారు. ఆలయంలోని వివిధ దేవతామూర్తులను ప్రధాని దర్శించుకున్నారు. ప్రాంగణంలోని ఆలయ ఏనుగుకు మేత అందించి ఆశీర్వాదం తీసుకున్నారు. కావేరి, కొల్లిడామ్ నదులమధ్య దీవిలో వెలిసిన వైష్ణవ మందిరమే శ్రీరంగనాథస్వామి ఆలయం. ఇక్కడ మహావిష్ణువు శ్రీరంగనాథుడిగా భక్తులు పూజలు అందుకుంటునాడు. తమిళులు రంగనాథర్‌గా స్వామిని భక్తితో కొలుస్తారు. ఆలయ నిర్మాణంలో చోళులు పాండునయలు హొయసల రాజులు, విజయనగర సామ్రాజ్య పాలకులు పాలుపంచుకున్నట్లు చరిత్రకారులు చెప్పారు. కాగా అయోధ్య రామమందిరం ప్రారంభోత్సవం నేపథ్యంలో ప్రధాని నరేంద్రమోడీ దేశంలోని వివిధ ఆలయాలను సందర్శిస్తున్నారు. అందులో భాగంగానే ప్రధాని శనివారం శ్రీరంగనాథ స్వామిని దర్శించుకున్నారు. ఉదయం చెన్నైకి వచ్చిన ప్రధానికి తమిళులు ఘనంగా స్వాగతం పలికారు. చెనన్నైలోని ప్రధానిరోడ్‌షోగా ముందుకు సాగారు. రోడ్డుకు ఇరుపక్కలా బారులు తీరిన జనం జైశ్రీరాం నినాదాలతో హోరెత్తించారు. వారందరికీ అభివాదం చేస్తూ ప్రధానిమోడీ ముందుకు సాగారు. ఇదిలా ఉంటే ప్రధాని దక్షిణాది పర్యటనలతోపాటు ఎక్కడకు వెళ్లినా ముందు దేవాలయాలను దర్శించుకుంటున్నారు.

గుజరాత్‌నుంచి ఉత్తరప్రదేశ్;రాజస్థాన్, తమిళనాడు, కర్ణాటక, కేరళ రాష్ట్రాల పర్యటనల్లో మోడీ ప్రసిద్ధ దేవాలయాన్నింటిలోనూ ప్రత్యేక పూజలు చేసారు. ఆంధ్రప్రదేశ్‌లోని లేపాక్షి మందిరాన్ని కూడా సందర్శించిన మోడీ టెంపుల్ టూరిజం పెంచేందుకుగాను ప్రత్యేకప్రణాళికతో ఉన్నట్లు బిజెపి వర్గీయులు చెపుతున్నారు. అంతేకాకుండా మోడీ ఈనెల 22వ తేదీ అయోధ్య రామమందిర ప్రారంభోత్సవం కోసం అనుష్ఠానంతో ఉన్న సంగతి తెలిసిందే. 11రోజులపాటు నిష్టగా ఉన్న ప్రధాని మోడీ అయోధ్యలో ఆరోజు ప్రాణప్రతిష్ఠచేసిన బాలరాముని విగ్రహ కళ్లకు ఉన్న సంకెళ్లను తొలగించి ప్రారంభోత్సవాన్ని లాంఛనంగాప్రకటిస్తారు. 12.20 గంటలనుంచి ఒంటిగంటమధ్య భాగంలో జరిగే ఈ ప్రారంభోత్సవానికి దేశ విదేశాలనుంచి అతిథులు వస్తున్న సంగతి తెలిసిందే.

# కార్మిక భద్రత ప్రభుత్వ లక్ష్యం

≫ పర్యవేక్షణ యంత్రాంగం అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు.పరి శ్రమలో ఎటువంటి దుర్ఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పారిశ్రామిక ప్రమాదాల నివారణకు ఒక పారిశ్రామిక భద్రత విధానం ఉండాలని ముఖ్యమంత్రి జగన్ వ్యాఖ్యానించారు.ఈ దిశలోనే గతంలో మనం తీసుకున్న నిర్ణయాలకు అనుగుణంగా సేఫ్టీపాలసీని తీసుకుని రావడం జరుగుతుందన్నారు. పరిశ్రమల భద్రత కోసం ప్రస్తుతమున్న రెగ్యులేటరీ వ్యవస్థలన్నీ సేఫ్టీ పాలసీ కిందకు తీసుకుని రావాలని దిశలో ప్రభుత్వం అడుగులు ముందుకు వేస్తుందన్నారు..ఏడాదికి రెండు సార్లు కాంప్లియన్స్ నివేదికలు,నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు అమలు చేయాలని సీఎం జగన్మోహన్‌రెడ్డి ఆదేశించారు.ప్యాక్టరీలపై బలమైన పర్యవేక్షణ యంత్రాంగం,థర్డ్ పార్టీ తనిఖీలు జరగాలన్నారు. పరిశ్రమల భద్రత,పర్యావరణ పరిరక్షణకు అమలు చేస్తున్న నిబంధనల పరిశీలనకు జిల్లా స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేయాలని నిర్ణయిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు.అందుకు సంబంధించి ఉత్తర్వులను జారీ చేసినట్లు అధికారులు సీఎం జగన్‌కు వివరించారు. జిల్లా స్థాయి కమిటీలు ఆయా పరిశ్రమలన్నింటిని మూడు నెలలలోపు తనిఖీ చేసి,నివేదికలను సమర్పించాల్సి ఉంటుంది. ప్రమాదకర పరిశ్రమలు,ఖనిజాలు,రసాయనాల నిల్వచేసి,తయారు చేసేవి,రక్షణరంగానికి అవసరమైన పేలుడు పదార్ధాల నిల్వ,తయారీ కర్మాగారాలు,ప్రమాదాలు జరగడానికి ఆస్కారమున్న రెడ్ కేటగిరిలో ఉండే పరిశ్రమలపై ఖచ్చితంగా జిల్లా స్థాయి కమిటీలు పర్యవేక్షణ నిర్వహించాల్సి ఉంటుంది. కమిటీల విధివిధానాలపై ఇప్పటికే అధికారులు రూపొందించిన నివేదికలపై. ముఖ్యమంత్రి జగన్ తాజా అంశాలపై అధికారులను ఆరా తీసారు. ఈ కమిటీలు గుర్తించిన లోపాలను సరిచేసి,అందుకు సంబంధించిన నివేదికను నిర్దేశిత నమూనాలో 30రోజులలోపు పరిశ్రమల నిర్వాహకులకు అందించాలన్నారు.

# 22న తుది ఓటర్ల జాబితా ప్రచురణ

≫ ఓటర్ల దినోత్సవం (జనవరి25). తదితరాలపై సీఈవో సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ ఎస్ డిల్లీరావు మాట్లాడుతూ ఈసీఐ, సీఈవో మార్గదర్శకాలకు అనుగుణంగా ఈ నెల 22వ తేదీన తుది ఓటర్ల జాబితా ప్రచురణకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అదే విధంగా ఎన్నిక సిబ్బందిగా విధుల నిర్వహణకు అవసరమయ్యే ఉద్యోగుల డేటాబేస్ రూపకల్పనను పూర్తిచేయడంపై దృష్టిసారించినట్లు వెల్లడించారు. షెడ్యూల్ ప్రకారం ఆర్వో, ఏఆర్వోల శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. జనవరి 25వ తేదీన జాతీయ ఓటర్ల దినోత్సవం (ఎన్‌వీడీ) నేపథ్యంలో బూత్ స్థాయి వరకు ప్రత్యేక కార్యక్రమాల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ డిల్లీరావు వివరించారు. మీడియా కాన్ఫరెన్స్‌కు ఎన్నికల సెల్ సూపరింటెండెంట్ సీహెచ్ దుర్గాప్రసాద్ తదితరులు హాజరయ్యారు.

## అధికారుల్లో భయం...భయం

≫ వెల్లువెత్తుతున్నాయి. 2021వ సంవత్సరంలో మున్సిపల్ కార్పోరేషన్ కార్యాలయంలో ఔట్ సోర్సింగ్‌లో పనిచేసిన కంప్యూటర్ ఆపరేటర్లు ప్రతాప్‌నాయక్, శివకుమార్, విజయకుమార్‌లు ఎలక్షన్ ఫోటో ఐడెంటిటీ కార్డు (ఎపిక్)బోగస్ కార్డుల తయారీకి సహకరించారనేది ఈ ఫిర్యాదు కథనం.అయితే ఆ ముగ్గురు తమకు ప్రమేయం లేదని విచారణలో చెప్పారనేది కమిషనర్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో వెలుగుచూసిన విషయం. దీనిపై మరింత లోతుగా దర్యాప్తుచేయడానికి ఫోరెన్సిక్ విభాగం విచారణ చేయాలని కోరడం కూడా పలు అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. ఇదిలా ఉండగా తాజాగా ఇద్దరు తాశీల్ధార్‌లపై ప్రస్తుతం తిరుపతి కలెక్టరేట్‌లో ఏఓగా పనిచేస్తున్న ఎం.జయరాములు 2021 ఉప ఎన్నికల్లో ఏఈఆర్ఓగా,తిరుపతి అర్బన్ తాశీల్ధార్‌గా వ్యవహరించారు. తిరుపతి అర్బన్ మండలం డిప్యూటీ తాశీల్దార్‌గా ఎన్నికల్లో పాల్గోన్న ,ప్రస్తుతం పుత్తూరులో డిటి)గా పనిచేస్తున్న ఆయనను ఎన్నికల కమిషన్ సస్పెండ్‌చేయించింది. ఈ ప్రభావం రానున్న ఎన్నికల్లో ఖచ్చితంగా చూపు తుందని కూడా చర్చించుకోవడం కొసమెరుపు.

## రాష్ట్రంలో కులగణన ప్రక్రియ ఆరంభం

≫ నెంబర్, కుటుంబసభ్యుల వివరాలు, రేషన్ కార్డు నెంబర్, ఇంటి రకం, డ్రింకింగ్ వాటర్ సౌకర్యం, గ్యాస్ సదుపాయం, పశుసంపద సమాచారం తీసుకుంటారు. ఇక ఆ తర్వాత సెక్షన్‌లో కులం, ఉప కులం, మతం, వృత్తి, పంట భూమి, నివాస భూమి వంటి వివరాలు సేకరిస్తారు. రాజకీయ లాభం కోసమే కులగణన అంటూ ప్రతిపక్షాలు విమర్శలు చేస్తుంటే, ప్రజలకు మరింత మెరుగ్గా సంక్షేమం అందించడం కోసమే అంటుంది వైసీపీ ప్రభుత్వం కులగణన ప్రక్రియకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది.



శనివారం ఉరవకొండలో మంత్రి కాన్వాయ్‌ను అడ్డుకొంటున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

# అంగన్వాడీల ఆందోళన ఉధృతం

≫ పరిష్కరించాలని కోరారు. విజయవాడ, గుంటూరు,. విజయనగరం, కాకినాడ, రాజమండ్రి,నెల్లూరు అంగన్‌వాడీ ఆందోళన తీవ్రస్థాయిలో సాగింది.

### ఉరవకొండలో...

**ఉరవకొండ, జనవరి 20 ప్రభాతవార్త:** రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికు అంగన్‌వాడీల సెగ తగిలింది. ఈనెల 23న రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అనంతపురం జిల్లా ఉరవకొండ పర్యటనకు వస్తున్న సందర్భంగా ఏర్పాట్లను పర్యవేక్షించడానికిగాను జిల్లా ఇంచార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి శనివారం ఉరవకొండకు వచ్చి అనంతపురం-బళ్లారి 42వ నంబర్ జాతీయ రహదారి పక్కన సభాస్థలిని పరిశీలించిన అనంతరం కలెక్టర్ బి.గౌతమి, ముఖ్యమంత్రి ప్రోగ్రాం కో ఆర్డినేటర్ తలశిల రఘురాం, ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానాన్ని పరిశీలించడానికి బయలుదేరారు. దీంతో విషయం తెలుసుకున్న అంగన్‌వాడీలు ఆయన కాన్వాయ్‌ను తహశీల్దార్ కార్యాలయం ముందు ప్రధాన రోడ్డుపైన అడ్డుపడ్డారు. మా న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని, మాకు సమాధానం చెప్పి వెళ్లాలని ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికు వ్యతిరేకంగా నినాదాలతో హోరెత్తించారు. దీంతో పోలీసులు పదుల సంఖ్యలో అంగన్‌వాడీలను చుట్టుముట్టి వారిని పక్కకు లాగేయడానికి ప్రయత్నించగా అంగన్‌వాడీలు, వారికి మద్దతుగా ఉద్యమం నిర్వహిస్తున్న సీపీఎం నాయకులు మధుసూదన్, రంగారెడ్డి, చెన్నరాయుడులు తీవ్రంగా ప్రతిఘటించారు. దీంతో అంగన్‌వాడీలు, పోలీసులకు మధ్య తీవ్రస్థాయిలో పెనుగులాట చోటు చేసుకుంది. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, కలెక్టర్, ఇతర ప్రజాప్రతినిధులు అరగంటపాటు వాహనాల్లో ఉండిపోవాల్సి వచ్చింది. వివరాల డీఎస్పీ నరసింహప్ప నేతృత్వంలో పోలీసులు రోప్ పార్టీల సాయంతో అంగన్‌వాడీలను, సీపీఎం, సీపీఐ నాయకులను పక్కకు పడవేసి మంత్రి కాన్వాయ్ ముందుకు వెళ్లడానికి దారిచ్చారు. ఈక్రమంలో పోలీసులతో జరిగిన పెనుగులాటలో 8 మంది వరకు అంగన్‌వాడీలు గాయపడ్డారు. ఒకరిద్దరి కాళ్ళు, చేతులు విరిగినట్లు తెలుస్తుండగా మిగిలిన వారికి తలకు గాయాలయ్యాయి.

## 27న సీఎం జగన్ ఎన్నికల శంఖారావం

≫ ఉత్తరాంధ్రా నుంచి ఎన్నికల సమర శంఖారావం పూరించనున్నారని తెలిపారు. 27వ తేదీ మధ్యాహ్నం రెండు గంటలకు జరిగే ఈ సభలో ఉత్తరాంధ్రాలోని 34 శాసనసభా నియోజకవర్గాలకు చెందిన పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొంటారని మజ్జి శ్రీనివాసరావు వివరించారు. ఒక్కో నియోజకవర్గం నుంచి కనీసం పదివేల మంది హాజరయ్యేలా కార్యక్రమానికి రూపకల్పన చేస్తున్నామని, ఇదే దిశగా ఇప్పటికే నియోజకవర్గాల్లో పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు.

# వైఎస్సార్ ఆశయాల కోసం చివరిదాకా పోరాడుతా

≫ మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ వైఎస్ఆర్ ఆశయాల కోసం కాంగ్రెస్ పార్టీలో చేరానని, రాష్ట్రంలో రాజ్యాంగానికి ఏ మాత్రం గౌరవం లేకుండా పోయిందన్నారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాల కోసం వైఎస్ఆర్ ఎంత దూరమైనా వెళ్లేవారన్నారు. ఇవాళ దేశంలో సెక్యులరిజం అనే పదానికి అర్థం లేకుండా పోయిందన్నారు. ప్రజారంజక పాలన అనేదే లేకుండా నియంతృత్వ విధానాలు చోటుచేసుకున్నాయని ఆమె అన్నారు. మళ్లీ సెక్యులరిజం, సమానత్వం నెలకొనాల్సిన అవసరం వచ్చిందని, దేశానికి మంచి జరగాలంటే మళ్లీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలన్నారు. వైఎస్ఆర్ కోరుకున్నట్లు రాహుల్‌గాంధీని ప్రధానిని చేసే వరకు పోరాటాన్ని ఆపనని షర్మిల అన్నారు. అనంతరం మాజీమంత్రి అహ్మదుల్లాను కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. మాజీమంత్రి రఘువీరారెడ్డి మాట్లాడుతూ దివంగత నేత వైఎస్ఆర్ వెంట ఉంటూ రాష్ట్రంలో ప్రజారంజక పాలన అందించామన్నారు. ఎన్నో సంక్షేమ పథకాలను అమలయ్యేలా చూశామని, మళ్లీ ఆ మహానేత తనయురాలు వైఎస్ షర్మిలకు ఏపీలో కాంగ్రెస్ పార్టీ పగ్గాలు ఇచ్చి రాష్ట్రంలో పునర్వైభవం తీసుకువచ్చేందుకు ఆమె వెంట నడుస్తామన్నారు. అనంతరం మాజీ రాజ్యసభ సభ్యులు కెవిపి రామచంద్రరావు మాట్లాడుతూ వైఎస్ఆర్ కుటుంబం, మా కుటుంబం వేరు కాదని, నాకు కూతురైనా కోడలైనా షర్మిలనే అన్నారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్ షర్మిల క్రియాశీలక పాత్ర పోషిస్తుందని, మళ్లీ కాంగ్రెస్ పార్టీ బలపడడటం ఖాయమన్నారు. మాజీమంత్రి శైలజానాథ్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతమై షర్మిల అధినాయకత్వంలో రాజన్నపాలన రావడం ఖాయమన్నారు. అనంతరం వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాష్ట్ర కాంగ్రెస్ మీడియా ఛైర్మన్ ఎన్.తులసిరెడ్డి, బద్వేలు మాజీ ఎమ్మెల్యే కమలమ్మ, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటి ప్రెసిడెంట్లు జంగా గౌతమ్, షేక్ మస్తాన్‌వలి, పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి వేలూరు శ్రీనివాసరెడ్డి, కదిరి కాంగ్రెస్ నాయకులు శాన్వాజ్, రాయచోటి, బద్వేలు, తదితర ప్రాంతాల నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## యానాం మున్సిపల్ కమిషనర్‌ని సస్పెండ్ చేస్తూ కలెక్టర్ ఉత్తర్వులు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , జనవరి 20, ప్రభాతవార్త:** యానం నియోజకవర్గం యానం మున్సిపల్ కమీషనర్‌గా విధులు నిర్వహిస్తున్న ఆరుల్ ప్రకాశంని గవర్నర్ ఆదేశాల మేరకు కలెక్టర్ వల్లవన్ సస్పెండ్ చేశారు. యానంలో నడుస్తున్న పేకాట క్లబ్‌లకు నిబంధనలకు విరుద్ధంగా విక్టరీ, గుడ్‌లక్‌లకు సరైన పత్రాలు లేకుండా అనుమతులు ఇవ్వడంతో మున్సిపల్ కమిషనర్ లైసెన్స్ రెన్యువల్ చేశారని ఫిర్యాదు రావడంతో క్రమ శిక్షణ చర్యల్లో భాగంగా సస్పెండ్ చేస్తూ కలెక్టర్ వల్లవన్ ఉత్తర్వులు జారీ చేశారు. పుదుచ్చేరి కలెక్టర్ వల్లవన్ అనుమతి లేకుండా అరుల్ ప్రకాశం యానం విడిచి వెళ్లరాదని ఆదేశించారు. మున్సిపల్ మేనేజర్‌గా పనిచేస్తున్న ఖండవిల్లి రామకృష్ణని ఇంచార్జ్ కమిషనర్‌గా నియమించారు.

# కోనసీమ హింసకు కేంద్రమా?

≫ అవసరమైన బ్రిడ్జిలు నిర్మించి కాకినాడ నుంచి నరసాపురం నరసాపురం నుండి విజయవాడ వరకు రైల్వే లైన్‌లను అభివృద్ధి పరుస్తామని పేర్కొన్నారు. కొబ్బరి దింపు వలపు కార్మికులకు భీమా పథకాన్ని ప్రవేశపెడతామని ఈ సందర్భంగా చెప్పారు. ఎమ్మెల్యే టికెట్లను మారుస్తున్న జగన్ తీరును తప్పుపట్టారు. చిల్లర జగ్గిరెడ్డి, అనపర్తి రెడ్డి హోల్సేల్ అవినీతి సామ్రాట్ ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డిలను మార్చే దమ్ము ధైర్యం జగన్‌కు లేదని సవాల్ విసిరారు. ఎస్సీలు, బీసీలు సీట్లను మార్చి వారిని అవమానపరుస్తున్నారని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. జగన్ తిరిగి అధికారంలోకి వస్తే రాతియోగంలోకి ఏపీ వెళ్లిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. టిడిపి అధికారంలోకి వస్తే సువర్ణయోగం వస్తుందని పేర్కొన్నారు. జనసేన టిడిపి ఉమ్మడి మేనిఫెస్టోను త్వరలో ప్రకటిస్తామని తెలిపారు. ఇప్పుడున్న ఈ ప్రభంజనం చూసి గెలుస్తామని ఇంట్లో కూర్చోవద్దని ప్రతీ ఒక్కరూ ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.మండపేట నియోజకవర్గం వైసిపి ఇంచార్జి తోట త్రిమూర్తులుపై ధ్వజమెత్తారు. వాసన పసిగట్టి అధికారంలో ఏపార్టీ వస్తే ఆ పార్టీలోకి జంపు జిలాని అని ఎద్దేవా చేశారు. ఎక్కడ అధికారం ఉంటే అక్కడికి వాలిపోయే మనస్తత్వం అని విమర్శించారు. అరాచకాలు చేయడంలో అందవేసిన చెయ్యని దుయ్యబట్టారు. ఈ నియోజకవర్గంలోని ఇసుక ర్యాంపులు క్వారీలలో రూ.500 కోట్లు పైగా అవినీతి చేసి దోచుకున్నాడని ఆరోపించారు. తిన్నదంతా కక్కిస్తానని హెచ్చరించారు. అక్రమ మైనిగ్ రౌడీయిజం చేసి దళితులపై దౌర్జన్యాలకు పాల్పడిన ఘనత ఆయనదేనని ఎద్దేవా చేశారు. ఒక కేసు పెడితే 100కేసులు పెట్టగల సత్తా గల టిడిపి జనసేన కూటమికి ఉందని ఈ సందర్భంగా హెచ్చరించారు. కార్యకర్తలను బెదిరించే ధోరణి మానుకోవాలని దీనికి మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. 43 ఏళ్లుగా తనకు ఈ ప్రాంతంతో అనుబంధం ఉందన్నారు. ప్రశాంతంగా ఉండే ఈ నియోజకవర్గంలో అలజడి సృష్టించే వారిని వదలమని హెచ్చరించారు. మూడుసార్లు ఎమ్మెల్యేగా వేగుళ్ళ జోగేశ్వరరావు ఇక్కడ గెలుపొందారని దానికి ప్రజల సహకారం ఎంతో ఉందని పేర్కొన్నారు. ప్రజాభిమానం పొందిన నేతగా జోగేశ్వరరావు తిరిగి ఎమ్మెల్యేగా గెలుపొందడం ఖాయమని స్పష్టం చేశారు. కోనసీమలో అందులోని మండపేటలతో డొక్కా సీతమ్మ జన్మించారని ఈ గడ్డలో పుట్టారని పేర్కొన్నారు. అన్నపూర్ణ డొక్కా సీతమ్మ రుణం తీర్చుకునేందుకు గన్నవరంలోని అక్విడెట్‌కు ఆమె నామకరణ చేశామని పేర్కొన్నారు. ఇక్కడ ప్రజల ఆతిథ్యం ఎప్పటికీ మరువలేనిదని పేర్కొన్నారు. కాటన్‌దొర చేసిన సేవలకు గాను ఊరురా విగ్రహాలు ఏర్పాటు చేసి ఆరాధిస్తున్నారని పేర్కొన్నారు. మంచి చేసిన వారిని గుండెల్లో పెట్టుకునే నైజం ఇక్కడి వారిదని పేర్కొన్నారు. ఇక్కడ ప్రసిద్ధి చెందిన తాపేశ్వరం కాజా, ఆత్రేయపురం పూతరేకు అంటూ పేర్కొంటూ ఇలాంటి పచ్చని సీమలో చిచ్చు పెడుతున్నారని విమర్శించారు. సంపద సృష్టించకుండా రాష్ట్రంలో విధ్వంసం సృష్టించడమే పనిగా పెట్టుకున్నారని విమర్శించారు. పది రూపాయలు ఇచ్చి 100 రూపాయలు దోచుకుంటున్నాడని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. నిరుపేదలను పేదరికం నుండి పైకి తీసుకువచ్చే విధానాన్ని తమ ప్రభుత్వం అమలు చేస్తుందని పేర్కొన్నారు. మద్యం పాలసీలో మార్పులు తీసుకొస్తామని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు పాల్గొన్నారు.

# పుణ్యస్నానం

≫ ఒంటిపై పోసుకున్నారు. అనంతరం ప్రత్యేక పూజలుచేసి భజనల్లో పాల్గొన్నారు. రామాయణంతో సంబంధం ఉన్న ప్రాంతం రామేశ్వరం. రావణాసురుడిని వధించిన తర్వాత రాముడు పాపాన్ని నిష్కృతి కోసం సముద్రతీరంలో శివలింగాన్ని తయారుచేసి పూజించాడు. ద్వాదశ జ్యోతిర్లింగాల్లో రామనాథస్వామి ఆలయంలోని శివలింగం ఒకటి. ఏడాదిపొడవునా లక్షలమంది భక్తులు ఇక్కడికి వస్తుంటారు. ఇక్కడి అగ్నితీర్థం సహా 22 తీర్థబావుల్లోని పుణ్యజలాలను అయోధ్యకు తీసుకువెళుతున్నారు.ప్రధానిమోడీ కొన్నిరోజులుగా దేశంలోని వివిధ ప్రాంతాల్లో రాముడి జీవితంతో ముడిపడి ఉన్న ఆలయాలను సందర్శిస్తున్న సంగతి తెలిసిందే. అందులోభాగంగా మహారాష్ట్ర నాసిక్‌లోని రామ్‌కుండ్ కాలారామ్ దేవాలయం, ఆంధ్రప్రదేశ్‌లోని లేపాక్షి వీరభద్ర ఆలయం, కేరళ గురవాయూర్ ఆలయం, త్రిప్రయార్ రామస్వామి దేవాలయాలను ఇప్పటికే దర్శించుకున్నారు. శనివారం తిరుచరాపల్లి రంగనాథస్వామి రామేశ్వరంలోని రామనాథస్వామి ఆలయాల్లో పూజలునిర్వహించారు.

### వారం - వర్జ్యం

తేది : 21-01-2024, ఆదివారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
పుష్య మాసం, ఉత్తరాయనం
హేమంత ఋతువు, శుక్లపక్షం
శు.ఏకాదశి రా.7.27, రోహిణి రా.3.51
వ.రా.7.37-9.16
దు.సా.4.29-5.14, శ్రావణ కార్తె
శుభసమయం ఉ.7.00-7.50
రాహుకాలం-సా.4.30-6.00 వరకు

### వార్తాఫలం

**మేషం:** కార్యాలయంలో అధికారుల మందలింపులు తప్పకపోవచ్చు. ఆభరణాల కొనుగోలు చేస్తారు.

**వృషభం:** స్థిరాస్తులకు సంబంధించిన వ్యవహారాలలో అనుకూలమైన వార్తలు వింటారు. వస్తుకొనుగోలు.

**మిథునం:** మీరు చెప్పిన పనికి ఎదుటి వారి నుండి ప్రతిస్పందన బాగుంటుంది. ధనలాభ సూచన.

**కర్కాటకం:** ప్రకటనలు, మీడియాకు సంబంధించిన అంశాలు అనుకూలంగా ఉంటాయి.

**సింహం:** ఇరుగుపొరుగు వారితో వివాదాలు తప్పకపోవచ్చు. కొన్ని పనులు వాయిదా వేయడం మంచిది.

**కన్య:** నిదానమే ప్రధానమన్న సూక్తిని గుర్తుంచుకోండి. పొదుపు నియమాలు పాటిస్తారు.

**తుల:** పట్టుదలతో శ్రమిస్తారు, కార్యాలయంలో ఉన్నతాధికారుల మెప్పు పొందుతారు.

**వృశ్చికం:** సంతాన విద్యా విషయ వ్యవహారాల పట్ల ఎక్కువ ఆసక్తిని కనబరుస్తారు. దైవదర్శనం.

**ధనుస్సు:** తల్లితరపు బంధువులకు సహాయాన్ని అందిస్తారు. ధనం ఖర్చు విషయంలో చాలా జాగ్రత్త.

**మకరం:** అనుకూలమైన వాతావరణంలో ఆనందంగా కాలం గడుపుతారు. వస్తులాభం.

**కుంభం:** నిష్కారణ భయం వేధిస్తుంది. జమాఖర్చులు పరిశీలించుకొంటారు.

**మీనం:** చేసిన చిన్న సహాయాన్ని భూతద్దంలో చూపించే సన్నిహితులు అధికమవుతారు. వాహన యోగం

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:20/01/24

| DAY - SINGAM SERIES Dr No:222 | DAY - KUIL SERIES Dr No:222 |
|---|---|
| 1st Prize Rs.100000/- 313670 | 1st Prize Rs.100000/- 168431 |
| 2nd Prize Rs.7000/- 33570 | 2nd Prize Rs.7000/- 29541 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 02271 03258 03321 04936 13279 | 05071 05695 16943 19000 30430 |
| 35643 37565 54198 56057 81270 | 32720 50901 56101 56433 60060 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0332 0565 2531 3017 4753 5740 6989 | 0829 0881 2328 3512 5496 5559 6368 |
| 7892 8146 9698 | 8707 9358 9572 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0239 0998 1162 2068 5017 5830 8580 | 0798 4692 4714 4948 5104 5320 5601 |
| 9464 9547 9980 | 7078 7535 8904 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0202 1834 2709 4117 5596 7853 9010 | 0150 1517 3171 4553 5804 7735 8628 |
| 0221 1902 2836 4164 6179 7854 9024 | 0158 1563 3197 4588 6061 7781 8721 |
| 0228 1909 2934 4181 6259 7957 9040 | 0173 1888 3245 4733 6185 7804 8820 |
| 0603 1912 3235 4303 6288 8044 9190 | 0270 1903 3261 4755 6217 7912 8869 |
| 1169 1957 3340 4709 6441 8082 9217 | 0377 1978 3309 5099 6234 8077 8974 |
| 1255 2015 3473 4829 6673 8115 9230 | 0409 2094 3320 5114 6386 8195 9192 |
| 1330 2090 3550 4884 6684 8205 9409 | 0449 2162 3332 5326 6589 8201 9221 |
| 1347 2129 3574 4945 6839 8267 9462 | 0721 2187 3406 5343 6649 8232 9566 |
| 1388 2152 3613 4956 6904 8283 9891 | 0791 2335 3510 5354 6704 8290 9690 |
| 1416 2153 3746 5034 7121 8513 9949 | 1227 2367 3555 5378 7014 8358 9698 |
| 1422 2171 3788 5146 7139 8523 | 1254 2443 4212 5599 7125 8364 |
| 1439 2177 3800 5172 7171 8653 | 1272 2544 4230 5607 7241 8367 |
| 1474 2493 3846 5416 7377 8765 | 1303 2966 4237 5635 7288 8528 |
| 1604 2508 4073 5559 7448 8799 | 1315 3046 4444 5668 7350 8549 |
| 1736 2651 4085 5580 7852 9000 | 1459 3111 4517 5718 7546 8596 |

ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:20/01/24

| DAY - ROSA SERIES Dr No:222 | DAY - DEAR SERIES Dr No:222 |
|---|---|
| 1st Prize Rs.100000/- 597795 | 1st Prize Rs.100000/- 657294 |
| 2nd Prize Rs.7000/- 82759 | 2nd Prize Rs.7000/- 73115 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 39260 45257 46339 48628 66474 | 08233 14124 46748 61154 65259 |
| 75522 82707 89893 93947 97410 | 77096 79273 83828 95347 98209 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1757 3306 3314 6741 7202 7390 9285 | 0706 3574 4458 5323 5537 6917 7088 |
| 9453 9766 9834 | 7636 9469 9567 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1561 2053 2142 2389 2744 2947 6529 | 1585 2211 2953 4505 5058 5704 6357 |
| 8641 9158 9840 | 9400 9981 9987 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0065 1593 3194 4804 5575 6548 8399 | 0149 1630 3139 4770 5861 6846 8667 |
| 0237 1628 3203 4901 5594 6664 8620 | 0285 1654 3183 5020 5866 6869 8714 |
| 0318 1824 3732 5012 5663 7003 8665 | 0511 1809 3252 5111 5869 6958 8848 |
| 0334 1852 3795 5018 5708 7133 8906 | 0658 1821 3401 5194 5876 7126 8874 |
| 0478 1860 3845 5032 5717 7228 9144 | 0662 1913 3527 5298 5943 7297 8971 |
| 0624 1964 3857 5117 5924 7412 9279 | 0934 1959 3579 5398 6013 7319 8999 |
| 0674 2027 4067 5142 5988 7453 9385 | 1166 1965 3584 5492 6030 7430 9049 |
| 0685 2090 4092 5150 6008 7488 9778 | 1173 1972 3848 5515 6096 7520 9218 |
| 1102 2150 4100 5246 6050 7618 9882 | 1210 2090 3955 5530 6204 7532 9329 |
| 1235 2284 4404 5252 6051 7888 9914 | 1253 2396 4006 5541 6448 7592 9771 |
| 1330 2390 4419 5281 6112 7932 | 1335 2534 4431 5562 6485 7706 |
| 1384 2448 4480 5362 6330 8070 | 1350 2615 4438 5563 6543 7997 |
| 1433 2812 4524 5381 6447 8108 | 1358 2721 4453 5577 6664 8033 |
| 1556 2823 4654 5479 6525 8165 | 1373 2831 4680 5626 6702 8134 |
| 1562 3140 4669 5501 6540 8365 | 1622 3002 4695 5724 6756 8401 |

THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:20/01/24

| DAY - THANGAM SERIES Dr No:222 | DAY - VAIRAM SERIES Dr No:81 |
|---|---|
| 1st Prize Rs.100000/- 466977 | 1st Prize Rs.50000/- 816643 |
| 2nd Prize Rs.7000/- 96424 | 2nd Prize Rs.7000/- 02965 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 14425 18158 24068 46029 60880 | 31971 43362 45726 47196 69566 |
| 66906 70083 81346 84923 99700 | 74540 74699 96226 96887 97767 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 3979 4348 4637 5996 6173 6981 6986 | 1519 1717 2159 4400 6475 6582 6990 |
| 8815 9070 9817 | 7780 9859 9875 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0300 0344 0565 1851 2677 3175 3729 | 0760 1291 1478 2673 2791 3443 4208 |
| 3812 6676 8861 | 6747 8264 9878 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0047 1271 2959 4473 5745 7212 8858 | 0031 1845 3150 4334 5487 7379 8940 |
| 0048 1326 3075 4532 5926 7231 8962 | 0168 1864 3311 4423 5601 7415 9016 |
| 0056 1396 3227 4662 6184 7357 9242 | 0180 2250 3344 4507 5618 7550 9056 |
| 0062 1497 3332 4691 6215 7390 9347 | 0205 2449 3412 4518 5813 7846 9333 |
| 0183 1529 3416 4947 6495 7580 9487 | 0239 2495 3623 4562 5859 7878 9345 |
| 0288 1611 3505 5091 6624 7622 9574 | 0623 2659 3629 4662 5878 7975 9618 |
| 0357 1649 3526 5150 6707 7670 9738 | 0804 2758 3640 4868 5913 8091 9703 |
| 0445 1799 3648 5229 6854 8032 9791 | 0836 2796 3696 4907 6063 8265 9791 |
| 0463 1972 3907 5233 6968 8113 9899 | 1052 2832 3827 5039 6083 8277 9862 |
| 0480 2000 3932 5356 7001 8317 9993 | 1108 2903 3917 5066 6786 8661 9991 |
| 0585 2215 3939 5436 7045 8340 | 1183 2973 4003 5071 6850 8689 |
| 0885 2330 3995 5482 7101 8343 | 1187 3012 4185 5248 6885 8729 |
| 1012 2476 4185 5657 7153 8475 | 1259 3080 4237 5336 7093 8739 |
| 1129 2520 4392 5669 7173 8801 | 1303 3084 4257 5394 7218 8823 |
| 1207 2928 4435 5706 7198 8822 | 1739 3130 4280 5443 7239 8892 |

NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:20/01/24

| DAY - NALLANERAM SERIES Dr No:222 | DAY - MANI SERIES Dr No:81 |
|---|---|
| 1st Prize Rs.50000/- 285201 | 1st Prize Rs.50000/- 984229 |
| 2nd Prize Rs.7000/- 85617 | 2nd Prize Rs.7000/- 37007 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 07483 10400 13803 16550 27986 | 13756 19647 29742 31778 34021 |
| 55004 61862 71502 91452 95346 | 34244 44031 66628 81646 82108 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0466 1186 1530 1638 2428 2654 5544 | 0270 1869 2087 3332 5348 5628 6061 |
| 7258 9465 9967 | 8425 8868 9196 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0586 0589 0697 2063 4958 5294 5599 | 2805 4570 5066 5320 7380 7663 7811 |
| 6374 8777 9652 | 8925 9367 9432 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0016 1532 3171 4334 5935 7472 9377 | 0005 1531 3919 5535 6633 7461 8972 |
| 0127 1721 3208 4412 6082 7486 9521 | 0127 1601 4122 5720 6662 7501 9317 |
| 0172 1795 3212 4570 6332 7877 9723 | 0196 1925 4373 5736 6722 7513 9398 |
| 0195 1860 3279 4644 6346 8028 9725 | 0216 2219 4440 5905 6733 7549 9413 |
| 0260 2043 3288 4658 6368 8452 9739 | 0235 2237 4650 5988 6846 7608 9475 |
| 0342 2117 3496 4858 6501 8482 9863 | 0342 2489 4696 6120 6896 7611 9588 |
| 0419 2129 3501 4886 6544 8683 9881 | 0681 2622 4720 6191 7063 7674 9625 |
| 0497 2167 3616 5062 6637 8769 9886 | 0809 2775 4831 6206 7102 8074 9675 |
| 0569 2388 3683 5073 6889 8919 9964 | 0834 2854 4913 6214 7307 8110 9728 |
| 0694 2519 3799 5252 6890 8986 9972 | 1006 3263 4992 6420 7323 8216 9817 |
| 0764 2644 3841 5423 6982 9065 | 1127 3282 5065 6443 7336 8586 |
| 0862 2694 3856 5427 7052 9095 | 1233 3404 5118 6446 7363 8738 |
| 1021 2864 4147 5494 7139 9238 | 1299 3614 5201 6506 7366 8810 |
| 1231 2881 4283 5523 7323 9294 | 1404 3801 5299 6602 7375 8829 |
| 1529 2949 4301 5583 7361 9314 | 1465 3891 5350 6616 7450 8847 |

KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:20/01/24

| DAY - KUMARAN SERIES Dr No:222 | DAY - VISHNU SERIES Dr No:222 |
|---|---|
| 1st Prize Rs.50000/- 726343 | 1st Prize Rs.50000/- 336628 |
| 2nd Prize Rs.7000/- 36808 | 2nd Prize Rs.7000/- 54183 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 22762 35658 38648 46417 55909 | 07695 08593 10287 52853 58603 |
| 62489 67851 70636 80867 90987 | 64915 73841 76316 79996 81942 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2133 4091 5168 5300 5667 7623 7779 | 1594 1700 2735 3899 4793 5025 6667 |
| 7808 9233 9583 | 7121 7622 9467 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0831 0879 1239 1952 2173 2269 2326 | 0393 0855 2098 4321 4687 5851 6552 |
| 3356 4224 8691 | 6753 7538 7570 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0064 1162 2647 4713 5653 6827 8920 | 0123 1560 3593 4660 6198 7348 8749 |
| 0114 1324 2788 4786 5661 6887 9031 | 0254 1718 3756 4721 6230 7490 8877 |
| 0116 1390 2823 4811 5695 6931 9291 | 0347 1820 3785 4761 6250 7514 8881 |
| 0188 1429 2824 4828 5777 6983 9350 | 0430 1890 3855 4867 6281 7529 8934 |
| 0199 1497 2903 4947 5823 7207 9554 | 0458 1899 3961 5007 6389 7639 9021 |
| 0537 1588 3248 5031 5957 7416 9609 | 0738 2394 3977 5011 6504 7837 9037 |
| 0572 1911 3307 5041 6048 7460 9660 | 0748 2465 3980 5063 6548 7969 9157 |
| 0586 1983 3370 5315 6085 7502 9751 | 0815 2472 4076 5394 6553 8013 9320 |
| 0681 2107 3428 5372 6114 7755 9789 | 0881 2747 4140 5439 6722 8238 9390 |
| 0688 2159 3505 5506 6146 7836 9862 | 1011 2922 4257 5480 6811 8264 9473 |
| 0710 2264 3693 5517 6301 8049 | 1221 3045 4332 5483 6839 8404 |
| 0816 2320 4226 5529 6622 8083 | 1257 3130 4346 5499 7136 8436 |
| 0991 2373 4428 5581 6657 8093 | 1401 3213 4354 5566 7142 8521 |
| 1115 2405 4530 5595 6725 8175 | 1500 3274 4438 5606 7239 8554 |
| 1137 2638 4581 5609 6806 8384 | 1539 3336 4637 5612 7254 8621 |

SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:20/01/24

| SWARNALAXMI SERIES Dr No:222 | DAY - LION SERIES Dr No:81 |
|---|---|
| 1st Prize Rs.50000/- 952851 | 1st Prize Rs.50000/- 351820 |
| 2nd Prize Rs.7000/- 74204 | 2nd Prize Rs.7000/- 38142 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 17517 28495 39786 41931 52256 | 16160 27145 38901 49512 51335 |
| 63431 74849 85705 96296 96524 | 62879 73380 84820 95144 95554 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0480 1636 4097 5489 6894 7084 7306 | 1134 1893 3785 3794 4513 4967 6148 |
| 7779 8142 8257 | 7915 8272 9042 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0354 4405 4626 5795 6902 7892 8022 | 1059 1250 2704 3564 7053 7616 7654 |
| 8640 9385 9993 | 8481 8755 8908 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0053 1543 3466 5104 6498 7698 9032 | 0032 1218 3056 5235 6233 7433 9134 |
| 0074 1598 3621 5196 6590 7831 9054 | 0148 1311 3057 5303 6419 7462 9249 |
| 0111 1710 3660 5226 6620 8107 9279 | 0213 1317 3104 5318 6471 7659 9257 |
| 0477 1773 3735 5250 6742 8334 9622 | 0508 1655 3477 5368 6489 7840 9425 |
| 0492 1913 3968 5328 6831 8420 9653 | 0515 1746 3512 5560 6505 8072 9604 |
| 0729 1936 3972 5469 6863 8642 9709 | 0628 1837 3525 5649 6526 8096 9608 |
| 1005 1975 4001 5650 6915 8695 9822 | 0663 1946 3599 5725 6813 8528 9656 |
| 1053 2122 4083 5662 6950 8699 9886 | 0679 2030 3603 5762 6821 8535 9811 |
| 1083 2209 4168 5955 7002 8725 9905 | 0690 2230 3881 5819 6911 8564 9816 |
| 1131 2362 4363 6147 7030 8777 9942 | 0698 2443 4191 5933 6962 8723 9943 |
| 1144 2406 4514 6180 7048 8806 | 0725 2615 4265 5934 7049 8828 |
| 1303 2582 4683 6354 7225 8836 | 0732 2878 4489 6056 7058 8843 |
| 1321 2918 4687 6408 7289 8905 | 0762 2950 4556 6085 7064 8844 |
| 1518 3229 5053 6441 7384 8938 | 1104 2952 4605 6150 7265 8915 |
| 1531 3359 5082 6452 7603 9013 | 1191 3055 5123 6173 7305 9032 |



ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తాడేపల్లిగూడెం : fb.com/vaartha

PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM

21-1-2024 ఆదివారం సంపుటి : 29 సంచిక : 351, పేజీలు : 10+4 వెల : 8.00



జార్ఖండ్ సిఎం నివాసంలోనే ఇడి విచారణ షురూ

ఇండో- మయన్మార్ సరిహద్దుకు కంచె నిర్మాణం

5లో


# 25 నుండి వారం రోజులు రాష్ట్రంలో ఇ-సేవలు బంద్

**విజయవాడ,జనవరి 20,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ఈ సేవలను నిలిపివేస్తున్నారు.ఆ సమస్యలను పరిష్కరించి వారంరోజుల్లో అందుబాటులోకి తీసుకుని వచ్చే దిశలో ప్రభుత్వం చర్యలను చేపట్టింది.ఇందుకనుగుణంగా ప్రభుత్వం వినియోగదారులను అప్రమత్తం చేసింది.ఈ -సేవలకు సంబంధించి సాంకేతిక అంశాలను అనుసరించిఈ నెల 25 నుండి వారం రోజుల పాటు ఈ- సేవలు ఉండవు,. రాష్ట్రం లోని గ్రామ పంచాయితీ స్థాయి నుండి సచివాలయ శాఖలు శాఖాధిపతులు,స్వయం ప్రతిపత్తి కల్గిన సంస్థలు,రాష్ట్ర యూనిట్లు,జిల్లా ప్రభుత్వ కార్యాలయాలన్నింటిలో ఈ-ఆఫీస్‌ల సేవలు ఎందుకు నిలిపివేస్తున్నారనే అనుమానం రావచ్చని, అయితే ప్రస్తుతం ఉన్న వెర్షన్ నుండి కొత్త వెర్షన్‌కు మార్పు చేస్తున్నందున ఈ నెల 25 నుండి ఆయా కార్యాలయాల్లో అత్యవసర సేవలు సజావుగా సాగేందుకు ఆయా శాఖలకు సంబంధించిన అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలని, ఈనెల 25 నుండి 31వ తేదీ వరకు ప్రస్తుత పాత వెర్షన్ లోని ఈ-ఆఫీస్ సేవలు నిల్చిపోతాయని ఉత్తర్వుల్లో ఏపి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి పేర్కొన్నారు.వారం రోజుల పాటు ఆయా కార్యాలయాల్లో అత్యవతసర సేవలు సజావుగా సాగేందుకు ఆయా శాఖలకు సంబంధించిన అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. కొత్త వెర్షన్ ఈ-ఆఫీస్‌లు పూర్తి స్థాయిలో వచ్చే నెల 1వ తేదీ నుండి అంటే ఫిబ్రవరి 1 నుండి అందుబాటులోకి వస్తాయని వివరించారు. అప్పటి వరకు ప్రభుత్వ కార్యకలాపాలకు సంబంధించి అత్యవసర ఉత్తర ప్రత్యుత్తరాలు కొనసాగేలా ప్రత్యామ్నాయ చర్యలపై దృష్టి సారించాలని సూచించారు. కొత్త వెర్షన్‌పై ఈ నెల 23,24 తేదీల్లో గ్రామ పంచాయితీ స్థాయి నుండి అన్ని ప్రభుత్వ కార్యాలయాల వరకు మాస్టర్ శిక్షకులను డెవలప్ చేయనున్నట్లు ఐటీ శాఖ పేర్కొంది.

# బోగస్ ఓట్లతో అధికారుల్లో భయం...భయం

## తిరుపతి జిల్లాలో మరో ఇద్దరు అధికారుల సస్పెన్షన్

## మున్సిపల్ కార్పొరేషన్ ఉద్యోగుల తొలగింపు



**తిరుపతి,జనవరి 20ప్రభాతవార్తప్రతినిధి:** స్మార్ట్‌సిటీ తిరుపతినగరంలో 2021లో జరిగిన తిరుపతి పార్లమెంట్ ఉప ఎన్నికల్లో భారీగా బోగస్ ఓట్లు నమోదు చేయించి, దొంగ ఓటరు కార్డులను సృష్టించిన ఘటనలో అసలు దొంగలు ఎవరనే విషయం ఇప్పుడు సంచలనం రేకెత్తిస్తోంది. ఎంపి ఉప ఎన్నికలకు ముందే 34వేల బోగస్ ఓటరుకార్డులు తయారుచేసినా, ఎపిక్‌కార్డులు మార్పింగ్ చేయడం వెనుక తిమింగళాల హస్తం ఎవరిదనే చిక్కుముడి వీడటం లేదు. సర్వంతామై ఉప ఎన్నికల్లో ఓ రాజకీయపార్టీకి వంతపాడిన ఐఏఎస్ అధికారి,అప్పటి నగర పాలక కమిషనర్ పిఎస్ గిరీష సస్పెండ్‌తో మరిన్ని అక్రమాలు వెలుగుచూసే అవకాశం కనిపిస్తోంది. ఇప్పటికే 2021 ఏప్రిల్‌లో జరిగిన ఉప ఎన్నికలకు బోగస్ ఓట్లుతయారీలో సహకరించిన అధికారులను గుర్తించిన కేంద్ర ఎన్నికల కమిషన్ అధికారులు తిరుపతి డిప్యూటీ మేయర్ చంద్రమౌళీశ్వరరెడ్డి, తిరుపతి ఆర్‌డిఓ కనకనరసారెడ్డిలను సస్పెండ్ చేసేదిశగా ఆదేశాలు వెలువడ్డాయి. వీరికి సహకరించినట్లు తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఔట్‌సోర్సింగ్ సిబ్బందిపై తాజాగా మున్సిపల్ కమిషనర్ పదిరోజుల క్రిందట జనవరి 7వతేదీ ఈస్టు పోలీసులకు ఫిర్యాదు చేయడం వెనుక ఆంతర్యమేమిటనే అనుమానాలు

≫2



# రామేశ్వరం 'అగ్ని తీర్థం'లో ప్రధాని నరేంద్ర మోడీ పుణ్యస్నానం

**రామేశ్వరం(తమిళనాడు), జనవరి 20:** తమిళనాడులోని ప్రసిద్ధ రామేశ్వరం రామనాథ స్వామి ఆలయాన్ని ప్రధానమంత్రి నరేంద్రమోడీ సందర్శించారు. ఇక్కడి అగ్నితీర్థంలో సముద్రస్నానం అచరించారు. ఆలయంలోని తీర్థబావుల పవిత్ర జలాలను

≫2

# కార్మిక భద్రత ప్రభుత్వ లక్ష్యం

## కనీసం 25శాతం వస్తువులు చిన్న పరిశ్రమల నుంచి ప్రభుత్వం కొనుగోలు: సిఎం జగన్

**విజయవాడ, జనవరి20,ప్రభాతవార్తప్రతినిధి:** కార్మికులకు భద్రత విషయంలో రాష్ట్ర ప్రభుత్వం పలుసంస్కరణలను చేపట్టిందని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.పరిశ్రమలో కార్మిక భద్రతా చర్యలపై పూర్తి స్థాయి దృష్టిపెట్టి సంబంధిత అధికార యంత్రాంగంతో పాటు కలెక్టర్లు పర్యవేక్షణ చేసే దిశలో చర్యలు తీసుకుందన్నారు.కార్మికుల భద్రత, ప్రమాదాల నియంత్రణ తదితరంశాలపై ఉన్నతస్థాయి అధికార యంత్రాంగానికి సీఎం జగన్ పలు ఆదేశాలు జారీ చేసారు.రాష్ట్రంలో పరిశ్రమల స్థాపన ప్రభుత్వం ఎంత గుణాత్మకంగా వ్యవహరిస్తోందో,అదే దిశలో కార్మికుల సంక్షేమం,భద్రత కోసం చర్యలు తీసుకుంటుందన్నారు. ఇందులో భాగంగా రాష్ట్రంలో పారిశ్రామిక భద్రత కోసం ప్రత్యేక విధానాన్ని అమలులోకి తీసుకుని రావాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన రెడ్డి అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలోని ఆయా పారిశ్రామిక సంస్థల అభివృద్ధికి గురుతరమైన చర్యలు తీసుకుంటుంది.పారిశ్రామిక విధానం అమలులో ఎటువంటి కచ్చితత్వాన్ని చూపిస్తోందో,ఇండస్ట్రీస్ లేబరు యాక్ట్‌లో కార్మికుల భద్రత.రక్షణ,బీమా కల్పనకు ప్రాధాన్యతను ఇస్తోంది.ప్రత్యేకించి పరిశ్రమలపై నిఘాను ఉంచి, వాటిలో కార్మికుల భద్రత చర్యల అమలుకు చర్యలు చేపడుతుంది.కార్మికుల భద్రతా చర్యలు చేపట్టని పరిశ్రమల యాజమాన్యాలపై తీవ్ర చర్యలు తీసుకుంటుంది.ఇందుకు సంబంధించి ముఖ్యమంత్రి జగన్ అధికారులు నిరంతరం సమన్వయంతో ఉండాలని ఆదేశాలు జారీ చేస్తున్నారు. కార్మికులు ప్రయోజనాల కోసం ఏపీ ప్రభుత్వం పారిశ్రామిక భద్రతా విధానాన్ని ప్రణాళికగా యుతంగా అమలులోకి తీసుకుని వస్తోంది. పరిశ్రమల్లో పనిచేసే కార్మికులందరి పూర్తి భద్రత,భరోసా కచ్చితంగా కల్పించాలన్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాలకు అనుగుణంగా ఈ ప్రభుత్వం కార్యచరణ చేపట్టింది. పరిశ్రమల్లో ప్రమాదాల నివారణకు చర్యలను ఏపీ ప్రభుత్వం చేపట్టింది. రాష్ట్రంలో విశాఖలో గ్లోబల్ ఇన్వెస్టర్ సమ్మిట్ జరిగిన



నేపథ్యంలో ఏపీకి భారీగా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రూ.లక్షల కోట్లకు మేర పెట్టుబడులకు ఒప్పందాలు జరిగాయి.ఈ క్రమంలోనే కొన్ని పెట్టుబడుల ఒప్పందాలు కార్యచరణలోకి వచ్చాయి.ఈ క్రమంలో పారిశ్రామిక భద్రతా విధానాలను ప్రభుత్వం అమలు చేస్తోంది.ప్రతి పరిశ్రమ పరిధిలో కార్మిక భద్రతా చర్యలపై దృష్టిపెట్టింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులకు జారీ చేస్తున్న ఆదేశాల్లో రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లోని పరిశ్రమలు,ఇండస్ట్రీయల్ పార్కులను వీటన్నింటిని సూచిస్తూ ఇండస్ట్రీయల్ అట్లాస్‌ను రూపొందించాలని నిర్ణయించారు.ఎలాంటి పరిశ్రమలు ఏయే ప్రాంతాల్లో ఉన్నాయన్నదానిపై ఈ అట్లాస్‌లో వివరాలు పొందుపర్చాల న్నారు.కేటగిరి ప్రకారం ఎక్కడ పరిశ్రమలు ఏర్పాటు చేసుకోవాలన్న దానిపై ఈ అట్లాస్ ఉపకరించే విధంగా ఉండాలన్నారు.ఈ అట్లాస్ రూపకల్పన వేగంగా అందుబాటులోకి రావాలన్నారు. పరిశ్రమలు దాఖలు చేసే కాంప్లియన్స్ నివేదికలను ఏడాదికి రెండుసార్లు ఇచ్చేలా చూడాలన్నారు.వీటిపై ఎలాంటి చర్యలు తీసుకున్నామన్న అంశాన్ని సంబంధిత కంపెనీలు బోర్డులపై పెట్టా లన్నారు.కేవలం పరిశ్రమల్లోనే కాకుండా ఇండస్ట్రియల్ పార్కుల్లో కూడా నిబంధనలు అమలు చేయాల్సి వుందన్నారు.ఈ విషయంలో గతం నిర్వహించిన సమీక్షాసమావేశ అనంతరం పురోగతి నివేదికల రూపంలో ఉండాలన్నారు.ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా

≫2




మజ్జి శ్రీనివాసరావు

# 27న సిఎం జగన్ ఎన్నికల శంఖారావం

**విజయనగరం, జనవరి 20 ప్రభాతవార్త ప్రతినిధి:** ఈనెల 27వ తేదీన సీఎం జగన్ ఉత్తరాంధ్రా నుంచి ఎన్నికల సమర శంఖారావం పూరించనున్నారని ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ ఛైర్మన్, వైసీపీ విజయనగరం పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) చెప్పారు. ఆరోజు విజయనగరం-విశాఖల మధ్య భీమిలి సమీపంలో జరుగనున్న భారీ బహిరంగ సభలో సీఎం జగన్ పాల్గొని లక్షలాది మంది కార్యకర్తలు, నాయకులకు దిశా నిర్దేశం చేస్తారని తెలిపారు. శనివారం జిల్లా పరిషత్‌లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో రాష్ట్రంలోని ప్రాంతాలను జోన్లుగా విభజించి క్యాడర్‌ను సమాయత్తం చేసే దిశగా సభలు, సమావేశాలు నిర్వహించాలని సీఎం జగన్ నిర్ణయించారన్నారు. ఇదే క్రమంలో ముందుగా

≫2



కళాకారులకు గుర్తింపు కార్డులు అందిస్తున్న మంత్రి రోజా

# కళాకారులకు అండగా ప్రభుత్వం: మంత్రి రోజా

**విజయవాడ,జనవరి20,ప్రభాతవార్తప్రతినిధి:** సామాజిక సాంస్కృతిక ఉద్యమాలకు వారధులు లాంటి కళాకారులను ఆంధ్రప్రదేశ్ కృషి చేస్తోందని ఏపీ పర్యాటక ,సాంస్కృతికశాఖల మంత్రి ఆర్కే రోజా అన్నారు. కళాకారుల జీవితాల్లో వెలుగులు నింపాలన్నదే సీఎం జగన్ ఆలోచన అన్నారు. శనివారం సాంస్కృతిక సృజనాత్మకశాఖ ఆధ్వర్యంలో విజయవాడలోని తుమ్మలపల్లి శ్రీక్షేత్రయ్యవారి కళాక్షేత్రంలో కళాకారుల గుర్తింపు కార్డుల ప్రదానోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రి ఆర్కె రోజా,మేయర్ రాయన భాగ్యలక్ష్మి,సాహిత్య అకాడమీ అధ్యక్షురాలు పిల్లంగోళ్ళ శ్రీలక్ష్మి, సృజనాత్మక శాఖ చైర్మన్ జోగినాయుడు, ఎంఎల్‌ఏ మల్లాది విష్ణు, ఇతర నేతలు, కళాకారులు పాల్గొన్నారు. కళాకారులకు గుర్తింపు కార్డులను మంత్రి రోజా అందచేశారు.

# కోనసీమ హింసకు కేంద్రమా?



శనివారం మండపేటలో జరిగిన సభలో మాట్లాడుతున్న చంద్రబాబునాయుడు, హాజరైన ప్రజానీకం

## వచ్చే ఎన్నికల్లో టిడిపి-జనసేన ప్రభంజనం ఖాయం

## జగన్ పెద్ద తిమింగలం- వైఎస్సార్సీకి ఇక కౌంట్‌డౌన్

## మండపేట 'రా..కదలి రా' సభలో చంద్రబాబు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , జనవరి 20, ప్రభాతవార్త:** ప్రశాంతతకు నిలయమైన కోనసీమను హింసకు కేంద్రంగా మార్చారని, రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి పెద్ద తిమింగలమని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు అధినేత నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మండపేట రా కదలిరా సభలో ఆయన ప్రసంగించారు. అవినీతిలో పెద్ద తిమింగలం జగన్ అయితే ఎమ్మెల్యేలు మంత్రులు చిన్న చిన్న తిమింగలాలని ఆయన వ్యాఖ్యానించారు. ప్రజల్లో చైతన్యం రావాలని తిరిగి టిడిపి అధికారం చేజిక్కించుకోవాలని కోరారు. సైకో జగన్ పోవాలని పేర్కొన్నారు. ఎవరు ఎక్కువ బూతులు తిడితే వారికే మంత్రులు పదవులు కట్టబెట్టే సాంప్రదాయాన్ని తాను ఎప్పటికీ చూడలేదన్నారు. తాము అధికారంలోకి వస్తే రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటామని పేర్కొన్నారు. మూడు రాజధానులు నిర్మిస్తామని చెప్పి ఒక్క రాజధాని కూడా తీర్చిదిద్దలేని జగన్ ఇంటిబాట పట్టే సమయం వచ్చిందన్నారు. టిడిపి జనసేన కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే టిడ్కో అపార్టుమెంట్లు పూర్తిచేసి లబ్ధిదారులందరికీ అందజేస్తామని పేర్కొన్నారు. బాలయోగి చిరకాల వాంఛ కోనసీమ రైల్వేలైన్‌కు ఈ ఐదేళ్లలో ఒక్క ఇటుక కూడా వేయని పరిస్థితి ఉందన్నారు. తాము వస్తే కోనసీమ రైల్వేలైన్లు సాధిస్తామని గోదావరి నదిపై

≫2

# రాష్ట్రంలో కులగణన ప్రక్రియ ఆరంభం

**విజయవాడ,జనవరి20,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో కులగణన ప్రక్రియకు ప్రారం భమైంది. ఇంటింటికి తిరిగి గ్రామ,వార్డు వాలంటీర్లు ఈ గణనను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. రాష్ట్రంలో ఉన్న ప్రజలందరి కుల, సామాజిక, ఆర్థిక పరిస్థితులపై సర్వే చేపట్టాలని నిర్ణయించింది. పది రోజుల్లో సర్వే పూర్తి చేసేలా అధికారులు ఏర్పాట్లు చేశారు. గ్రామ, వార్డు సచివాలయ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రంలో ఉన్న కోటి 60 లక్షల కుటుంబాల సర్వే చేయనుంది ప్రభుత్వం. దీనికోసం వాలం టీర్లు, సచివాలయ సిబ్బందికి తగిన శిక్షణ ఇచ్చారు అధికారులు. ఇంటింటి సర్వేలో భాగంగా రెండు దశల్లో మొత్తం ప్రక్రియ జరగనుంది. మొదటి దశలో గ్రామ, వార్డు వాలంటీర్లు వారికిచ్చిన సీఎఫ్‌ఎంఎస్ లాగిన్ ద్వారా యాప్‌లో సమాచారం నిక్షిప్తంచేస్తారు. ఒక ఇంటికి సర్వేకు వెళ్లినప్పుడు ఆ కుటుంబం ప్రాథమిక వివరాలైన జిల్లా పేరు, మండలం, వార్డు,ఇంటి నెంబర్ వంటి వివరాలు తీసుకుంటారు. ఆ తరువాత కుటుంబ పెద్ద పేరు, ఆధార్

≫2



శనివారం వైఎస్ఆర్ ఘాట్ వద్ద నివాళులర్పించి మీడియాతో మాట్లాడుతున్న వైఎస్ షర్మిల తదితరులు

# వైఎస్సార్ ఆశయాల కోసం చివరిదాకా పోరాడుతా

## రాష్ట్రంలో రాజ్యాంగానికి కొరవడిన గౌరవం

## రాహుల్‌ని ప్రధానిని చేయడమే లక్ష్యం

## ఇడుపులపాయలో పిసిసి చీఫ్ షర్మిల

**పులివెందుల, జనవరి 20, ప్రభాతవార్త:** దివంగత నేత వైఎస్ఆర్ ఆశయాల కోసం చివరిదాకా పోరాడతానని, కాంగ్రెస్‌పార్టీ సిద్ధాంతాలంటే వైఎస్ఆర్‌కు ప్రాణంతో సమానమని అందుకే వైఎస్ఆర్ ఆశయాల కోసం కాంగ్రెస్‌పార్టీలో చేరినట్లు వైఎస్ షర్మిల అన్నారు. శనివారం సాయంత్రం ఇడుపులపాయకు చేరుకుని వైఎస్ఆర్ ఘాట్ వద్ద వైఎస్ఆర్ సమాధిపై కాంగ్రెస్ పార్టీ కండువా ఉంచి ఆమె నివాళులర్పించారు. విజయవాడలో ఏపీ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షురాలిగా ఆదివారం ఆమె బాధ్యతలు స్వీకరించనున్న నేపథ్యంలో తన తండ్రి వైఎస్ ఆర్ ఆశీర్వాదాలు తీసుకోవడం కోసం విజయవాడ నుండి మాజీ రాజ్యసభ సభ్యులు కెవిపి రామచంద్రరావు, మాజీమంత్రి రఘువీరారెడ్డిలతో కలిసి కడపకు వచ్చారు. అక్కడి నుండి రోడ్డు మార్గాన భారీ కాన్వాయ్‌తో ఇడుపులపాయకు చేరుకున్నారు. దారి పొడవునా ఆమెకు ఘన స్వాగతం లభించింది. తన తండ్రి సమాధిపై కాంగ్రెస్‌పార్టీ కండువా ఉంచి నివాళులర్పించిన అనంతరం ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

≫2

# అంగన్వాడీల ఆందోళన ఉధృతం

## పలు విధాలుగా నిరసన తెలిపిన కార్యకర్తలు

## ఉరవకొండలో మంత్రి పెద్దిరెడ్డి కారును అడ్డుకొన్న ఆందోళనకారులు

**విజయవాడ,జనవరి20,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో అంగన్‌వాడీ ఆందోళన ఉధృతంగా మారింది. ప్రభుత్వ ఎస్మా చట్టం ప్రయోగించిన,10 రోజుల్లో విధులకు హాజరుకాకుంటే ఉద్యోగాలు తీసి వేస్తామని హెచ్చరించినా వారు స్పందించక ఆందోళన చేస్తున్నారు.వారి ఆందోళనలను పోలీసులు అడ్డగించే సందర్భంలో ఉద్రిక్తత నెలకొంది.సీపీఎం అనుబంధ సంస్థ సీఐటీయు ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ ఆందోళనకు ఎఐటీయుసీ,ఐఎన్‌టీయుసీ, టిఎన్‌టీయుసి అనుబంధ సంఘాలు మద్దతును ఇస్తున్నాయి,తమకు కనీసం వేతనం నెలకు రూ.29 వేలు చెల్లించాలని అంగన్‌వాడీ కార్యకర్తలు పలు పర్యాయాలు చర్చలు జరిపినా ప్రయోజనం కలిగించలేదు. ఈ పరిణామాల నడుమ వారికి ఐదవ తేది లోపుల విధుల్లో చేరాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.అయినప్పటికి వారు స్పందించి ఆందోళన కొనసాగిస్తున్నారు. నోటీసులకు అనుసరణ ప్రభుత్వ ఎస్మా చట్ట పరిధిలో చేర్చి,విధుల్లోకి చేర్చాలని ఆదేశించింది.అంగన్‌వాడీ కార్యకర్తల్లో కొందరు విధులకు హాజరవుతున్నా,అత్యధికులు ఆందోళన కొనసాగిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా అంగన్‌వాడీ కార్యకర్తల సమ్మె కారణంగా 50వేలకుపైగా అంగన్‌వాడీ కేంద్రాలు మూతపడిన పరిస్థితి.ఈ క్రమంలో శనివారం నుంచి అంగన్‌వాడీ కార్యకర్తలు రాస్తారోకోలు,మోకాళ్ళపై నిలుచుకుని ఆందోళనలు చేసారు. పలు ప్రాంతాల్లో ధర్నాలు చేసారు.కాంగ్రెస్.,టీడీపీ,సీపీఎం.సీపీఐ జనసేన పార్టీ నాయకులు ఆంగన్‌వాడీ కార్యకర్తల శిభిరాలకు వచ్చిన తమ సంఘీభావాన్ని



ఉరవకొండలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కాన్వాయ్‌ను అడ్డుకొంటున్న అంగన్‌వాడీలు

తెలిపారు.అంగన్ వాడీ కార్యకర్తలు తమ డిమాండ్‌లను పరిష్కరించేంత వరకు ఆందోళన కొనసాగుతుందని వెల్లడించారు.నేడు పలు ప్రాంతాల్లో అంగన్‌వాడీలు మంత్రులను,ఎంఎల్‌ఏలను రాస్తారోకో చేసారు.మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి అంగన్‌వాడీలు కారు ముట్టడించి,తమ డిమాండ్ల

≫2

# 22న తుది ఓటర్ల జాబితా ప్రచురణ

## ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు

**విజయవాడ,జనవరి20,ప్రభాతవార్తప్రతినిధి:** సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ఈ నెల 22వ తేదీన తుది ఓటర్ల జాబితా ప్రచురణకు ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకుంటున్నట్లు ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్ ఢిల్లీరావు తెలిపారు. వెలగపూడి సచివాలయం నుంచి చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ (సీఈవో) ముకేష్ కుమార్ మీనా అన్ని జిల్లాల కలెక్టర్లతో మీడియా కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రత్యేక సంక్షిప్త సవరణ -2024, ఓటర్ల తుది జాబితా ప్రచురణ, ఎన్నికల సిబ్బంది డేటా బేస్, ఆర్వో, ఏఆర్వోలకు శిక్షణ, జాతీయ

≫2

# నకిలీ మందులతో కడతేరుతున్న జీవితాలు

నాగమణీంద్ర పల్లాపు

తెలంగాణ రాష్ట్రం మందుల తయారీలో మొదటిస్థానంలో ఉంది. ఇందుకు సంతోషించాల్సిందే. అయితే తయారవుతున్న మందుల్లో నాణ్యతా లోపం లేకుండా ఎన్ని రకాల మందులు తయారవుతున్నాయి.. వాటి మూలంగా ప్రజలకు ఎంత మేలు జరుగుతుందనేది ప్రశ్నార్థకంగా మారింది. రాష్ట్రంలో నకిలీ మందులతోపాటు కల్తీ మందులను అరికట్టడంలో ప్రభుత్వ యంత్రాంగం విఫలమవుతుందనే విమర్శలు ఉన్నాయి. కేవలం తెలంగాణలోనే కాదు దేశవ్యాప్తంగా ఈ లోపం ఉందని ప్రభుత్వాలు నర్మగర్భంగా ఒప్పుకుంటున్నాయి. అయితే వాటిని అధిగమించాలంటే అధికారులను ఎక్కువ సంఖ్యలో నియమించాల్సి ఉంటుంది. అందుకు ఇటు కేంద్రంతో పాటు రాష్ట్ర ప్రభుత్వాలు కూడా సిద్ధంగా లేవు. తెలంగాణలో సుమారు 560 ఫార్మా కంపెనీలు ఉన్నాయి. వాటిలో వందల సంఖ్యలో ఔషధాలు వేలు, లక్షల మేరకు ఉత్పత్తి అవుతాయి. అయితే ఫార్మా కంపెనీలు ఉత్పత్తిచేస్తున్న మందులన్నింటినీ డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్లు తనిఖీలు చేయాల్సి ఉంటుంది. 20 ఫార్మా కంపెనీల తనిఖీకి ఒక అధికారి అవసరం ఉంటుంది. అంటే సుమారు 28మంది అధికారులు ఫార్మా కంపెనీలను తనిఖీ చేయడానికి అవసరం ఉంటారు. అలాగే రాష్ట్రంలో 36వేల మెడికల్ షాపులు ఉన్నాయి. వాటిని తనిఖీలు చేయాల్సింది డ్రగ్ ఇన్‌స్పెక్టర్లే. ప్రతి100 మెడికల్ షాపులను ఇన్‌స్పెక్షన్ చేయడానికి ఒక అధికారి ఉండాలి. రాష్ట్రంలోని మెడికల్ షాపులను తనిఖీ చేయడానికి 360మంది అధికారులు అవసరం అవుతారు. అయితే రాష్ట్రంలో ప్రస్తుతం కేవలం 71 మంది డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు ఉన్నారు. ఇంకా ఆశ్చర్యకరమైన అంశం ఏమిటంటే ప్రభుత్వం మంజూరు చేసిన పోస్టుల్లోనే ఇంకా 18 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అంటే వాస్తవంగా మొత్తం ఫార్మాకంపెనీలు, మెడికల్ షాపులను తనిఖీలు చేయాలంటే 388 మంది అధికారులు అవసరం కాగా ప్రస్తుతం కేవలం 71 మంది మాత్రమే అధికారులు ఉన్నారు.

ఆరోగ్యమే మహాభాగ్యం. కుటుంబం ఆరోగ్యంగా ఉంటే.. ఆ దేశం ఆరోగ్యంగా ఉంటుందనేది నానుడి ఉంది. అయితే ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో మనిషి జీవితంలో తాను సంపాదించే దాంట్లో సగానికిపైగా తన ఆరోగ్యరక్షణ కోసం ఖర్చు చేయాల్సి వస్తుంది. ప్రస్తుతం కొనసాగుతున్న జీవన విధానాలలో ఇది ఇంకాస్త పెరిగి మనిషి సంపాదనలో సుమారు 60నుంచి 70శాతం వరకు వైద్యఖర్చుల కోసమే వేయాల్సి వస్తుంది. అయితే ఆరోగ్యం కోసం చేస్తున్న ఖర్చుల్లో ఎక్కువ శాతం మందుల కోసం ఖర్చుపెట్టాల్సిన పరిస్థితులు దాపురిస్తున్నాయి. మందులు కూడా నాణ్యమైన మందులు అమ్ముతున్నారా? అంటే అదీ కూడా లేదు. నాసిరకం మందులు, కల్తీ మందులతో ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారు. నాసిరకం, కల్తీ మందుల మూలంగా పేద, మధ్యతరగతి ప్రజలు నరకం అనుభవిస్తున్నారు. ఆ మందులతో వారి రోగాలు నయం కాకపోగా కొత్త రోగాలు వస్తున్నాయి. నాసిరకం, కల్తీ మందులు ఎక్కడో ఒకచోట పరిమితం కాకుండా దేశవ్యాప్తంగా వీటి ప్రభావం ఉంది. దేశంలోని పలు రాష్ట్రాల్లో వీటి ప్రభావం ఉంది. దేశ రాజధాని ఢిల్లీలో సైతం ప్రభుత్వ వైద్యశాలలకు సరఫరా అయిన మందుల్లోనే నాసిరకం మందులు సరఫరా అయినట్టు తేలడంతో లెఫ్టినెంట్ గవర్నర్ సీబీఐ దర్యాప్తుకు ఆదేశించారు. అందరికీ ఆరోగ్యం అనేది ఎన్నో దశాబ్దాలుగా చెబుతున్నప్పటికీ అది సాధ్యం కావడం లేదు. ప్రజలందరికీ ఉచితవిద్య, ఉచిత వైద్యం అందించాలని ప్రతిపక్ష పార్టీలు డిమాండ్ చేస్తూనేఉన్నాయి. తదుపరి ఆ పార్టీలు అధికారంలోకి వచ్చిన తరువాత వాటిని అమలు చేయడంలో మాత్రం చిత్తశుద్ధి ఉండదు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు దాటింది. ఇప్పటికీ దేశంలోని ప్రజలందరికీ ఉచిత విద్య, ఉచిత వైద్యం అందించలేకపోతున్నారు. దేశంలోని ఏ రాష్ట్రంలో కూడా ఇది సాధ్యం కాలేదు. ఇప్పటికీ ఇండియాలో దాదాపు సగం మందికి అత్యవసర మందులు అందుబాటులో లేవనే చెప్పొచ్చు. దేశంలోని నిరుపేదలు, దిగువ మధ్యతరగతి ప్రజలు పెట్టే ఖర్చుల్లోదాదాపు70 శాతం పైగా మందుల కొనుగోళ్లకు ఖర్చు చేస్తున్నారు. ఈ మందుల్లో కూడా నాసిరకంగ, కల్తీ మందులు జనారోగ్యాన్ని పతనావస్థకు చేరుస్తున్నాయి. దేశవ్యాప్తంగా సుమారు 25వేల రకాలకుపైగా మందులు ఉంటే అదేస్థాయిలోనో రెట్టింపులోనో అనధికారికంగా రకరకాల నాసిరకం, నకిలీ మందులు విచ్చలవిడిగా సరఫరా అవుతున్నాయి. ప్రజారోగ్యాన్ని గుల్ల చేస్తున్న ఈ నకిలీ మందులను ఒక వ్యూహం ప్రకారం పక్కా ప్రణాళికతో మార్కెట్‌లోకి ప్రవేశపెడుతున్నారు.



మందుల్లో ప్రామాణికత దెబ్బతినడం వల్ల చోటుచేసుకుంటున్న అనర్థాలు అన్నీ ఇన్నీకావు. గతంలో ఇలా నకిలీమందులు వాడడంలో ఎందరో ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. నకిలీ మందులు రాను రాను పెరిగిపోతున్నాయి. వాటి ద్వారా జబ్బులు నయం కాకపోగా ఇతర కొత్త సమస్యలు వస్తున్నాయి. నకిలీ, కల్తీ మందులు ఇండియాలో 10శాతానికిపైగా ఉండవచ్చని ఐదారేళ్ల క్రితమే ప్రపంచ ఆరోగ్యసంస్థ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ప్రాణాలు హరిస్తున్న నకిలీ, కల్తీ మందుల సరఫరాను ఉక్కుపాదంతో అణచివేయాలని డబ్ల్యూహెచ్‌వో హెచ్చరించింది. అయినప్పటికీ ఇలాంటివి ఇప్పటికీ తగ్గడం లేదు సరికదా.. ఇంకా పెరుగుతున్నాయి. ఆ మధ్య కాలంలో ఉత్తరాఖండ్ నుంచి హైదరాబాద్‌కి వచ్చిన దాదాపు రూ. 20 లక్షలకుపైగా నిల్వచేసిన మందులు పట్టుబడ్డాయి. గత నెలలో ఖమ్మం జిల్లాలోదాదాపు రూ. ఐదున్నర కోట్ల విలువైన దొంగ మందులు పట్టుకున్నారు. హైదరాబాద్‌లో అయితే చెప్పాల్సిన అవసరమే లేదు. రెగ్యులర్‌గా కల్తీ, నకిలీ మందులు పట్టుబడుతూనే ఉంటాయి. ఆంధ్రప్రదేశ్‌లోని ఏలూరు, గుంటూరు తదితర ప్రాంతాల్లో నకిలీమందులు యధేచ్ఛగా అమ్మకాలు జరుగుతున్నాయి. కొన్ని సందర్భాల్లోనైతే ప్రభుత్వ వైద్యశాలలకు సరఫరా అయ్యేమందుల్లో సైతం నాసిరకం, కల్తీ మందులు ఉన్నట్టు బయటపడింది. ప్రజారోగ్యంతో చెలగాటమాడుతున్ననకిలీ, కల్తీ మందులను అరికట్టడంలో సంబంధిత అధికారులు విఫలమవుతున్నారనే వాదనలు వినిపిస్తున్నాయి. ఇండియా నుంచి ఇతర దేశాలకు వెళుతున్న మందుల్లో కూడా నకిలీ, నాసిరకం మందులుఉండటంతో దేశ ప్రతిష్ట ప్రశ్నార్థకంగా మారుతుంది. నకిలీ మందులవల్ల జబ్బులు తగ్గక పోవడంతోపాటు వైద్యుడి వైఫల్యమా? లేకపోతే ఉపయోగించిన మందులు కారణమా? తెలియక ఇటు రోగులు తాను రాసిచ్చిన మందులతో రోగం తగ్గకపోవడంతో ఇటు వైద్యులు ఏమీ చేయాలో తెలియక రోగులు డాక్టర్లను మార్చుతుంటే.. వైద్యులు ఇతర పరీక్షలను రాయాల్సిన పరిస్థితుల్లోకి నెట్ట బడుతున్నారు. ఇలా ఇతర మందులతోపాటు ఔషధాలను పదేపదే మార్చుతుండటంతో రోగులఆరోగ్యం ఇంకా దెబ్బతింటుంది. ఇక తెలంగాణ రాష్ట్రానికి వస్తే హెల్త్‌హబ్‌గా మార్చామని గత ప్రభుత్వం గొప్పగా చెప్పింది. వాస్తవంగా గత బీఆర్‌ఎస్ చెప్పిన విషయంలో ఒకటి మాత్రం నిజం తెలంగాణలో సుమారు 580 ఫార్మా కంపెనీలు ఉన్నాయి. దేశంలోని ఏ రాష్ట్రంలో కూడా ఇన్ని ఫార్మా కంపెనీలు లేవు. అందులో మాత్రం నంబర్‌వన్‌గా తెలంగాణ రాష్ట్రంఉంది. తెలంగాణ రాష్ట్రం మందులతయారీలో మొదటి స్థానంలో ఉంది. ఇందుకు సంతోషించాల్సిందే. అయితే తయారవుతున్న మందుల్లో నాణ్యతాలోపం లేకుండా ఎన్నిరకాల మందులు తయారువుతున్నాయి, వాటి మూలంగా ప్రజలకు ఎంత మేలు జరుగుతుందనేది ప్రశ్నార్థకంగా మారింది. రాష్ట్రంలో నకిలీ మందులుతోపాటు కల్తీమందులను అరికట్టడంలో ప్రభుత్వ యంత్రాంగం విఫలమవుతుందనే విమర్శలు ఉన్నాయి. కేవలం తెలంగాణలోనే కాదు దేశవ్యాప్తంగా ఈ లోపం ఉందని ప్రభుత్వాలు నర్మగర్భంగా ఒప్పుకుంటున్నాయి. అయితే వాటి ని అధిగమించాలంటే అధికారులను ఎక్కువసంఖ్యలో నియ మించాల్సి ఉంటుంది. అందుకు ఇటు కేంద్రంతోపాటు.. రాష్ట్ర ప్రభుత్వాలు కూడా సిద్ధంగాలేవు. తెలంగాణలో సుమారు 560 ఫార్మాకంపెనీలు ఉన్నాయి. వాటిలో వందల సంఖ్యలో ఔష ధాలు వేలు, లక్షల మేరకు ఉత్పత్తి అవుతాయి. అయితే ఫార్మా కంపెనీలు ఉత్పత్తిచేస్తున్న మందులన్నింటినీ డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్లు తనిఖీలు చేయాల్సి ఉంటుంది. 20ఫార్మా కంపెనీల తనిఖీకి ఒక అధికారి అవసరం ఉంటుంది. అంటే సుమారు 28 మంది అధికారులు ఫార్మా కంపెనీలను తనిఖీ చేయడానికి అవసరం ఉంటారు. అలాగేరాష్ట్రంలో 36వేల మెడికల్ షాపులున్నాయి. వాటిని తనిఖీలు చేయాల్సింది డ్రగ్‌ఇన్‌స్పెక్టర్లే. ప్రతి 100 మెడికల్ షాపులను ఇన్‌స్పెక్షన్ చేయడానికి ఒక అధికారిఉండాలి. రాష్ట్రంలోని మెడికల్ షాపుల ను తనిఖీచేయడానికి 360మంది అధికా రులు అవసరం అవుతారు. అయితే రాష్ట్రంలో ప్రస్తుతం కేవలం 71మంది డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు ఉన్నారు. ఇంకా ఆశ్చర్యకరమైన అంశం ఏమిటంటేప్రభుత్వం మంజూరు చేసిన పోస్టుల్లోనేఇంకా 18 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అంటే వాస్తవంగా మొత్తం ఫార్మాకంపెనీలు, మెడికల్ షాపులను తనిఖీలుచేయాలంటే 388 మంది అధికారులు అవసరం కాగా ప్రస్తుతం కేవలం 71మంది మాత్రమే అధికారులు ఉన్నారు. అయితే ఇక్కడ ఒక మంచిపరిణామం చోటు చేసుకుంటుంది. అదేమిటంటే ప్రభుత్వ ఆసుపత్రులకు అవసరమైన మందులకోసం ప్రభుత్వం టెండర్లను పిలుస్తుంది. టెండర్లలో పాల్గొని టెండర్లను కైవసం చేసుకున్న కంపెనీలనుంచి తయా రయ్యే మందులనాణ్యతను మాత్రంఅధికారులుపక్కాగా అమలు చేస్తున్నారు. ఇంకో విషయం అధికారులు మందుల తయారీకంటేముందే సంబంధిత ఫార్మా కంపెనీలనుంచి శాంపిల్స్‌ను సేకరించాలి. వాటిని ల్యాబ్‌లో పరీక్షించాలి. పరీక్షించిన అనంతరమే ఆయామందుల ఉత్పత్తినిచేపట్టాల్సి ఉంటుంది. ఇదంతా జరగడానికి నెలపడుతుంది. కానీ ఈప్రక్రియ జరగడం లేదు. ఇందుకు కారణాలు లేకపోలేదు. రాష్ట్రంలోపరీక్షలను నిర్వహించే ల్యాబ్‌కూడా ఒక్కటేఉంది. ఆ ఒక్కల్యాబ్‌లో అన్నిమందులకు టెస్ట్‌లను చేయాలంటే సమయం పట్టే అవకాశం ఉంది. ఏమైనా దేశంతోపాటు రాష్ట్రాల్లోనూ నకిలీ, కల్తీ మందుల ను అరికట్టి ప్రజలఆరోగ్యాన్ని కాపాడాలని కోరుకుంటున్నారు. ●

# ‘అయోధ్య’ కాండ..

ఎ.వి.వి ప్రసాద్

అందరి దృష్టి అయోధ్యపైనే.. అన్నిదారులు ఆయోధ్య వైపే.. అన్నట్లుగా సాగుతోంది. అనుకూలమో, ప్రతికూలమో, ఏదైనా గానీ అందరినోట అయోధ్య పాటే వినబడుతోంది. ఎవరి వాదం వారికి ఉండవచ్చు. దానికి జనామోదం ఎంత వరకు ఉంటుందనే ఆలోచన లేకుండా విమర్శించేవారూ ఉండవచ్చు, లేక పూనకం వచ్చినట్లుగా మతపరమైన వ్యాఖ్యలు చేసేవారూ కనిపించవచ్చు. ఏమైనా గానీ ‘అంతా రామమయం’ అన్నట్లుగా సాగిపోతోంది. అయోధ్యలో ‘రామ్ లల్లా’ ప్రాణప్రతిష్టకు మహూర్తం దగ్గరకొచ్చింది. 22వ తేదీ సోమవారం (రేపు) ఆ పుణ్యకార్యం జరిపించడానికి ప్రధాని మోడీ నుంచి ధార్మిక ఆచార్యుల దాకా అంతా సిద్ధమైపోయారు. గత వారం రోజులుగా అయోధ్య ప్రాంతమంతా పూర్తి ధార్మిక వాతావరణంలోకి మారిపోయింది. ఎక్కడ విన్నా ‘జై శ్రీరామ్’ నినాదాలే. ఎంతమంది, ఎన్నివేల మంది వచ్చినా ఎక్కడా అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆదిత్యనాథ్ ప్రభుత్వం ప్రకటించింది. అయితే ఎన్ని చేసినా, ఏదో ఒక లోటుపాట్లు కనిపించక తప్పదు. ముఖ్యమంత్రి, అధికారులు ఎన్ని ప్రకటనలు చేస్తున్నా వేలు కాదు లక్షల సంఖ్యలో ప్రజలు అయోధ్య చేరుతూనే ఉన్నారు. వారందరు స్వయంగా వీక్షించలేకపోవచ్చు. కానీ ఆ సమయానికి ఆ ప్రదేశంలో ఉన్నామనే సంతృప్తి కలగాలని కాబోలు. ప్రభుత్వం వద్దంటున్నా భక్తులు, ఆధ్యాత్మిక అభిమానులు తండోపతండాలుగా వస్తూనే ఉన్నారు. రైళ్లు, బస్సులు, విమానాలు, ఇతర రవాణా సౌకర్యాలకు ఇది ఒక ‘పెద్ద పండుగ’ లా మారిపోయిందంటే అతిశయోక్తి కాదు. పర్యాటకపరంగా చూస్తే ప్రారంభానికి ముందే అయోధ్య కొన్ని వందల కోట్ల ఆదాయం సృష్టించి పెడుతోంది రాష్ట్ర ప్రభుత్వానికి. ఇక ఆ తర్వాత! యోగి ఆదిత్యనాథ్ మాటల్లోనే చెప్పాలంటే అయోధ్య మరో వాటికన్ సిటీ అవుతుందేమో! వర్తమాన విషయం వందలు, వేల సంవత్సరాల చరిత్రగా మారాలంటే ‘రాముడు’ వంటి పాత్ర ప్రతికాలంలోను అవసరమే అనిపిస్తుంది. జాగ్రత్తగా పరిశీలిస్తే ప్రతి శతాబ్దంలోను అటువంటి మహనీయులు కనీసం ఒకరిద్దరైనా కనిపిస్తుంటారు. గాంధీజీ, అంబేద్కర్ వంటి జాతీయ, అంతర్జాతీయ ప్రశస్తి పొందిన వ్యక్తులు కూడా అటువంటివారే. అలాగే ఒక మండేలా, మార్టిన్ లూథర్‌కింగ్ వంటివారు కూడా పదికాలాలు నిలిచి ఉండేవారే. ఏమతం, ఏదేశం అన్నది ప్రధానం కాదు. భూమిపై ఎంత శాతం ప్రజలను ఎన్నికాలాలపాటు ప్రభావితం చేస్తున్నారన్నదే ముఖ్యం. ఆప్రకారం చూస్తే శ్రీ రాముడు మన పురాణాల ప్రకారం కొన్ని యుగాలుగా భారతీయులనే కాదు, ప్రపంచంలోని కొన్ని కోట్ల మందిని ప్రభావితం చేస్తున్న మహనీయుడే. కానీ అనేకానేక కారణాల వల్ల ఆయన జన్మభూమి ఎంతో వివాదాస్పదమైంది. అయోధ్యలో మొఘల్‌రాజు 1528లో బాబ్రి మసీదును నిర్మించడానికి ముందు వరకు అక్కడ శ్రీరాముని విగ్రహం మాత్రమే ఉన్నట్లు చెబుతారు.



అయోధ్య మందిరం

తర్వాత వివాదాలు మొదలైన కారణంగా 1843లో ఆ ప్రదేశం చుట్టూఫెన్సింగ్ ఏర్పాటు చేశారు. 1949లో ఆ మసీదులోనే రాముని విగ్రహం ఉన్నట్లు గుర్తించారు. 1950లో మొదటిసారి ఫరీదాబాద్ సివిల్ కోర్టులో రెండు పిటిషన్లు దాఖలయ్యాయి. అప్పటికి స్వాతంత్ర్యం వచ్చింది గనుక రామమందిరం తిరిగి హిందువులకు లభించాలనే ఆలోచన ప్రతి ఒక్కరిలో వ్యక్తమైంది కూడా. అప్పటి నుంచి ‘న్యాయ పోరాటం’ నిర్విరామంగా సాగింది. మూడున్నర దశాబ్దాల పాటు జరిగిన ఆందోళన తర్వాత అక్కడ హిందువుల ప్రార్థనలకు కూడా ఫరీదాబాద్ కోర్టు అనుమతించింది. ఆ తర్వాత 1992లో మసీదును కూల్చిన ఉదంతం, 2002లో గుజరాత్‌లోని గోద్రాలో చెలరేగిన అల్లర్లు, 2వేలుపైగా మరణాలు, 2010లో మూడు భాగాలుగా వివాదాస్పద భూమి విభజనకు కోర్టు తీర్పు, 2011లో అలహాబాద్ కోర్టు తీర్పుపై సుప్రీంకోర్టు స్టే, మరింతగా సాగిన విచారణల తర్వాత చివరికి 2019లో రామమందిరానికి భూమిని కేటాయిస్తూ సుప్రీంకోర్టు తీర్పు, 2020లో మందిర నిర్మాణానికి ప్రధాని మోడీ శంకుస్థాపన అంతా ఒక సుదీర్ఘ చరిత్ర. ఎన్నో అవరోధాలు, మరెన్నో అవాంతరాలు దాటి మొత్తానికి బాలరాముని ప్రతిష్ఠ దాకా వచ్చింది. ఎందుకోఏమో! గతంలో రామజన్మభూమికి అనుకూలంగా మాట్లాడిన కొందరు ‘ఆధ్యాత్మిక ప్రముఖులు’ తీరా ముహూర్తం పెట్టేసరికి అభ్యంతరాలు పెట్టడం కొంచెం ఆశ్చర్యం కలిగిస్తోంది. అందరు పీఠాధిపతులకు సమానంగానే ఆహ్వానాలు వెళ్లినా, ‘కొందరు’ మాత్రం అలుకబూనడం మరింత ఆశ్చర్యం కలిగించే విషయం. రామ మందిర ప్రాణప్రతిష్ఠ విషయంలో ఇద్దరు శంకరాచార్యులు అభ్యంతరాలు వ్యక్తం చేయడం గత రెండు వారాలుగా ఎక్కువ చర్చనీయాంశంగా మారింది. అయితే మరో ముగ్గురు శంకరాచార్యులు ఈ కార్యక్రమంపై హర్షాన్ని, పూర్తిమద్దతును ప్రకటించారు. దీనితో అత్యున్నత ధార్మిక పీఠాలను అధిరోహించే వారిలో కూడా విభేదాలు, వివాదాలు ఉంటాయనే విషయం బహిర్గతమైంది. శృంగేరి, ద్వారక, కంచి పీఠాధిపతులు శ్రీరామ ప్రాణప్రతిష్ఠను పూర్తిగా సమర్థించడంతో వివాదం తాత్కాలికంగా శాంతించినా, మందిర ప్రారంభం తర్వాత మళ్లీ చెలరేగకుండా శ్రీరామ జన్మభూమి తీర్థ ట్రస్టు ‘తగిన జాగ్రత్తలు’ తీసుకోవడం అవసరం. ఎన్నో వాదాలు, వివాదాలు దాటి అయోధ్యలో బాలరాముడి ప్రతిష్ఠకు తరుణం రానేవచ్చింది. చివరికి పుష్యమాసంలో ప్రారంభం ఏమిటంటూ దానిని కూడా వివాదం చేయడానికి కొందరు ప్రయత్నించారు. అయితేముహూర్తం ఎంత గొప్పదో పండితులు వివరించడంతో ఆ వివాదం కూడా సద్దుమణిగింది. ఇకవివాదాలు రాకుండా, లేకుండా జాగ్రత్తలుతీసుకోవాలి. అయోధ్యలో శ్రీరామ విగ్రహ పునఃప్రతిష్ఠ ప్రతిఒక్క భారతీయునికి ఆనందం కలిగించే విషయమే. ఈ అయోధ్య కాండను ‘సుందర కాండ’ గానే ఉంచితే మరోచక్కని చరిత్ర నమోదవుతుంది. ●

# ట్రంప్ కోసమే తప్పకున్న వివేక్!

గన్ని మోహన్

ప్రపంచదేశాల ఫోకస్ అంతా ఇప్పుడు అమెరికా అధ్యక్ష ఎన్నికలపైనే ఉంది. డెమొక్రాట్ల అభ్యర్థిగా జోబైడెన్ కమలా హ్యారిస్‌లజోడీ మళ్లీ పోటీచేస్తుందా అన్న చర్చలతోపాటు గ్రాండ్‌ఓల్డ్‌పార్టీ(జిఒపి) రిపబ్లికన్ల పార్టీ అభ్యర్థిగా మళ్లీ పోటీలోకి దిగిన డొనాల్డ్ జేమ్స్ ట్రంప్‌పైనే ఎక్కువ చర్చలు జరుగుతున్నాయి. ట్రంప్‌పై అనేక విచారణలుజరుగుతున్నా అన్నింటినీ సావధానంగా ఎదుర్కొంటూ వస్తున్నట్రంప్ ఈసారి అధ్యక్షఎన్నికల్లో పోటీకి సైఅంటున్నారు. బరిలో భారతీయ సంతతికి చెందిన వివేక్ రామస్వామి, సౌత్‌కరోలినా మాజీ గవర్నర్ నిక్కీ హాలే వంటి వారితోపాటు మరికొందరు వృద్ధనేతలు, యువత కూడా పోటీకి సైఅంటున్నారు. ప్రచారంలో తనదైన శైలిలో దూసుకువచ్చిన వివేక్ రామస్వామి ఒక్కసారిగా తాను పోటీనుంచి ఉపసంహరించుకుంటున్నట్లు ప్రకటించి రిపబ్లికన్ అభ్యర్థిగా ట్రంప్‌కే మద్దతు ఇస్తానని ప్రకటించి అందరినీ ఆశ్చర్యచకితుల్ని చేసారు. అధ్యక్ష ఎన్నికల రేసులో నాలుగోస్థానానికి వచ్చిన వివేక్ ఒక్కసారిగా ట్రంప్‌కే మద్దతు పలకడం ఇతర అభ్యర్థులను కూడా కలవరపరిచింది. అమెరికా సంతతికి చెందిన నాయకులే అమెరికా అధ్యక్ష బరిలో ఉండాలని ప్రజలు కోరుతున్నారని, అంతే కాకుండా ట్రంప్ పాలనపట్ల కూడా ప్రజలు సానుకూలంగా వ్యవహరించారని ఆయన చెపుతూ వచ్చారు. రెండుసార్లు ఆయనపై పదవీచ్యుతి తీర్మానాలు ఎదురయినా మొక్కవోని ధైర్యంతో ఆయన ముందుకు వెళ్లారని వివేక్ నమ్మకం. ఇపుడు ట్రంప్‌పై ప్రధానంగా గత అధ్యక్ష ఎన్నికల్లో క్యాపిటల్ హిల్స్‌పై జరిగిన దాడి కేసు వెంటాడుతోంది. తనపార్టీ మద్దతుదారులను ట్రంప్ రెచ్చగొట్టి విధ్వంసాలకు తెరలేపారన్నది ఆయనపై ప్రధాన అభియోగాలు. ఓపక్క విచారణలు ఎదుర్కొంటున్నా తానెక్కడా తగ్గేదిలేదని చెపుతున్న ట్రంప్‌కు ఇపుడు వివేక్ మద్దతుగా నిలవడంపైనే సర్వత్రా చర్చనడుస్తోంది. అంతేకాకుండా పోటీకి బరిలో నిలిచిన ఇతర రిపబ్లికన్ అభ్యర్థులు రాన్ డిశాంటిస్, నిక్కీ హ్యాలేలను కూడా పోటీనుంచి తప్పుకుని ట్రంప్‌కు లైన్ క్లియర్ చేయాలన్న సూచనలు విజ్ఞప్తులు చేయడం అందరినీ ఆశ్చర్యపరిచింది. తాను ఎన్నికైతే కఠిన వలస వ్యవస్థవిధానాలు అమలుకు తెస్తామని, సామూహిక వలసలు అరికట్టడం, జన్మతఃపౌరసత్వహక్కును రద్దుచేస్తామని కూడా ప్రకటించారు. ఒబామాకేర్ ఆరోగ్యబీమాను రద్దు చేస్తామని, చైనాతో వాణిజ్యంపై కఠిన ఆంక్షలు కూడా అమలుకు తెస్తామని ప్రకటించారు. ఇప్పు డు అధ్యక్ష రేసులో నిక్కీ హేలితోపాటు ఫ్లోరిడా గవర్నర్ రాన్‌డిశాంటిస్‌కూడా ముందుకువస్తున్నా రు. ఇక డెమొక్రట్లపరంగా 81ఏళ్ల బైడెన్‌తోపాటు మరికొందరు ఉన్నారు. డీన్‌ఫిలిప్స్ యుఎస్ కాంగ్రెస్‌కు మిన్నెసోటా నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. మారియాన్నే విలియమ్సన్, రాబర్ట్ ఎఫ్ కెన్నెడీ జూనియర్, కార్నెటల్ వెస్ట్, జిల్‌స్టీన్ తదితరులున్నప్పటికీ ప్రచారంపరంగా ఎక్కువగా వివేక్ రామస్వామి, నిక్కీ హేలీ, రాన్‌డిశాంటిస్‌లపేర్లే విని పించాయి.




వివేక్

ఇప్పుడు వివేక్ రామస్వామి తప్పు కుంటున్నట్లు ప్రకటించడంతో డొనాల్డ్ ట్రంప్ అందరినీ వెనక్కినెట్టి అగ్రస్థానంలోకి దూసుకు వచ్చారు. వివేక తప్పుకోడానికి కూడా పలు కార ణాలు చెపుతున్నారు. ప్రచారం మొత్తం ఉన్నది ఉన్నట్లు కుండబద్దలుకొట్టినట్లు చెపుతూ వచ్చారు. అమెరికా మొట్టమొదట దేశభక్తుడే శ్వేతసౌధంలోకి రావాలన్నది అమెరికన్ల ప్రధానకలగా ఉందని భావించారు. తన ప్రచారంలో తమకు ఎవరు అధ్యక్షుడుగా కావాలన్నది బిగ్గరగా అరిచి మరీ తనకు స్పష్టం చేసారని, అందువల్లనే తాను తన ప్రచారాన్ని విరమించి డొనాల్డ్‌జేమ్స్ ట్రంప్‌కే మద్దతు నిస్తున్నట్లు తన సోషల్‌మీడియా ఖాతాలో ప్రకటించారు. ఒకప్పుడు ప్రచారంలో వివేక్ తాను ఎన్నికైన పక్షంలో ట్రంప్‌పై నమో దయిన అన్ని అభియోగాలను క్షమిస్తానని, శ్వేత సౌధంలోకి వచ్చిన మరు సటి రోజునసే ట్రంప్‌పై అభియోగాలు కొట్టి వేస్తానని చెప్పుకుంటూ వచ్చారు. అధ్యక్షబరిలో అభ్యర్థులయితే ఉన్నారు కానీ వచ్చే సంవత్సరం ఎన్నికలరేసులో తమతమ విధి విధానాలు ఎవ్వరూ ఇప్పటివరకూ స్పష్టం చేయలేదు. సరిహద్దుల్లో వలసలు అరికడతామని, మెక్సికో సరిహద్దుల్లో మరింత కఠినంగా వ్యవహరిస్తామని రెండే రెండు అంశాలు చెపుతూ వస్తున్నారు. ఎన్నికలకు మరింతగా వ్యవధి ఉన్నప్పటికీ బరిలో ఉన్న అభ్యర్థులు హఠాత్తుగా తప్పుకోవడంపైనే ఇపుడు రిపబ్లికన్ పార్టీ రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. అమెరికాలో స్థిరపడిన భారతీయ సంతతికి చెందిన వ్యాపారవేత్తగా వివేక్‌రామస్వామికి మంచి పేరుంది. ప్రచారంలో ముందు నుంచి పతాకస్థాయిలో దూసుకువచ్చిన రామస్వామి హఠాత్తుగా పోటీ నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించడం వెనుక ట్రంప్ రాజకీయ వ్యూహం ఏమిటన్నదే అంతు బట్టకుండా ఉంది. అమెరికా అధ్యక్ష ఎన్ని కల్లో ఎక్కువభాగం రిపబ్లికన్లు, డెమొక్రాట్ల మధ్యనే గట్టిపోటీ జరుగుతుంది. అమెరికాలోని లోవ రాష్ట్రంనుంచి జరిగే అధ్యక్ష ఎన్నికల శ్రీకారం జరుగుతుంది. ఇక్కడి నుంచే రిపబ్లికన్ల అభ్యర్థుల్లో ట్రంప్‌కు ఎక్కువ సూచనలు కనిపించడంతోనే వివేక్ పోటీనుంచి తప్పుకున్నట్లు తెలుస్తోంది. మొత్తంగా చూస్తే ప్రపంచదేశాలన్నింటికీ అమెరికాలో జరిగే అధ్యక్ష ఎన్నికలు అత్యంత ప్రాధాన్యం కలిగిన అంశాలుగానే కనిపిస్తాయి. ఏడాది వ్యవధి ఉన్నప్పటికీ ఇప్పటినుంచే రేసులో అభ్యర్థులు తమతమ అవకాశాలను మెరుగుపరుచుకునే కసరత్తుల్లో పడటంతో ఇపుడు మరింతగా ఆసక్తిని పెంచుతున్నాయి. ఈవారంలో హఠాత్తుగా వివేక్‌రామస్వామి వైదొలగడం ఇపుడు బరిలోని అభ్యర్థులకు మింగుడు పడకుండా ఉంది. ఇదంతా ట్రంప్ రాజకీయమేనని వారంతా బలంగా విశ్వసించడానికి వివేక్ వ్యాఖ్యలు కూడా ఒక కారణం అనిచెప్పొచ్చు. ●

# ఉచితాలతో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందా?

ఐ.వి.మురళీకృష్ణ శర్మ

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన సమయంలో రాష్ట్ర ప్రయోజనాలపై గొంతెత్తకుండా ఆంధ్రులకు అన్యాయం చేసిన రాజకీయ పార్టీలు ప్రత్యేక రాష్ట్రంలోనూ ప్రజలను మాయమాటతో మభ్యపెడుతున్నాయి. దీర్ఘకాలిక ప్రయోజనాలతో కాకుండా తాత్కాలిక ఉచిత హామీలు, పథకాలతో రాష్ట్రాభివృద్ధిని తిరోగమన దిశలో నడిపిస్తున్నారు. రాష్ట్రరాజకీయ నాయకులు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిపై దృష్టి సారించకుండా అధికారంలోకి వస్తే చాలన్నట్లు వ్యవహరిస్తున్నాయి పార్టీలు. రాబోయ 2024 అసెంబ్లీ ఎన్నికల కోసం రాష్ట్రంలోని ప్రధాన పార్టీలు రాష్ట్రాభివృద్ధి కంటే గత రెండు పర్యాయాలు ఇచ్చినట్టే ఉచితవాగ్ధానాలతోనే ముందుకొస్తుండడంతో రాష్ట్రప్రజలు వీరి హామీలపై కొత్తేముందని పెదవి విరుస్తున్నారు. జగన్ ప్రభుత్వం పోవాలి. బైబై వైసిపి అంటూ టిడిపి -జనసేన కూటమి ఏపీలో పెద్ద ఎత్తున ప్రచారం చేస్తోంది. వారు కోరుకున్నట్టే వైఎస్‌ఆర్‌సిపి స్థానంలో టిడిపి-జనసేన ప్రభుత్వం ఏర్పడితే జగన్ సర్కార్‌కు భిన్నంగా ప్రత్యేకంగా వీరేమిచేస్తారో అనే దానిపై స్పష్టత లేదు. ప్రస్తుతం వీరిస్తున్న వాగ్దానాలు, హామీలు, పథకాలను చూస్తే అధికారంలో పార్టీమారడం తప్ప ప్రత్యేక ప్రయోజనాలేమున్నాయని రాష్ట్ర ప్రజలు ఆలోచిస్తున్నారు. పీపుల్స్ పల్స్‌సంస్థ బృందం రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో పరిశీలించినప్పుడు ప్రజలు ఉచితం పేరెత్తితేనే మండిపడుతున్నారు. ఇంటింటికి పలు పథకాలతో డబ్బులు చేరుతున్నాయని చెబుతున్నారే కానీ, అందుకు పదింతలు నిత్యావసర ధరలు పెరిగాయని వారు ఆవేదన చెందుతున్నారు. మేము కష్టపడి పనిచేస్తాం, సోమరిపోతులను చేయకండి. మాకు ఉపాధి, అభివృద్ధి కావాలని ప్రజలు కోరుకుంటున్నారు. రాష్ట్రంలో పలు చోట్ల గతుకుల రోడ్లతో నడ్డివిరుగుతుందని ప్రయాణికులు భయపడుతున్నారు. ఇరిగేషన్ ప్రాజెక్టులను పూర్తి చేయకపోవడంతో సాగునీరు అందక అన్నదాతలు కన్నీరు కారుస్తున్నారు. రాష్ట్రంలో కంటి ముందు కొట్టొచ్చినట్టు కనిపిస్తున్న అభివృద్ధి లేమి పరిస్థితుల మధ్య ఉచిత పథకాలు, హామీలంటేనే ప్రజలు ఆగ్రహంగా ఉన్నారు. ప్రధానంగా తాత్కాలిక ఉచితాలను ప్రజలు కోరుకోవడం లేదు. వారి జీవితాలు బాగుపడడానికి శాశ్వత పరిష్కారాలను ఆశిస్తున్నారు. ఇందుకు ప్రభుత్వం సహాయ సహకారాలు అందిస్తేచాలని వేడుకుంటున్నారు. దీనికి భిన్నంగా రాబోయే అసెంబ్లీ ఎన్నికల కోసం టిడిపి-జనసేన కూటమి కూడా గతంలో వైఎస్‌ఆర్ సీపీ చేసినట్టే ఆకర్షణీయమైన పథకాలనే ప్రకటిస్తోంది. కూటమిలో పెద్దన్న పాత్ర పోషిస్తున్న టిడిపి భవిష్యత్తుకు బాబు గ్యారెంటీ పేరుతో మహిళలకు నెలకు రూ.1500, ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం, నిరుద్యోగులకు నెలకు రూ.3వేల భృతి, రైతులకు ఏడాదికి రూ.20వేలు సాయం వంటివరాలను ప్రకటించింది. మరోవైపు జనసేన ఆంధ్రప్రదేశ్ సమగ్రాభివృద్ధి పేరుతో పేదలకు ఉచితంగా ఆరు సిలిండర్లు అందజేస్తామని ప్రకటించింది. తెలుగుదేశం 18ఏళ్లు నిండిన మహిళలకు నెలకు రూ.1500ఇస్తామనే హామీతో ఈ డబ్బుతోనే మా జీవితాలు గడుస్తాయా? మాకు జీవనోపాధి కల్పిస్తే గౌరవంగా బతుకుతామని అంటున్నారు. తెలంగాణలో ఇచ్చినట్టు మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణానికి బదులు చార్జీలు తగ్గించి, సౌకర్యాలు కల్పిస్తే ఇంటిల్లిపాది సుఖంగా ప్రయాణం చేస్తామంటున్నారు. ఉచిత గ్యాస్ కంటే సిలిండర్ల కంటే రేటు తగ్గిస్తే చాలంటూన్నారు. జగన్ సర్కార్ పోటీపడి టిడీపీ-జనసేన కూటమి వరాలను కురిపిస్తోంది. ఇప్పటికే ఉచితాల ప్రకటనలో వైఎస్ ఆర్‌సీపీయే ఛాంపియన్‌గా నెంబర్ 1 స్థానంలో ఉంది. అయితే రాష్ట్ర ప్రజలు సంతోషంగా ఉన్నారా? అంటే నిస్సందేహంగా లేరని క్షేత్రస్థాయి పరిస్థితులు తెలియజేస్తున్నాయి. జగన్ సర్కారుపై ప్రజలు తీవ్ర అసంతృప్తిని గుర్తించిన టిడిపి -జనసేన కూటమి భిన్నంగా ఆలోచించకుండా మరోసారి ఉచిత హామీలను ముందుకు తెస్తోంది. అటువంటి ఉచితాలు, వరాలను వీరు కూడా మళ్లీ ప్రకటిస్తుంటే జగన్‌కు బదులు మీకెందుకు ఓటేయ్యాలి? అని ప్రజలు టిడిపి -జనసేన కూటమిని ప్రశ్నిస్తున్నారు. ఎన్నికల్లో పబ్బు గడుపుకొని బిచ్చమేసినట్లు ఉచితాలతో ఏపీ రాష్ట్రాభివృద్ధిని దశాబ్దకాలం వెనకకు నెడుతున్నారని ప్రజలు రాజకీయపార్టీలపై ఆగ్రహంగా ఉన్నారు. రాజకీయ పార్టీలు ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కాకుండా ప్రజల గురించి, రాబోయే తరాల గురించి ఆలోచించాలని, ఉచితాలతో రాష్ట్రాన్ని దివాలా తీయొద్దని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు. 2014లో ఇదే తరహాలో ఆచరణాత్మకం కాని హామీలిచ్చి చంద్రబాబు నాయుడు 2019లో బొక్కాబోర్లా పడ్డారు. 2019లో ఇలాంటి అసాధ్యమైన వరాలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన జగన్ ప్రభుత్వం రాష్ట్రాన్ని దివాలా వైపు నడిపించిందని, ఆంధ్రప్రదేశ్ మరో శ్రీలంకలా ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోతుందని గగ్గోలు పెట్టిన ప్రతిపక్షాలు ఇప్పుడదే బాటలో నడవడం ఎవరిని మోసం చేస్తున్నట్టు..? గత రెండు పర్యాయాలు ఆకాశమే హద్దుగా రాజకీయ పార్టీ లిస్తున్న హామీలతో విసుగెత్తిన రాష్ట్ర ప్రజలు ఇక ఉచితాలు వద్దు రాష్ట్రాభివృద్ధి కావాలని ముక్తకంఠంతో కోరుతున్నారు.



జనసేన హామీ ఇచ్చినట్టు ప్రతి చేతికి ‘పని’ పథ కానికున్న ప్రాధాన్యతను గుర్తిస్తే ఉపాధితో పాటు వ్యవసాయ రంగం కూడా అభివృద్ధి పథంలో కొనసాగుతుంది. యువత వారి కాళ్లమీద వారు నిలబడేలా వారికి ఆర్థికసాయం అందిస్తూ చిన్న వ్యాపారులను ప్రోత్సహిస్తూ స్వయంగా ఉపాధి పొందే విధంగా చేస్తే ఎవరో వస్తారు ఏదో చేస్తారు. ఏదో ఇస్తారని ఎదురు చూడకుండా సొంతంగా సంపాదించుకుంటూ సుఖంగా ఉంటారు. ప్రయివేట్ సెక్టార్‌ను ప్రోత్సాహించి నూతనంగా పరిశ్రమలను రాష్ట్రానికి తీసుకొస్తే ఉపాధికల్పనతో రాష్ట్రం కూడా పురోగతిలో ఉంటుంది. జాబ్ క్యాలెండర్ ప్రకారం ఉద్యోగ నియామకాలు చేపట్టాలి. ఈచర్యలు తీసుకుంటే నిరుద్యోగ భృతివంటి ఆర్థిక భారమైన వరాల అవసరాలే ఉండవు. జనసేన చెప్పి నట్టు ‘పతి చేనుకు నీరు’ హామీని పరిశీలిస్తే సాగునీటి రంగానికి అధిక ప్రాధ్యానతనిచ్చి పెండింగ్ ప్రాజెక్టులను పూర్తిచేయవచ్చు. చెరువులు, కుంటలు నిండేలా చర్యలు తీసుకోవాలి. రాష్ట్రం సస్యశ్యామలం అవుతుంది. జనసేన ఇచ్చిన ఇలాంటి హామీలపై పార్టీలు దృష్టిసారించి పూర్తిస్థాయిలో అమలు చేస్తే అన్నపూర్ణ లాంటి ఆంధ్రప్రదేశ్‌ను వస్తులు లేని రాష్ట్రంగా తీర్చిదిద్ది రాష్ట్రవ్యాప్తంగా వెల్లేవలసలను ఆపవచ్చు. రాష్ట్ర విభజనతో ఇప్పటికే తీవ్రంగా నష్టపోయామని ప్రజలు బాధపడుతున్నారు. విభజనతో కష్టాల్లోఉన్న ఆంధ్రప్రదేశ్‌ను అనుభవజ్ఞులైన చంద్రబాబునాయుడు గాడిన పెడుతారనిప్రజలు ఆశించి 2014లో అందలమెక్కిస్తే ఆచరణకానీ హామీలతో మరోసారి అధికారమే లక్ష్యంగా పాలనసాగించారు. చంద్రబాబు హయాంలో ఆశించిన మేరకు రాష్ట్రంఅభివృద్ధి కాకపోవడంతో అసంతృప్తిచెందిన ఆంధ్రులు 2019లో యువకుడైన జగన్‌కు ఒక్క చాన్స్ ఇచ్చారు. 2024లో మరోసారి పగ్గాలు చేపట్టడమే ధ్యేయంగా జగన్ కూడా ఉచితవరాలకే అధికప్రాధాన్యతిచ్చి రాష్ట్రఅభివృద్ధిని అటకెక్కించారు. అశాస్త్రీయమైన విభజనతో నష్టపోయిన రాష్ట్రాన్ని తిరిగిపట్టాలపై ఎక్కించకుండా, దూరదృష్టి లేకుండా పోటీపడుతోంది. ఉచితాలతో అరచేతిలో స్వర్గంచూపిస్తూ రాజకీయనేతలు మమ్మల్ని ఇంతకాలం మాయమాటలతో వంచించారు. మీరిచ్చే తాత్కాలిక ఉచితాలొద్దు. మేమూ చెమటోడుస్తాం పరిశ్రమలు తీసుకురండి ఉపాధితోపాటు రాష్ట్రాభివృద్ధికి చేయిచేయి కలుపుదాం అని రాష్ట్రప్రజలు ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నారు. బంగారు తెలంగాణ పేరుతో కెసిఆర్, స్వర్ణాంధ్రప్రదేశ్ పేరుతో చంద్రబాబు అధికారంలోకి వచ్చినా తెలుగు ప్రజల బతుకులు బంగారమయం కాకపోగా వారి పరిస్థితులు పెనం పైనుండి పొయ్యిలో పడ్డట్టు అయ్యింది. రెండు రాష్ట్రాల్లో రెండు పార్టీలు గతంలోప్రజలచే తిరస్కరించబడ్డాయని అధికారం కోసం కాచుకొని కూర్చున్న టిడిపి-జనసేన కూటమి గుర్తించాలి. దీని నుండి వారు గుణపాఠాలు నేర్చుకోకుండా, దీర్ఘకాలిక ప్రణాళికలతో కాకుండా తాత్కాలిక ఉపశమనాలతోనే ముందు కెళ్తే ఆంధ్రప్రదేశ్ మరోసారి రాజకీయ పార్టీల చేతిలో దగా పడడంతో పాటు భావితరాలకు కూడా తీవ్ర అన్యాయం జరగడం ఖాయం. ●

# అమెరికాను వణికిస్తున్న మంచు తుఫాను

## 50 మంది మృత్యువాత

**వాషింగ్టన్, జనవరి 20:** ఈ శీతాకాలంలో అగ్ర రాజ్యం అమెరికాను మంచు తుఫాను వణికిస్తోంది. గతవారం రోజులకుపైగా అక్కడ భారీగా ఎడతెరిపిలేని మంచు కురుస్తోంది. రహదారులపై దట్టమైన మంచు పేరుకుపోయింది. దీంతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. అమెరికాలోని పలు రాష్ట్రాల్లో ఈ శీతాకాలపు తుఫాను కారణంగా పదుల సంఖ్యలో మరణాలు సంభవించినట్లు యుఎస్ మీడియా శుక్రవారం వెల్లడించింది. వాతావరణ ప్రతికూల పరిస్థితులు కారణంగా సుమారు 50 మందికిపైగా ప్రాణాలు కోల్పోయినట్లు తెలిపింది.

శీతల ఉష్ణోగ్రతలు, చలిగాలులు, దట్టమైన మంచు పేరుకుపోయిన రహదారులపై జరిగిన ఘోర ప్రమాదాల కారణంగా ఈ మరణాలు నమోదైనట్లు పేర్కొంది.

టెన్నసీ రాష్ట్రంలో 14 వాతావరణ సంబంధిత మరణాలు నమోదైనట్లు ఆ రాష్ట్ర ఆరోగ్య విభాగం వెల్లడించింది. అదేవిధంగా మక్కా తీర్థయాత్రకు వెళ్లి తిరిగి వస్తున్న ఐదుగురు మహిళలు మంగళవారం పెన్సిల్వేనియా హైవేపై జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించినట్లు పోలీసులు తెలిపారు. కెంటుకీలో కూడా ఐదు మరణాలు సంభవించినట్లు ఆ రాష్ట్ర గవర్నర్ అండీ బెషీర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇక ఒరెగాన్ రాష్ట్రంలో మంచు తుఫాను సమయంలో విద్యుత్ పవర్‌లైన్ ఆగి ఉన్న కారుపై పడటంతో విద్యుదాఘాతానికి గురై ముగ్గురు వ్యక్తులు మరణించినట్లు పోర్ట్‌ల్యాండ్ నగర అగ్నిమాపక విభాగం తెలిపింది. ఇల్లినాయిస్, కాన్సాస్, న్యూహాంప్షైర్, న్యూయార్క్, విస్కాన్సిన్, వాషింగ్టన్ తదితర రాష్ట్రాల్లో కూడా మరణాలు నమోదైనట్లు యుఎస్ మీడియా వెల్లడించింది.



మధ్య పశ్చిమప్రాంతంలో మంచు తుఫాను ప్రమాదం ఉందని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. పసిఫిక్ నార్త్‌వెస్ట్, రాకీ పర్వతాలు, న్యూ ఇంగ్లాండ్, పశ్చిమ న్యూయార్క్‌లోని కొన్ని ప్రాంతాల్లో తుఫానుప్రభావం అధికంగా ఉన్నట్లు తెలిపారు. న్యూయార్క్‌లోని బఫెలో సమీపంలోని ఐదురోజుల వ్యవధిలో సుమారు 75 అంగుళాల (1.9 మీటర్లు) మంచు కురిసిందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. మంచు తుఫాను కారణంగా అమెరికాలోని అన్ని రాష్ట్రాల్లో పాఠశాలలను అధికారులు మూసి వేశారు. ఈ మంచుతుఫాను ప్రభావం విద్యుత్ సరఫరాపై కూడా తీవ్ర ప్రభావం చూపింది. తుఫాను వల్ల లక్షలాది మంది ప్రజలు అంధకారంలో చిక్కుకున్నారు. ఒక్క ఒరెగాన్ రాష్ట్రంలోనే 75 వేలఇళ్లకు విద్యుత్ సరఫరా ఆగిపోయింది. దీంతో ఆరాష్ట్ర గవర్నర్ అత్యవసర పరిస్థితిని ప్రకటించారు.

మరోవైపు చలిగాలులతీవ్రత కారణంగా 1.5కోట్ల మంది ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఈ తుఫాను కారణంగా వెయ్యికిపైగా విమానాలు రద్దయ్యాయి. మరో 8వేల విమానాలు ఆలస్యంగా రాకపోకలు సాగిస్తున్నాయి. పలు విమానాల ల్యాండింగ్, టేకాఫ్‌ను నిలిపివేశారు. వందలాది మంది ప్రయాణికులు గంటల తరబడి విమానాశ్రయాల్లో చిక్కుకుపోయారు. ఈ వారాంతంలో మంచు ప్రభావం అధికంగా ఉంటుందని ఆ దేశ వాతావరణ విభాగం తెలిపింది.



## అయోధ్యకు పాక్ 'జైషే' ఉగ్ర ముఠా బెదిరింపులు

**అయోధ్య, జనవరి 20:** ఉత్తరప్రదేశ్‌లోని ఆధ్యాత్మిక నగరి అయోధ్యలో శ్రీరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠకు ముహూర్తం సమీపిస్తున్న వేళ వరుసగా బెదిరింపులు రావడం కలకలం రేపుతోంది. నిన్నటికి నిన్న అయోధ్యలో విధ్వంసం సృష్టిస్తామని ఖలిస్థానీ ఉగ్రవాది గురుపత్వంత్ సింగ్ పన్నూ హెచ్చరించాడు. తాజాగా పాకిస్థాన్‌కు చెందిన ఉగ్రముఠా జైషే మహ్మద్ బెదిరింపులకు పాల్పడింది. బాబ్రీ మసీదు కూల్చివేత ఘటనలను ప్రస్తావిస్తూ, కల్లోల పరిస్థితులు ఉంటాయని హెచ్చరించింది. దీంతో భద్రతా బలగాలు అప్రమత్తమయ్యాయి. అయోధ్యలో హైఅలర్ట్ ప్రకటించారు. ప్రస్తుతానికి పరిస్థితులు అదుపులోనే ఉన్నాయని, భద్రతా పరంగా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని నిఘా వర్గాలు వెల్లడించాయి. అటు గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉగ్రదాడులు జరిగే ముప్పు ఉండడంతో ఇప్పటికే దేశవ్యాప్తంగా భద్రతను కట్టుదిట్టం చేసినట్లు పేర్కొన్నారు. గతేడాది జనవరిలోనూ జైషే ఇలాంటి బెదిరింపులకు పాల్పడిన విషయం విదితమే. రామమందిర ప్రారంభోత్సవం నేపథ్యంలో ఆయోధ్యలో భద్రతను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్న ఉత్తరప్రదేశ్ యాంటీ టెర్రరిజం స్క్వాడ్, ఇటీవల ముగ్గురు ఖలిస్థానీ సానుభూతిపరులను అరెస్టు చేసింది.

## దేశంలో కరోనా తాజా కేసులు-313 మరో ముగ్గురు మృతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, జనవరి20:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొన సాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 313 కేసులు నమోదయ్యాయి. కరోనా కారణంగా ముగ్గురు మరణించారు. దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,50,23,461కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,87,992మంది కోలుకోగా 2041మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,33,428కు చేరినట్లు కేంద్ర ప్రభు త్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 81,74,705కి చేరగా, 80,25,671 మంది వరకు కోలుకున్నారు.1,48,579 మంది ప్రాణాలు కోల్పోయారు.

# జమిలి ఎన్నికలకు వెళ్తే.. ప్రతి 15యేళ్లకు రూ.10 వేల కోట్ల వ్యయం

## ఎన్నికల సంఘం అంచనా



**న్యూఢిల్లీ, జనవరి 20:** లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలను ఒకేసారి నిర్వహించేందుకు కేంద్రం కసరత్తు ముమ్మరం చేసిన విషయం విదితమే. దీనిపై కేంద్ర ఎన్నికల సంఘం (సిఇసి) అభిప్రాయం తెలియజేసింది. జమిలి ఎన్నికలకు వెళితే.. ప్రతి 15 యేళ్లకు ఓసారి కొత్త ఇవిఎంలు కొనుగోలు చేయాల్సి వస్తుందని, అందుకు రూ. 10వేల కోట్ల చొప్పున ఖర్చు అవుతుందని అంచనా వేసింది. జమిలి ఎన్నికల నిర్వహణ సాధ్యాసాధ్యాలను పరిశీలించేందుకు కేంద్ర న్యాయ శాఖ .. ఎన్నికల సంఘానికి ప్రశ్నావళిని పంపింది. దానికి ఇసి ఇటీవల సమాధానం తెలియజేసింది. ఆ వివరాలు ఇలా ఉన్నాయి. ఎలక్ట్రానిక్స్ ఓటింగ్ యంత్రాలు గరిష్ఠంగా 15 యేళ్లు పనిచేస్తాయి. జమిలి ఎన్నికలను నిర్వహిస్తే.. ఒక సెట్ యంత్రాలను వాటి జీవిత కాలంలో మూడుసార్లు ఉపయోగించాల్సి ఉంటుంది. ఒకవేళ జమిలి ఎన్నికలకు వెళ్తే.. ప్రతి పోలింగ్ కేంద్రానికి రెండు సెట్ల ఇవిఎంలు కావాలి. ఒకటి లోక్‌సభ స్థానానికి, మరొకటి అసెంబ్లీ స్థానానికి అవసరం. అయితే గత అనుభవాలను పరిశీలిస్తే.. సమస్యాత్మక యంత్రాల స్థానంలో కొత్త వాటిని భర్తీ చేసేందుకు కొన్ని కంట్రోల్ యూనిట్లు (సియు), బ్యాలెట్ యూనిట్లు (బియు), వివిప్యాట్ మెషిన్లను అదనంగా రిజర్వు చేయాల్సి ఉంటుంది. కనీసం ఒక ఇవిఎంకు ఒక బియు, సియు, వివిప్యాట్ అవసరం. జమిలి ఎన్నికలకు వెళితే కనిష్ఠంగా 46,75,100 బ్యాలెట్ యూనిట్లు, 33,63,300 కంట్రోల్ యూనిట్లు, 36,62,600 వివిప్యాట్ యంత్రాలు కావాలి. 2023 ప్రారంభం నాటికి ఇవిఎం ధరను పరిశీలిస్తే.. ఒక్కో బ్యాలెట్ యూనిట్ ధర రూ. 7900. కంట్రోల్ యూనిట్ ధర రూ. 9,800, వివిప్యాట్ ధ రూ. 16 వేలుగా ఉంది. ఈ లెక్కన, జమిలి ఎన్నికలకు వెళ్తే ప్రతి 15 యేళ్లకు ఓసారి కొత్త ఇవిఎంలను కొనాలి. వాటికి రూ. 10 వేల కోట్ల చొప్పున ఖర్చవుతుంది. ఇక ఒకేసారి ఎన్నికలను నిర్వహించాలనే అదనపు పోలింగ్, భద్రతా సిబ్బంది, ఇవిఎంల స్టోరేజీ సదుపాయాలు, మరిన్ని వాహనాలు అవసరమవుతాయని ఎన్నికల సంఘం పేర్కొంది. కొత్త యంత్రాల తయారీ, రవాణా, ఇతర అంశాలను పరిగణనలోకి తీసుకుంటే 2029 నుంచే జమిలి ఎన్నికల నిర్వహణ సాధ్యమవుతుందని అభిప్రాయపడింది. ఒకే దేశం- ఒకే ఎన్నిక కోసం మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలోని కేంద్రం కమిటీని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. జమిలి ఎన్నికల నిర్వహణ సాధ్యాసాధ్యాలను పరిశీలించేందుకు ఈ కమిటీ సన్నాహాలు ప్రారంభించింది. ఇందుకోసం ఇటీవల ప్రజల నుంచి సలహాలు, సూచనలు స్వీకరించింది.

## పన్నూ హత్యకు కుట్రకేసు.. నిఖిల్ గుప్తా అప్పగింతకు చెక్‌రిపబ్లిక్ కోర్టు అనుమతి



**వాషింగ్టన్, జనవరి 20:** ఖలిస్థానీ ఉగ్రవాది, నిషేధిత 'సిఖ్స్ ఫర్ జస్టిస్' నేత గురుపత్వంత్ సింగ్ పన్నూ హత్యకు కుట్ర కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో అభియోగాలు ఎదుర్కొంటున్న భారతీయుడు నిఖిల్ గుప్తాను అమెరికాకు అప్పగించేందుకు చెక్‌రిపబ్లిక్ కోర్టు అనుమతించింది. దీనికి సంబంధించిన తుది నిర్ణయాన్ని ఆ దేశ న్యాయ మంత్రిత్వ శాఖకు వదిలేసింది. అమెరికా గడ్డపై పన్నూ హత్యకు కుట్ర జరిగిందని, దాన్ని తాము భగ్నం చేశామని ఇటీవల అగ్రరాజ్యం వెల్లడించిన విషయం విదితమే. ఈ కుట్ర కేసులో భారత్‌కు చెందిన నిఃల్ గుప్తా ప్రమేయం ఉందంటూ కొద్ది నెలల క్రితం అమెరికా అటార్నీ కార్యాలయం ఆరోపించింది. ఇందుకోసం అతడికి ఓ భారత ప్రభుత్వ అధికారి నుంచి ఆదేశాలు అందాయని యుఎస్ ఆరోపణలు చేసింది. దీన్ని భారత్ తీవ్రంగా పరిగణించింది. ఈ కేసులో అత్యున్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసి విచారణ జరుపుతామని ప్రకటిం చింది. మరోఐవపు 52 యేళ్ల నిఃల్ గుప్తాను గత యేడాది జూన్‌లో చెక్‌రిపబ్లిక్ అధికారులు అరెస్టు చేశారు. ప్రస్తుతం అతడు ప్రాగ్‌లోని ఓ జైల్లో ఉన్నాడు. నిఃల్‌ను తమకు అప్పగించాలని ఆ దేశంపై అమెరికా ఒత్తిడి తెస్తోంది. ఈ క్రమంలోనే చెక్‌రిపబ్లిక్ కోర్టు నుంచి అనుమతి లభించింది. దీనిపై అక్కడి న్యాయమంత్రిత్వ శాఖ ప్రతినిధి మీడియాతో మాట్లాడారు. ఈ అప్పగింతపై న్యాయమంత్రి తుది నిర్ణయం తీసుకుంటారని చెప్పారు. దీనిపై మంత్రికి ఏవైనా సందేహాలు ఉంటే, సమీక్షనిమిత్తం సుప్రీంకోర్టుకు వెళ్లేందుకు అవ కాశముందని తెలిపారు. గుప్తా తరపు న్యాయవాదులు కూడా అప్పగింతకు వ్యతిరేకంగా ఇతర న్యాయ మార్గాలను ఆశ్రయించడానికి వీలుందని చెప్పారు.

# ఇండో మైన్మార్ సరిహద్దుకు కంచె నిర్మాణం

## అసోంలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

**గువాహతి,జనవరి 20:** మైన్మార్‌వైపునుంచి భారత్‌లోకి స్వేచ్ఛగా జరుగుతున్నచొరబాట్లను అరికట్టేందుకు మైన్మార్‌తో భారత్ సరిహద్దు మొత్తం కంచె నిర్మిస్తున్నట్లు కేంద్ర హోంమంత్రి అమిత్‌షా వెల్లడించారు. మైన్మార్ జుంటా ప్రభుత్వ హయాంలో అక్కడ తెగలమధ్య జరుగుతున్న ఘర్షణలనుంచి తప్పించుకునేందుకు వందల సంఖ్యలో సైనికులు భారత్‌లోకి వచ్చేస్తున్నారని, దీనివల్ల వలసల సమస్య ఎదురవుతోందని, పౌరసత్వ సమస్యలు కూడా పెరుగుతున్నాయని అమిత్‌షా అన్నారు. బంగ్లాదేశ్‌తో భారత్‌కు ఉన్న సరిహద్దులో కంచె నిర్మించిన తరహాలోనే మైన్మార్ సరిహద్దుకు కూడా కంచె నిర్మాణం చేయనున్నట్లు తెలిపారు.



సుమారు 600కిపైగా మైన్మార్ సైనికులు గడచిన మూడేళ్లుగా భారత్‌లోకి వచ్చారని, మిజోరమ్‌లోని లాంగ్ట్లాయ్ జిల్లాలో వారంతా ఆశ్రయం పొందుతున్నారని ఆయన అన్నారు. మైన్మార్‌లో వారి సైనిక స్థావరాన్ని అరకాన్ ఆర్మీ మిలిటెంట్లు స్వాధీనంచేసుకోవడంతో సాయుధ తిరుగుబాటుకు జడిని సైనికకులు అక్కడినుంచి పరారయి భారత్‌లోకి వచ్చేస్తున్నట్లు తెలిపారు. పశ్చిమ మైన్మార్‌ప్రాంతంలోని రాఖైన్‌నుంచి ఎక్కువ మంది సైనికులు తరలివస్తున్నారన్నారు. వీటిని అరికట్టేందుకు సరిహద్దు వెంబడి పూర్తిగా కంచెను నిర్మించనున్నట్లు చెప్పిన కేంద్ర హోం మంత్రి దీనితో స్వేచ్ఛగా భారత్‌లో ప్రవేశించడాన్ని కట్టడిచేయగలు గుతామన్నారు.1970 నుంచి ఈప్రాంతంలో స్వేచ్ఛగా వలసవచ్చే ప్రాంతంగా మారుతోం దన్నారు. భారత్ మైన్మార్ సరిహద్దుల్లోని కుటుంబాల్లో అటునుంచి ఇటు ఇటునుంచి అటుస ంబంధాలు కలిగి ఉన్నవారేనన్నారు. అలాగే మిజోరామ్‌ప్రభుత్వం కూడా ఇతర దేశాలనుంచి వస్తున్న సైనికులను వారి స్వదేశానికి పంపించేందుకు సత్వర ఏర్పాట్లుచేయాలని ఒత్తిడి తెస్తున్నదని, వాస్తవ పరిస్థితుల దృష్ట్యా అందుకు తగిన చర్యలు తీసుకుంటామన్నారు. 2021లో తిరుగుబాటుతో మైన్మార్ సైనిక జనరల్స్ విషమ పరీక్షను ఎదుర్కొంటున్నారు. గత ఏడాదిఅక్టోబరునుంచి మైనార్టీ తెగకు చెందిన సాయుధ తిరుగుబాటు మిలిటెంట్లు సైనిక చర్యను ఎదుర్కొంటుండటంతో కొన్ని పట్టణాలు, మిలిటరీ స్థావరాలు కూడా వారిపరం అయ్యాయి. దీనితో సైనికులు విధిలేనిపరిస్థితుల్లో అక్కడినుంచి సరిహద్దుదేశాల్లోని సురక్షిత స్థావరాలకు చేరుకుంటున్నారు.

## జార్ఖండ్ సిఎం నివాసంలోనే ఇడి విచారణ షురూ

### ఏక్షణంలోనైనా అరెస్టు చేసే అవకాశం

**రాంచి, జనవరి 20:** మనీలాండరింగ్ అభియోగాలపై ఏడుసార్లు సమన్లు జారీచేసినా హాజరుకాని జార్ఖండ్ సీఎం హేమంత్‌సోరెన్‌ను ఈడీ అధికారులు రాంచిలోని ఆయన అధికారిక నివాసంలోని సంబంధించి అందిన అనుచిత లబ్ధిని ఇతర మార్గాల్లోమళ్లించారన్న అభియోగాలు హేమంత్ సోరెన్‌పై నమోదయ్యాయి. 48 ఏళ్ల సోరెన్ జార్ఖండ్ ముక్తిమోర్చాకు ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు.ఏడుసార్లు ఈడీ సమన్లను పట్టించుకోని జార్ఖండ్ సీఎం ఎనిమిదవ సారి జారీచేసిన సమన్లకు స్పందించి ఆయన నివాసంలో విచారించవచ్చని తెలిపారు. దీనితో శనివారం మధ్యాహ్నంనుంచి ఈడీ అధికారులు సోరెన్‌ను ఆయన నివాసంలోనే విచారణచేస్తున్నారు. ఎలాంటి అనుచిత సంఘటనలు చోటుచేసుకోకుండా ఈడీ అధికారులకురక్షణగా సిఐఎస్ఎఫ్ బందోబస్తు ఏర్పాటుచేసారు. అలాగే ఎక్కువ రిజొల్యూషన్ కలిగిన బాడీ కెమేరాలు కూడా రప్పించారు. సోరెన్ నివాసం చుట్టూ జరిగే సంఘటనలను పట్టుకునేందుకు ఈకెమేరాలతో ఉన్న సిబ్బందిప నిచేస్తారు. అలాగేజెఎంఎం పార్టీకూడా తమ ఎమ్మెల్యేలతోకలిసి సిఎం నివాసంలోనేసమావేశం ఏర్పాటు చేసారు. ఈడీ సోరెన్‌జీని విచారిస్తోందని, మేం కూడా మా సమావేశం నిర్వహించుకున్నామని, భవిష్యత్తు కార్యాచరణపైచర్చలుజరిపామని ప్రశ్నలు తర్వాత చరణయలపైనే ఫోకస్ పెట్టినట్లు జెఎంఎం ప్రధాన కారనయదర్శి సుప్రియో భట్టాచార్య తెలిపారు. జాంతారా ఎమ్మెల్యే ఇర్ఫాన్ అన్సారి మాట్లాడుతూ ముఖ్యమంత్రి పార్టీ కార్యకర్తలనుసంయమనంతో ఉండాలని



చెప్పారన్నారు. తనను చూడగానే ఉద్వేగానికి లోనయ్యారని, పార్టీకేడర్ మొత్తం ఓర్పుతో ఉండాలనిచెప్పారన్నారు. ఈడీకి సమన్లుజారీ, విచారణ అంశాలకు సంబంధించి గిరిజనులు నిరసనప్రదర్శనలు నిర్వహించడంపై భట్టాచార్య మాట్లాడుతూ అప్పటికప్పుడు జరిగిన సంఘటన అనిఅన్నారు. పార్టీపరంగా ఎలాంటి పిలుపు ఇవ్వలేదన్నారు. సీఎం నివాసానికి వంద మీటర్ల దూరంలో విల్లు, బాణాలతో అనేకమంది పార్టీకార్యకర్తలు కనిపించారు. జార్ఖండ్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజేశ్ ఠాకూర్ మాట్లాడుతూ పార్టీ ఎమ్మెల్యేలు కూడా సోరెన్‌కు మద్దతుగా నిలిచారన్నారు. జార్ఖండ్ అడ్వకేట్ జనరల్ రాజీవ్‌రంజన్ డిజిపి అజయ్‌కుమార్‌సింగ్, డిప్యూటి కమిషనర్ రాహుల్ కుమార్ సిన్హా, ఎస్ఎస్‌పి చందన్‌కుమార్ సిన్హాలు కూడా సోరెన్ నివాసంలోనే ఉన్నారు. జార్ఖండ్‌లోని భూమాఫియాకు అక్రమంగా చట్టవిరుద్ధంగా భూమి బదలాయింపు జరిగిందని ఈడీ దర్యాప్తు చేస్తోంది. ఈకేసులో ఇప్పటివరకూ 14 మందిని అరెస్టుచేసారు. 2011 బ్యాచ్‌ఐఎఎస్ అధికారి ఛావిరంజన్ కూడా వీరిలో ఉన్నారు. ఆసమయంలో సాంఘిక సంక్షేమశాఖ డిప్యూటి కమిషనర్‌గా వ్యవహరించారు. జార్ఖండ్ హైకోర్టు, ఢిల్లీ సుప్రీంకోర్టుల్లో హేమంత్‌సోరెన్ పిటిషన్‌దాఖలు చేసారు. ఈడీ చర్యల నుంచి తనకు రక్షణ కల్పించాలన్నారు. అయితేరెండు కోర్టులుకూడా వీటిని డిస్మిస్ చేసాయి. జార్ఖండ్ గవర్నర్ సిపి రాధాకృష్ణన్ ఈవారంలోనే మాట్లాడుతూ ఈడీ తన డ్యూటీ చేస్తోందని, సోరెన్ ఇందుకు సరైన సమాధానాలు ఇస్తే సరిపోతుందన్నారు. 81మంది సభ్యులున్న జార్ఖండ్ అసెంబ్లీలో అధికార సంకీర్ణనికి 47 స్థానాలున్నాయి. 29 మంది ఎమ్మెల్యేలు జెఎంఎం, 17మంది కాంగ్రెస్, ఆర్జేడి, సిపిఎంఎల్‌నుంచి ఒక్కొక్కరు చొప్పున ఎమ్మెల్యేలు కూటమి ప్రభుత్వంలో ఉన్నారు.

## ముంబయి ఎయిర్‌పోర్టులో 6.2 కోట్ల విలువైన డ్రగ్స్ స్వాధీనం

**ముంబయి, జనవరి 20:** ముంబయి ఎయిర్ పోర్టులో పెద్ద ఎత్తున డిఆర్‌ఐ అధికారులు నిర్వహించినసోదాల్లో డ్రగ్స్ పట్టుబడ్డాయి. 628 గ్రాముల కొకైన్‌ను గుర్తించిన అధికారులు మార్కెట్లో వీటి విలువలు 6.2 కోట్లుగా ఉంటుందని వెల్లడించారు. వెనిజులా నుంచి ఛత్రపతి శివాజీ మహరాజ్ ఇంటర్నేషనల్ విమానాశ్రయంలో దిగిన ప్రయాణీకుడిని సోదాచేయడంతో ఇదంతా పట్టుబడింది. ఇదొక ఇంటర్నేషనల్ మాఫియా సిండికేట్ అని తదుపరి భాగస్వాములుకోసం దర్యాప్తును కొనసాగిస్తున్నట్లు తెలిపారు. భారత్‌కు విదేశాలనుంచి అక్రమంగా డ్రగ్స్‌ను సరఫరా చేయడంపై డిఆర్‌ఐ అధికారులు ఇటీవలి కాలంలో పెద్ద ఎత్తున నిఘా పెంచారు. అన్ని ఎయిర్ పోర్టుల్లోను సోదాలు పెంచడంతో స్మగ్లర్లు పట్టుబడుతున్నారు. విశ్వసనీయ సమాచారం అందుకోవడంతో వెనిజులా ప్రయాణీకుడిని తనిఖీచేసిన డిఆర్‌ఐ అధికారులకు ఆతడు డ్రగ్స్ రవాణా చేస్తున్నట్లు తెలిసింది. మొత్తం 57 గుళికల రూపంలో 628 గ్రాముల కొకైన్ ఆతనివద్ద లభించింది. వీటివిలువ మార్కెట్లో 6.2 కోట్ల వరకూ ఉంటుందని తేలింది. నార్కొటిక్స్ డ్రగ్స్ అండ్ సైకోట్రోఫిక్ సబ్‌స్టాన్సస్ యాక్ట్ ఎన్‌డిపిఎస్ చట్టం పరిధిలోకేసు నమోదు చేసి అరెస్టుచేసారు. ప్రస్తుతం జ్యుడిషియల్ కస్టడీలో ఉన్నట్లు అధికారులు తెలిపారు.

# అయోధ్యలో విఐపి ఉచిత ప్రసాదం అంటూ ఆన్‌లైన్ మోసాలు!



**లక్నో, జనవరి 20:** జనవరి 22 సోమవారం అయోధ్య రామ మందిరాన్ని అట్టహాసంగా ప్రారంభించనున్నారు. ఇందుకు సంబంధించి ఆలయ అధికారులు, ఉత్తరప్రదేశ్ ప్రభుత్వ సిబ్బంది అన్ని ఏరాట్లు దాదాపు పూర్తి చేశారు. అయితే రామాలయం ప్రారంభోత్సవానికి ముందు, సోషల్ మీడియాలో వివిధ రకాల ఆన్‌లైన్ మోసాల గురించి కొన్ని వార్తలు బయటకొచ్చాయి. ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్స్‌లలో ప్రసాదం, విఐపి ఎంట్రీ పేరుతో సైబర్ నేరగాళ్లు చాలామంది ప్రజలను మోసం చేయడం ప్రారంభించారు. ఇలాంటి మోసాల పట్ల చాలా జాగ్రత్తగా ఉండాలని సైబర్ నిపుణులు సూచిస్తున్నారు. అయోధ్య రామ మందిరంలో విఐపి పాస్ జారీ చేస్తున్నట్లు, ఇటీవల వాట్సాప్‌లో మెసేజ్ చక్కర్లు కొడుతున్నాయి. రామ మందిర్ అభియాన్ పేరుతో ఉన్న ఎపికె ఫైల్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని యూజర్లను కోరుతున్నారు. అయితే ఇదంతా అవాస్తవమని పొరపాటున కూడా ఆ లింకుపై క్లిక్ చేయకూడదని దాన్ని ఎవరూ డౌన్‌లోడ్ చేసుకోవద్దని సైబర్ నిపుణులు వెల్లడించారు. ఎందుకంటే ప్రభుత్వం రామ మందిరానికి సంబంధించి ఇప్పటి వరకు ఎలాంటి యాప్‌ను రూపొందించలేదు. కాబట్టి విఐపి ఎంట్రీ పాస్ గురించి వస్తున్న మెసేజ్‌ల గురించి జాగ్రత్తగా ఉండాలని అధికారులు కోరారు. ఒకవేళ మీరు ఈ యాప్‌ను ఫోన్లో డౌన్‌లోడ్ చేస్తే మీ వ్యక్తిగత డేటా చోరీకి గురయ్యే అవకాశం ఉంది. సోషల్ మీడియాలో రామ మందిరం పేరిట అనేక నకిలీ పేజీలు క్రియేట్ అయ్యాయని విశ్వ హిందూ పరిషత్ అధికార ప్రతినిధి వినోద్ బన్సాల్ తెలిపారు. అక్కడ రామ మందిర నిర్మాణానికి సంబంధించి యూజర్లనుంచి విరాళాలు తీసుకుం టున్నారు. ఇలాంటి ఫేక్ సోషల్ మీడియా పేజీల పట్ల జాగ్రత్తగా ఉండాలని ఆయన సూచించారు. రామ మందిరం ప్రసాదం ఉచితంగా లభిస్తుందా? అంటే అవుననే సమాధానం వినిపించడం గమనార్హం. ఇందుకు సంబంధించి తాజాగా ఓ వెబ్‌సైట్ అలాంటి క్లెయిమ్ చేసింది. డెలివరీ ఫీజుగా 50రూపాయలు వసూలు చేస్తున్నారు.అయితే మీడియా నివేదికల ప్రకారం, వెబ్‌సైట్‌ప్రభుత్వానికి లేదా ఆలయ అధికారులకు సంబంధించింది కాదు. కాబట్టి ఏదైనా వెబ్‌సైట్లో డబ్బు లేదా వ్యక్తిగత సమాచారం ఇచ్చే ముందు అన్నింటినీ ఒకటికి రెండుసార్లు చెక్ చేసుకోవాలి. వివిధ ఈ కామర్స్ వెబ్‌సైట్స్ రామ మందిరం ప్రసాదం పేరుతో ప్రసాదం ప్యాకెట్లను విక్రయించడం ప్రారంభించాయి. ఆలయ ప్రారంభోత్సవానికి ముందే డబ్బులు కాజేసేందుకు మోసగాళ్ల కుట్రలు పన్నుతున్నారు. అయితే జనవరి 22వ తేదీ తర్వాతే అయోధ్యలో రామ మందిరం ప్రారంభోత్సవం తర్వాతే ప్రసాదం అందుబాటులో ఉంటుందని చెబుతున్నారు. ఫేస్‌బుక్, వాట్సాప్‌లో రామ మందిరం కోసం విరాళాలు పంపమని అభ్యర్థనలు, క్యూఆర్ కోడ్ వస్తుంటే వాటిని అసలు నమ్మకండి. ఇవి పూర్తిగా అవాస్తవం. రామ మందిరం పేరిట ఈ రకమైన నకిలీ క్యూఆర్ కోడ్ మళ్లీ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్స్‌లో వ్యాపించింది. జనవరి 22వ తేదీ సోమవారం రామ మందిరాన్ని ప్రారంభించనున్నారు. ఆ తర్వాతే సాధారణ భక్తులకు, ప్రజలకు ఆలయంలో దర్శనానికి అనుమతి లభిస్తుంది. అందుకోసం ప్రభుత్వం, ఆలయ అధికారులు ఏర్పాటు చేశారు. ఆలయం ప్రారంభమయ్యేంతవరకు ఎలాంటి ఆన్‌లైన్ మోసాలకు గురికాకుండా జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచించారు.

# అయోధ్య రాముడి వైరల్ ఫొటోలు నిజం కాదా?

## ప్రధాన అర్చకుడి సంచలన వ్యాఖ్యలు!

**అయోధ్య, జనవరి 20:** అయోధ్యలో రామ మందిర ప్రారంభోత్సవానికి మరో 24 గంటలు మాత్రమే మిగిలి ఉంది. రామాలయంలో రామ్ లల్లా విగ్రహాలు ప్రాణప్రతిష్ఠ కోసం ఎదురు చూస్తున్నాయి. ఈ మహాఘట్టాన్ని తిలకించేందుకు దేశంలో కోట్లాది మంది ప్రజలు ఎదురు చూస్తున్నారు. అదే సమయంలో అయోధ్యలో ప్రతిష్ఠించే రాముడి విగ్రహం ఇదేనంటూ కొన్ని ఫొటోలు వైరల్ అయ్యాయి. దేశవ్యాప్తంగా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఈ ఫొటోల్ని చూసి భక్తులు కూడా తరిస్తున్నారు. ఈ సమయంలో అయోధ్య ట్రస్టు ప్రధాన అర్చకుడు బాంబు పేల్చారు. అయోధ్యలో రాముడి విగ్రహం పేరుతో వైరల్ అవుతున్న ఫొటోలు నిజం కాదంటూ శ్రీ రామజన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ ప్రధాన అర్చకుడు ఆచార్య సత్యేంద్ర దాస్ వెల్లడించారు. ప్రాణ ప్రతిష్ఠ పూర్తికాకముందే రాముడి విగ్రహం కళ్లు బయటపడలేవన్నారు. రాముడి కళ్లు కనిపించే విగ్రహం అసలు విగ్రహం కాదన్నారు. కళ్లు కనిపిస్తే ఆ కళ్లు ఎవరు బయటపెట్టారనే దానిపై విచారణ జరగాలన్నారు. అసలు ఈ విగ్రహం ఫొటోలు ఎలా వైరల్ అవుతున్నాయని దాస్ ప్రశ్నించారు. ఇవి సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లలో ఈ ఫొటోలు వైరల్ అవుతుండడంతో పలువురు వివిపిలు కూడా వీటిని షేర్ చేశారు. అయితే విశ్వహిందూ పరిషత్‌తో పాటు అయోధ్య ఆలయ ట్రస్ట్ ఆఫీస్ బేరర్లు కూడా ఈ చిత్రాల లీక్‌ను ఖండించారు. ఇలా లీక్ అయిన ఓ ఫొటోలో కర్ణాటక నుంచి తెచ్చిన నల్లరాతితో చెక్కిన విగ్రహం కళ్లు



కప్పబడి ఉంది. మరోక దానిలో విగ్రహం ముఖం కప్పబడి ఉంది. దీంతో భక్తుల్లో గందరగోళం నెలకొంది. అయితే విగ్రహాన్ని ఆలయంలో వైరల్ అవుతుండడంతో పలువురు వివిపిలు కూడా వీటిని షేర్ చేశారు. అయితే విశ్వహిందూ పరిషత్‌తో పాటు అయోధ్య ఆలయ ట్రస్ట్ ఆఫీస్ బేరర్లు కూడా ఈ చిత్రాల లీక్‌ను ఖండించారు. ఇలా లీక్ అయిన ఓ ఫొటోలో కర్ణాటక నుంచి తెచ్చిన నల్లరాతితో చెక్కిన విగ్రహం కళ్లు కప్పబడి ఉంది. మరొకదానిలో విగ్రహం ముఖం కప్పబడి ఉంది. దీంతో భక్తుల్లో గందరగోళం నెలకొంది. అయితే విగ్రహాన్ని ఆలయంలో ఉంచడానికి కొన్ని రోజుల ముందు తీసిన చిత్రాలు ఇప్పుడు ప్రచారంలో ఉన్నాయని విహెచ్‌పి అధికారులు చెబుతున్నారు. పూర్తి విగ్రహం తొలి చిత్రాలు జనవరి 22న మాత్రమే అందుబాటులో ఉంటాయన్నారు.

పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

# భక్తులతో కిక్కిరిసిన పారిజాతగిరి



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం గోకుల తిరుమల పారిజాతగిరి శ్రీవేంకటేశ్వరస్వామి వారి దేవస్థానం శనివారం భక్తులతో కిక్కిరిసింది. పండుగ సెలవులు కావడంతో పెద్ద సంఖ్యలో విద్యార్థులు, భక్తులు తరలివచ్చారు. ఉదయం స్వామివారికి సుప్రభాత సేవ, ఆరాధన, బాలభోగ నివేదన, తోమాల సేవ, తీర్థప్రసాద గోష్ఠి ఇత్యాధి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే, అష్టోత్తర పూజలను ఆలయ అర్చకులు జరిపారు. పలువురు భక్తులు మొక్కబడులు చెల్లించుకుని భక్తిశ్రద్ధలను చాటుకున్నారు. కాగా, నులకాని పద్మావతి, వారి కుమారుడు సాయికుమార్, గవర వీరరాఘవులు – వెంకటపద్మావతి దంపతులు ప్రసాద వినియోగం చేశారు. అనంతరం వారిని వేద పండితులు సన్మానించారు. ఆలయ అభివృద్ధి కమిటి సభ్యులు రెడ్డి రంగప్రసాద్, కంది బాలకృష్ణారెడ్డి, వాసవి సాయి నగేష్ పాల్గొన్నారని ఆలయ కార్యనిర్వహణాధికారి మానికల రాంబాబు తెలిపారు.

# సబ్ జైలును సందర్శించిన మేజిస్ట్రేట్



నర్సాపురం. ప్రభాతవార్త : నరసాపురం మండల న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో నరసాపురం 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కె . శ్రీనివాస్ శనివారం ఉదయం స్థానిక సబ్ జైలును సందర్శించి ముద్దాయిల కేసు వివరాలను అడిగి తెలుసుకున్నారు. న్యాయవాదిని ఏర్పాటు చేసుకునే ఆర్థిక స్తోమత లేని వారికి సంస్థ తరఫున ఉచితంగా న్యాయవాదిని ఏర్పాటు చేస్తామని చెప్పారు. ముద్దాయిలకు అందుతున్న భోజన సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. వంట గదిని, భోజనాన్ని, జైలు పరిసరాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తితో పాటు ఉచిత న్యాయవాది కె . శిరీష, జైలు సూపరింటెండెంట్ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# ఆక్వా రైతుల టూ కే ర్యాలీ





పాలకొల్లు ప్రభాతవార్త : జై భారత్ ఆక్వా రైతు సంఘం ఆధ్వర్యంలో శనివారం ఆక్వా రైతులు ర్యాలీ నిర్వహించారు. ఆక్వారైతుల సమస్యలను ప్రకార్డుల ద్వారా ప్రదర్శించారు. విద్యుత్ సమస్యల తీవ్రంగా ఉన్నాయని ఫీడ్ ధరలపై నియంత్రణ లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు ముఖ్యమంత్రి జగన్ వల్లే ఆక్వా పరిశ్రమ సర్వనాశనం అయిందన్నారు. యూనిట్ రూపాయిన్నరకే విద్యుత్ సరఫరా చేయాలని రైతులను ఆదుకోవాలని కోరారు.

# పాత కక్షలతో తండ్రి కుమారుని పై దాడి

అత్తిలి – జనవరి 20( ప్రభాత వార్త ) పాత కక్ష తో అత్తిలి మార్కెట్ వద్ద నివసిస్తున్న తండ్రి ములగాల రామారావు , కుమారుడు రత్నారావు పై కత్తి తో దాడి చేసి గాయపరచిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు అత్తిలి ఎస్ ఐ . వి . రాంబాబు తెలిపారు . ఆయన తెలిపిన వివరాల ప్రకారం అత్తిలి కి చెందిన ములగాల రత్నారావు భీమవరం సోనోవిజన్ లో పనిచేసేవాడు . ఫర్నిచర్ ఇప్పిస్తానని నమ్మబలికి పలువురి వద్ద ఆధార్ కార్డులు తీసుకుని వస్తువులను పొంది వారికి ఇవ్వకుండా అమ్ముకున్నాడు . దీనితో ఆధార్ కార్డులు ఇచ్చిన వారికి ఈ ఎం ఐ లు కట్టాలంటూ నోటీసులు రావటంతో వారు రత్నారావు ను నిలదీశారు. దీనిపై భీమవరం పోలీసులకు ఫిర్యాదు అందటంతోవివాదం కొనసాగుతోంది . దీనిపై కక్ష పెంచుకున్న మంచిలి కి చెందిన గోడి విష్ణు శుక్రవారం రాత్రి రత్నారావు ఇంటోకి వచ్చి మద్యం సేవించిన అనంతరం కత్తితో రత్నారావు ను ఛాతిపైన , మోకాళ్ళ పైన పొడిచాడు . కుమారుని కేకలు విన్న తండ్రి రామారావు రావటంతో అతని వీపుపైన పొడిచాడు . రామారావు భార్య రాధారాణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి తండ్రి , కుమారులను రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

# ఎస్ హెచ్ జి గ్రూపులతో ఎంఎస్ఎంఇ యూనిట్ల స్థాపనను ప్రోత్సహించాలి : కలెక్టర్



ప్రభాతవార్త–ఏలూరు : స్వయం సహాయక సంఘాల్లో వున్న గ్రూపులతో చిన్న మధ్యతరహా పరిశ్రమల స్థాపనకు ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో శనివారం మెప్మాకు సంబంధించిన స్లమ్ లెవెల్ ఫెడరేషన్, టిఎల్ఎఫ్ సభ్యులతో నిర్వహించిన సమావేశంలో సంఘ సభ్యులతో యూనిట్ల స్థాపన, తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏలూరు నగరంలో ఉన్న రెండు టిఎల్ఎఫ్ గ్రూపులు ఒకోక్క గ్రూపు కనీసం 5 చొప్పున ఉపాధి యూనిట్లు స్థాపించేందుకు కార్యాచరణ రూపొందించుకోవాలన్నారు. నాలుగు నెలలు కాలంలో ఆయా యూనిట్లను స్థాపనకు అవసరమైన ప్రణాళికను సిద్ధం చేసుకొని తొలుత ఒక నెలలోపు యూనిట్ల స్థాపనకు అవసరమైన స్థల సేకరణ, మరో మూడు నెలల్లో యూనిట్లు గ్రౌండింగ్ చేయాలన్నారు. అదే విధంగా టిఎల్ఎఫ్, ఎస్ ఎల్ ఎఫ్ సభ్యులకు ఆదాయం వచ్చే ఉపాధి యూనిట్లపై శిక్షణ అవగాహనను జిల్లా పరిశ్రమల కేంద్రం ద్వారా నిర్వహించాలన్నారు. అవగాహన కార్యక్రమంలో ఆయా పరిశ్రమల జాబితా, వాటి ప్రభుత్వం నుండి అందే రాయితీల వివరాలు, యంత్రపరికరాల లభ్యత, ముడిసరుకు లభ్యత, తదితర అంశాలను తెలియజేయాలన్నారు. జిల్లాలో మెప్మాద్వారా సుమారు రూ.225 కోట్లు రుణాలు అందించడం జరిగిందని, అయితే ఆ సొమ్ము వివిధ ఉపాధి యూనిట్ల నెలకొల్పే విషయంపై శ్రద్ధపెడితే మరింత ఆర్థిక పురోగతి సాధించవచ్చన్నారు. వ్యక్తిగత యూనిట్ల స్థాపన కన్నా గ్రూపు యూనిట్ల ఏర్పాటు మూలంగా బహుళ ప్రయోజనాలను పొందవచ్చన్నారు. అదే విధంగా జిల్లా కేంద్రం ఏలూరులో మహిళా మార్టు ఏర్పాటుకు తగిన ప్రతిపాధనలతో వస్తే అందుకు అవసరమైన పూర్తి సహకారాన్ని అందిస్తామని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వం ద్వారా కల్పించబడుతున్న వివిధ పథకాలపై సభ్యుల్లో పూర్తి అవగాహన కల్పించాలన్నారు. తద్వారా వాటిని తెలియనివారికి కూడా చెప్పి వారుకూడా సద్వినియోగం చేసుకునేందుకు అవకాశం కలుగుతుందన్నారు. అనంతరం ఇటీవల సామాజిక సమత సంకల్పం కార్యక్రమంలో బాగంగా వివిధ పోటీల్లో గెలుపొందిన విజేతలకు కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ సర్టిఫికెట్లను బహూకరించారు. సమావేశంలో మెప్మా పిడి బి. ఇమ్మానియేల్, జిల్లా పరిశ్రమల కేంద్రం ఎడి సుమధురవాణి, నగరపాలక సంస్థ కమీషనరు ఎస్.వెంకటకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



ఆడుదాం ఆంధ్రా మండలస్థాయి క్రీడా పోటీలను నరసాపురం అర్బన్ నందు విజయవంతంగా పూర్తి చేసుకుని క్రీడాకారులను నియోజకవర్గ స్థాయికి ప్రమోట్ చేసి క్రీడాకారులకు ఆడుదాం ఆంధ్రా కిట్స్ ను నరసాపురం మున్సిపల్ చైర్ పర్సన్ బర్రి శ్రీ వెంకట రమణ జయరాజు . వైస్ చైర్ పర్సన్ కామన నాగిని ,కమీషనర్ డా కోడూరు వెంకటేశ్వరరావు మీదుగా అందచేసినారు ఈ కార్యక్రమంలో. గోటేటి అరుణకుమారి ఆర్ ఐ నానాజీ వ్యాయమ ఉపాధ్యాయులు ,సచివాలయ సిబ్బంది క్రీడాకారులు, క్రీడాఅభిమానులు పాల్గొన్నారు ప్రభాతవార్త నరసాపురం

# జాతీయ కబడ్డీ కోలాహలం

- అంతర్రాష్ట్ర టీంలు 12 మధ్య హొరాహొరీ పోరు
- హర్యానా కేరళా కలకత్తా టీంలు రాక
- ఆదివారం ఫైనల్స్
- అర్ధరాత్రి వరకు గ్యాలరీలు కిట కిట





ప్రభాతవార్త... నరసాపురం : సంక్రాంతి అంటేనే నరసాపురంలో కోలాహలం వేరు. వేల మైళ్ళ దూరం నుండి ఇక్కడికి రావడానికి ఒక్క కోడిపందాలే కారణం కాదు. దశాబ్దాలుగా జరుగుతున్న వనువులమ్మ తిరునాళ్లు గోగులమ్మ తల్లి కబడ్డీ పోటీలు. మూడు దశాబ్దాలుగా కబడ్డీ పోటీలను రుస్తుంబాధలో నిర్వహిస్తారు.ఏటా జరిగే కబడ్డీ పోటీలు ఈ సంక్రాంతికి మూడు రోజులు ఆలస్యంగా మొదలయ్యాయి. అందరూ ఈ ఏడాది కబడ్డీ లేనట్టే అని పెదవి విరిచారు. పట్టుదలకు ముందు వరసలో ఉండే కొత్తపల్లి సోదరులు ఈ పరిస్థితిని అవగతం చేసుకొని చెక్ పెడదామనుకున్న వ్యక్తికి వారే చెక్ పెట్టారు. కబడ్డీ పోటీలు 17వ తేదీన మొదలయ్యాయి. ఆంధ్ర కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్యదర్శి పద్మజా బాల ముందుకు వచ్చి సహకరించడంతో ఉమెన్ టీములు ఆరు మెన్ టీంలో ఆరు జాతీయస్థాయిలో ఆడే క్రీడాకారులు విచ్చేశారు. ఏపీ తెలంగాణ హర్యానా వెస్ట్ బెంగాల్ రాజస్థాన్ భువనేశ్వర్ కేరళ కలకత్తా టీములు రావడంతో కబడ్డీ కోలాహలం మొదలైంది. దీంతో కబడ్డీ ప్రేమికులకు కూడా ఉత్సాహం దూసుకు వచ్చింది. మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు కన్వీనర్ మాజీ ఎమ్మెల్యే కొత్తపల్లి జానకిరామ్ పోటీలను నిర్వహించడంలో ఎప్పుడూ ఎంతో ప్రోత్సాహాన్ని క్రీడాకారులకు నూతన ఉత్సాహాన్ని అందిస్తున్నారు. శనివారం రాత్రి కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి పద్మజా బాల చీఫ్ అడ్వైజర్ ఏపీ కృష్ణారావు విచ్చేశారు. మెన్ టీంలో తెలంగాణ హర్యానా జట్ల మధ్య ఉమెన్ టీంలో ఏపీ కోల్కతా మధ్య పో రు హొరాహొరీగా జోరుగా సాగింది. స్థానిక ప్రముఖులు నర్సాపురం మొగల్తూరు మండలాల ప్రముఖులు విచ్చేసి క్రీడలను తొలగించారు. ఆదివారం రాత్రి ఫైనల్స్ జరుగుతాయని రోజంతా పోటీలు నిర్వహిస్తామని రిఫరెన్స్ బోర్డ్ చైర్మన్ పి కృష్ణమూర్తి తెలిపారు. ప్రైజ్ మనీ ఐదు లక్షల గా ప్రకటించారు. బహుమతులను జిల్లా కలెక్టర్ ప్రశాంతి జిల్లా ఎస్పీ రవి ప్రకాష్ అందించేందుకు ఆహ్వానించామని కన్వీనర్ జానకిరామ్ తెలిపారు. ఆదివారం రాత్రి 9 గంటల ప్రాంతంలో బహుమతి ప్రధానం జరుగుతుందన్నారు. క్రీడలను తిలకించేందుకు ప్రేక్షకులు రాత్రి 7:00 దాటిన తర్వాత విపరీతంగా వస్తున్నారని వారిని అభినందించారు. 14వ తేదీ నుండి ప్రారంభించ లేకపోవడం పట్ల ఆయన విచారం వ్యక్తం చేస్తూ వచ్చే సంవత్సరం ఈ ఇబ్బంది ఉండదు అన్నారు. కబడ్డీ పోటీలు పశ్చిమ జిల్లాలో ఎంతో పేరు పడ్డాయని చాలామంది ఫోన్ చేసి మొదటి రోజున జరగకపోవడం పట్ల విచారం వ్యక్తం చేయటం కబడ్డీ పట్ల వారికి గల అభిమానాన్ని చాటి చెప్పిందన్నారు.







# ప్రకృతి వ్యవసాయం స్ఫూర్తిదాయకం

## - బంగ్లాదేశ్ బృందం ప్రశంస - ఏలూరు జిల్లాలో రెండో రోజు పర్యటన



చాట్రాయి, జనవరి 20, ప్రభాతవార్త : ఆంధ్ర రాష్ట్రంలో రైతు సాధికార సంస్థ ద్వారా అమలు చేస్తున్నాం ప్రకృతి వ్యవసాయ కార్యక్రమాల వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని ఆరోగ్య పరిరక్షణ పౌష్టికాహారం ఆహార భద్రత మహిళా మరియు రైతు సాధికార చర్యలు ప్రపంచానికే ఆదర్శంగా నిలుస్తాయని బంగ్లాదేశ్ ప్రతినిధి బృందం అభిప్రాయ పడింది. ప్రకృతి వ్యవసాయ కార్యక్రమాలు అమలులో ప్రధాన పాత్రను పోషిస్తున్న మహిళా సంఘాల ప్రతినిధుల భవిష్యత్తు ప్రణాళిక కూడా అద్భుతమని కొనియాడారు బంగ్లాదేశ్ ప్రీతి నీతి బృందం రాష్ట్రంలో తలపెట్టిన నాలుగురోజులు పర్యటనలో భాగంగా రెండవ రోజు చాట్రాయి మండలంలోని జనార్ధనవరం గ్రామంలో శనివారం బృందం పర్యటించింది. పర్యటనలో భాగంగా జనార్ధన వరం గ్రామంలో పర్యటించిన బృందం సభ్యులు రైతు సాధికారిక సంస్థ చేపట్టిన హెల్త్ అండ్ న్యూట్రిషన్ కార్యక్రమాలు పరిశీలించి అభినందించారు. ఆకుకూరలు, కాయకూరలు పండ్లు ఇంటి అవసరాలకు వాడుకోవటంతో పాటు పెరటిలో పంటలు వేసుకోవడం మంచి ఉపయోగకరమని చెప్పారు. రసాయనక ఎరువులు వాడకుండా పంటలు పండించడం వాటిని ఉపయోగించుకోవడం వల్ల ఆరోగ్యం క్షేమంగా ఉంటుందనిచెప్పారు. చిరుధాన్యాలు పోషక విలువలుకలిగిన దినుసులతో తయారుచేసిన పిండి పదార్థాలు ఎక్కువగా ఉండటం వలన ఎంతో ఉపయోగకరమని చెప్పారు. మహిళా ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి ప్రకృతి వ్యవసాయం రైతులు గర్భిణీ స్త్రీలు కౌమార బాలికలు రైతు సాధికార సంస్థ ఆరోగ్య సిబ్బందితోమాట్లాడారు.పకృతి వ్యవసాయం ద్వారా పండించిన ఉత్పత్తులను తీసుకున్న వారి ఆరోగ్యం బాగుంటుందని ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు ఈ ఆహారం తీసుకుంటే ఆరోగ్యమంతమైన సంతానం కలిగే అవకాశాలు ఉన్నాయని చెప్పారు. ప్రజల్లో ఆరోగ్య పరిరక్షణకు రైతుల ఆదాయం మెరుగుపరచడానికి నేల సంరక్షణకు రైతు సాధికార సంస్థ చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి శివశంకర్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ విధానంలో పండించిన పంటలకు విపత్తులను ఎదుర్కొనే శక్తి కూడా ఉంటుందని చెప్పారు. ఇటీవల మిషాంగ్ తుఫాను వల్ల రసాయన ఎరువులు వేసిన చాలా పంటలు దెబ్బతిన్నప్పటికీ ప్రకృతి వ్యవసాయ పంటలు మాత్రం పెద్దగా దెబ్బతినలేదని చెప్పారు. విపత్తులను తట్టుకునే శక్తి కూడా ప్రకృతి వ్యవసాయ విధానానికి ఉందని ఆయన స్పష్టం చేశారు. ప్రకృతి వ్యవసాయం తో పండిన పంటలను కొనుగోలు చేసేందుకు ప్రజలు కూడా ముందుకు వస్తున్నారని చెప్పారు. మహిళా భాగస్వామ్యం గణనీయంగా పెరగటం వల్ల దేశియ ఆవుల ప్రాధాన్యత కూడా పెరిగింది అన్నారు. ఈ పర్యటిస్తున్న బృందంలో ఫౌండేషన్ సీనియర్ జనరల్ మేనేజర్ అకౌండు మహమ్మద్ రఫీకుల్ ఇస్లాం, జనరల్ మేనేజర్ తాపిక్ హసన్నా చౌదరి, ఆఫ్రిన్ సుల్తానాం, కపిల్ కుమార్ పాల్ పలువురు ఉన్నారు.

# పోలింగ్ స్టేషన్లలో మౌలిక సదుపాయాలు పూర్తి చేయాలి :కలెక్టర్ ప్రశాంతి.

భీమవరం జనవరి 20 ప్రభాతవార్త :పోలింగు స్టేషన్లలో అవసరమైన మౌలిక సదుపాయాలను నెలాఖరులోపుగా పూర్తి చెయ్యాలని జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి సంబంధిత అధికారులను ఆదేశించారు.శనివారం భీమవరం మండలం తుందుర్రు సచివాలయం, పట్టణంలో చింతలపాటి బాపిరాజు ఉన్నత పాఠశాల పోలింగు స్టేషన్లను సంబంధిత అధికార్లుతో జిల్లా కలెక్టరు పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ పోలింగు స్టేషన్లు వెళ్లడానికి రావడానికి వేరు, వేరు ద్వారాలు గాని, ఒకటే పెద్ద ద్వారం ఉంటే పార్టిషన్ తప్పనిసరిగా ఉండాలన్నారు.అలాగే మహిళలకు, పురుషులకు వేరు వేరు టాయిలెట్స్ ఉండాలని, ఒకే టాయిలెట్ ఉంటే పురుషులకు తాత్కాలిక టాయిలెట్ ను ఏర్పాటు చేయాలని ఆమె సూచించారు. దివ్యాంగులకు వీలుగా ర్యాంపును సిద్ధం చేయాలన్నారు. లైటింగు ఏర్పాట్లు పక్కాగా ఉండాలని, అవసరమైన చోట హైమాస్ట్ లైట్లను ఏర్పాటు చేయాలని ఆమె తెలిపారు. సరిపడేంత ఫర్నిచరు కూడా ఉండాలని తెలిపారు.పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలింగు స్టేషన్ల నందు వసతులు ఏర్పాటును జిల్లా విద్యాశాఖ అధికారి చూడాలని, పట్టణ ప్రాంతాల్లోనే కమ్యూనిటీ హాల్స్, అంగన్వాడి సెంటర్లను, వ్యవసాయ, అసోసియేష హాల్స్ ను మున్సిపల్ కమిషనర్లు సిద్ధం చేయాలన్నారు.పోలింగు స్టేషన్లు మార్పుల అవసరాన్ని పరిశీలించి,



జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కె శ్రీనివాసులు రాజు, తహాశీల్దారు వై రవికుమార్, మున్సిపల్ కమిషనరు యం శ్యామల, బిఎల్వోలు, సూపర్వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

## పీసీసీ అధ్యక్షురాలు షర్మిల ప్రమాణ స్వీకారోత్సవానికి పార్టీ శ్రేణులు



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : ఏపీసీసీ అధ్యక్షురాలిగా వైఎస్.షర్మిల ఈ నెల 21వ తేదిన విజయవాడలో ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ సందర్భంగా చింతలపూడి, పోలవరం నియోజకవర్గాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్తున్నారని కాంగ్రెస్ కిసాన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు జెట్టి గుర్నాథరావు తెలిపారు. ఏలూరు జిల్లా పరిధిలో సుమారు 150 కార్లలో ప్రదర్శనగా షర్మిలకు ఏలూరు పార్లమెంట్ తరపున ఘన స్వాగతం పలుకుతున్నామని ఆయన తెలిపారు. ఆదివారం ఉదయం 7 గంటలకు జెట్టి గుర్నాథరావు కార్యాలయం నుంచి కార్లు, బైకుల ర్యాలీ ప్రారంభించడం జరుగుతుందని ఏలూరు జిల్లా కార్యదర్శి ముప్పిడి శ్రీనివాసరావు తెలిపారు.

## ప్రజాపోరాటాలకు బాసటగా నిలవాలి



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : సీపీఐ చేస్తున్న పోరాటాలకు విరాళాలిచ్చి బాసటగా నిలవాలని ఆ పార్టీ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణచైతన్య కోరారు. శనివారం స్థానిక సీపీఐ కార్యాలయం నుంచి విరాళాల సేకరణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కృష్ణచైతన్య మాట్లాడుతూ ప్రజల కోసం సీపీఐ, అనుబంధ సంఘాలన్నీ ప్రజా ఉద్యమాలతో నినదిస్తాయన్నారు. దేశ వ్యాప్తంగా కార్మిక, రైతాంగ, యువజన విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై సీపీఐ నిరంతర పోరాటాలు చేస్తుందన్నారు. సీపీఐను ప్రజలు ఆదరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి జేవి.రమణరాజు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కుంచే వసంతరావు, హనుమంతు, శీనయ్య, కంకిపాటి రామారావు తదితరులు పాల్గొన్నారు.

## చింతలపూడిలో తన విజయానికి అందరూ సహకరించాలి




జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : చింతలపూడి నియోజకవర్గం నుంచి తనను ఎమ్మెల్యేగా గెలిపించి సీఎం జగన్మోహన్‌రెడ్డికి కానుకగా సమర్పించడానికి అందరూ సహకరించాలని వైసీపీ చింతలపూడి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కంభం విజయరాజు కోరారు. మండలంలోని శ్రీనివాసపురంలో శనివారం సాయంత్రం జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జీ కార్యాలయం సమీపంలో జంగారెడ్డిగూడెం మండలంలోని వైసీపీ నాయకులు, ఎమ్పీటీసీలు, సర్పంచ్‌లతో పరిచయ వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ సమన్వయకర్త విజయరాజు విలేఖర్లతో మాట్లాడుతూ తనపై గురుతరమైన బాధ్యత పెట్టి సీఎం జగన్మోహన్‌రెడ్డి చింతలపూడి నియోజకవర్గ సమన్వయకర్తగా పంపించారని తెలిపారు. తన సొంత ఊరు కామవరపుకోట అని, అక్కడే పుట్ట అక్కడే పెరిగానన్నారు. జంగారెడ్డిగూడెంలో కొన్నేళ్లుగా ఉద్యోగం కూడా చేశానని గుర్తు చేశారు. వైనాట్ 175లో భాగంగా చింతలపూడి నుంచి తనను అఖండ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. తాను ఎల్లవేళలా కంటికి రెప్పలాగా చూసుకుంటానని మనస్ఫూర్తిగా ప్రమాణం చేస్తున్నానన్నారు. వైసీపీ రాష్ట్ర నాయకుడు మండవల్లి సోంబాబు, మేడవరపు విద్యాసాగర్, జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జీ, యువజన సంఘం ప్రెసిడెంట్ గిరిబాబు గౌడ్, మండల వైసీపీ అధ్యక్షుడు వామిశెట్టి హరిబాబు, మల్నీడి బాబి తదితరులు పాల్గొన్నారు.

## పరిచయ వేదిక ఫ్లెక్సీలో ఎమ్మెల్యే ఎలీజా చిత్రపటం లేదు



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : చింతలపూడి నియోజకవర్గ వైసీపీ ఇన్‌ఛార్జ్ కంభం విజయరాజు పరిచయ వేదిక కార్యక్రమం శనివారం మండలంలోని శ్రీనివాసపురంలో జరిగింది. ఈ సందర్భంగా మండల వైసీపీ అధ్యక్షుడు వామిశెట్టి హరిబాబు స్వాగతం సుస్వాగతం అంటూ రూపొందించిన ఫ్లెక్సీలో ప్రస్తుత చింతలపూడి ఎమ్మెల్యే ఎలీజా ఫొటో వేయించకుండా సీఎం జగన్మోహన్‌రెడ్డితో సహా పలువురు రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ స్థాయి నాయకుల ఫొటోలను వేయించారు. ఈ స్వాగతం ఫ్లెక్సీలో జెడ్పీటీసీ, ఎంపీపీ, సర్పంచ్, గ్రామ కమిటి అధ్యక్షుడు, మండల సచివాలయాల కన్వీనర్ ఫొటోలకు స్థానం దక్కింది. చింతలపూడి ఎమ్మెల్యే ఎలీజా తనకు టిక్కెట్ రాలేదనే ఆవేదనతో ఆయన ఇటీవల చేసిన, చేయించిన ఆందోళనలు, ప్రసంగాలు, స్టేట్‌మెంట్లతో ఎమ్మెల్యే ఎలీజాను మండల పార్టీ నుంచి తొలగించారా ? అనే సందేహం కూడా పార్టీ శ్రేణుల్లో నెలకొంది. దీంతో ఎమ్మెల్యే ఎలీజాపై పలువురు నాయకులు ధిక్కారణ ధోరణిలో ఉన్నట్లు స్పష్టమవుతుంది.

## ఘనంగా ముగిసిన మహాపాదయాత్ర



పెనుమంట్ర, జనవరి–20, ప్రభాతవార్త: పెనుమంట్ర పరిసర గ్రామాల నుండి తేతలి సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో 300 మంది భక్తులు వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం వరకు సాగిన హిందూ ధర్మ మహా పాదయాత్ర శనివారం ఘనంగా ముగిసింది. సుమారుగా 45 కిలోమీటర్లు సాగిన ఈ పాదయాత్రలో ప్రఖ్యాత కోనసీమ శ్రీ వెంకన్న బాబును స్వామివారిని దర్శించుకుంటం జరిగిందని సుధీర్ రెడ్డి తెలిపారు. ఈ పాదయాత్రలో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారన్నారు. ఈ పాదయాత్రలో పాల్గొనే భక్తులకు ఏ విధమైన ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. పాదయాత్ర చేసి వచ్చిన భక్తులకు ఉదయం అల్పాహారం గండి శ్రీనివాసరావు, మధ్యాహ్నం భోజనాలు మల్లిపూడి గ్రామానికి చెందిన గుడిమెట్ల గంగాధర్ రెడ్డి, సాయంత్రం టిఫిన్స్ నల్లిమిల్లి గణపతి రెడ్డి, కొవ్వూరి కనికి రెడ్డి వాటర్ బాటిల్స్, సత్తి ఆనంద్ రెడ్డి తిరుగు ప్రయాణం బస్సులు, ఆచంట ఎమ్మెల్యే శ్రీరంగనాథరాజు ప్రత్యేక దర్శనం ఏర్పాటు, కొత్తపేట శాసన సభ్యులు చిర్ల జగ్గి రెడ్డి చేశారు. మార్గమధ్యలో పాదయాత్ర చేస్తున్న భక్తులను జగ్గి రెడ్డి కలిసి జాగ్రత్తలు తెలిపారు. సహాయ సహకారాలు అందించినటువంటి ఎమ్మెల్యే శ్రీ రంగనాథరాజుకు, పాదయాత్ర చేసిన భక్తులుకు తేతలి సుధీర్ రెడ్డి కృతజ్ఞతలుతెలిపారు. ఈ పాదయాత్రకు దిగ్విజయం కావడానకి సహకరించిన పెనుమంట్ర పరిసర గ్రామ ప్రజలకు పెనుమంట్ర యువకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులు అందరికీ కృతజ్ఞతలు తెలుపుకుంటున్నట్లు సుధీర్ రెడ్డి చెప్పారు ఈ పాదయాత్రలో పెనుమంట్ర, బ్రాహ్మణ చెరువు, నత్తా రామేశ్వరం, గరువు, జుత్తిగ, వివి పాలెం, ఆలమూరు, మల్లిపూడి, మార్టేరు,అయినపర్రు, ఏలేటిపాడు గ్రామాలకు చెందిన భక్తులు పాల్గొన్నారు. పాదయాత్రకు, సహకారం అందించినచెరుకువాడ శ్రీ రంగనాథరాజుకు, వారి తనయుడు, చెరుకువాడ నరేష్ కు సుధీర్ రెడ్డి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## మాజీ మంత్రి నటుడు కృష్ణంరాజు జయంతి



ఈరోజు కేంద్ర మాజీ మంత్రి వర్యులు రెబల్ స్టార్ కృష్ణంరాజు గారి పుట్టిన రోజు సందర్భంగా మొగల్తూరు లోని ఆయన స్వగృహంలో ఆయన సతీమణి శ్యామలా దేవి ,కుమార్తె ప్రసిద్ధ ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా మాజీ శాసన సభ్యులు బందారు మాధవ నాయుడు పాల్గొన్నారు .ఆయన వెంట తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు



**చంద్రబాబు నాయుడు రా...కదలి రా భారీ బహిరంగంగా సభా కార్యక్రమనికి రాజోలు నియోజకవర్గం నుండి మండపేటకి బయలుదేరిన నర్సాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి పొత్తూరి రామరాజు నర్సాపురం రాజోలు నియోజకవర్గ తెలుగుదేశం జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు. ప్రభాతవార్త నరసాపురం**

## ప్రబలుతున్న వ్యాధులు సత్వర చర్యలు

ప్రభాతవార్త నిడమర్రు: నిడమర్రు మండల కేంద్రంలో వైరల్ ఫీవర్ లు ఉండటంతో వాతావరణం మార్పు రావడంతో గ్రామములో అక్కడక్కడ వైరల్ ఫీవర్లు వస్తుండడంతో పెద్ద నింద్రకొలను ఆరోగ్య కేంద్రం డాక్టర్ భాగ్యశ్రీ సూపర్వైజర్ పరివాక్షణలో నిడమర్రు ఉప ఆరోగ్య కేంద్రం ఏఎన్ఎం లు ఆశ వర్క్ ఇంటింటికి తిరిగి గడపగడపకు వెల్లి వైరల్ ఫీవర్ గాని జ్వరాలు గానీ ఉన్నాయని తెలుసుకొని జ్వరాలు మందులు ట్రీట్మెంట్ అందజేస్తున్నారు అలాగే గ్రామ పంచాయితీ కార్యదర్శి నరసింహస్వామి అధికారులు గ్రామాల్లో సానిటేషన్ దోమల నివారణ మందును ప్రతి వీధిలో చెత్త కుప్పల్లో పెంటకుప్పల్లో డ్రైనేజీల్లో కుళ్ళు ఉన్నచోట స్ప్రే చేయించారు ఇందిరమ్మ కాలనీలో దోమల నివారణ కొరకు శానిటైజర్ దోమలకు స్ప్రే చేయించడం జరిగింది పి గణపతి ప్రతి వీధుల్లో శానిటేషన్ చేస్తున్నాడు

## ప్రణాళిక పై అవగాహన సదస్సు

ఆగిరిపల్లి జనవరి 20 ప్రభాత వార్త : గ్రామ పంచాయతీ ప్రణాళిక మండల పరిషత్ ప్రణాళికలు ఆన్లైన్లో ఏవిధంగా తయారు చేయాలో ఈవోపీఆర్డి శేఖర్ వివరించారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సర్పంచులు , గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అనంతరం మండల పరిధిలోని అడిగినట్లు నిర్వహిస్తున్న కుల గణన సర్వేలో ఈవోపీఆర్డి శేఖర్ పాల్గొన్నారు.

## క్రీడలవల్ల ఆత్మ విశ్వాసం పెరగుతుంది



ఆగిరిపల్లి జనవరి 20 ప్రభాత వార్త : మండలంలో నిర్వహించిన ఆడుదాం అందరం పోటీల్లో భాగంగా షటిల్ పోటీల్లో నరసింగపాలెం జట్టు ద్వితీయ స్థానం సాధించింది . బహుమతి పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్సై ఎన్ చంటి బాబు మాట్లాడుతూగ్రామాల్లో ఆటల పోటీలు నిర్వహించడం వలన ఆణిముత్యాలు వంటి ఆటగాళ్లుబయటకు వస్తార న్నారు. ఈ కార్యక్రమంలో ఎగ్జాం పుష్పలత పాఠశాల పిడి శివ నాగేందర్ రావు సుగుణ రావు ఉమామహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయి క్రీడా పోటీలు ముగింపు



అత్తిలి – జనవరి 20( ప్రభాత వార్త ):ఆడుదాం ఆంధ్ర మండల స్థాయిలో ,ఆటల పోటీలు ముగింపు కార్యక్రమం తణుకు ఎస్కెడీఎం డిగ్రీ కళాశాల నందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమములో ఆటల పోటీలలో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు ఎంపిడిఓ కె.కిరణ్ కుమార్ చేతుల మీదగా ఆడుదాం ఆంధ్ర టి షర్టు , క్యాప్స్ అందజేశారు. ఎంపిడిఓ కె.కిరణ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి సచివాలయం పరిధిలో క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటన్, కబ్బడి, ఖో ఖో వంటి 5 క్రీడా పోటీలలో మహిళలు, పురుషులు 5 జట్లుగా మండల స్థాయిలో జరిగిన ఆటల పోటీలలో పాల్గొని విజేతలుగా నిలిచి న క్రీడాకారులకు అభినందనలు తెలిపారు.

## విడివాడ పరామర్శ



అత్తిలి – జనవరి 20( ప్రభాత వార్త ):తూర్పుగోదావరి జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు కందుల దుర్గేష్ సతీమణి ఉషారాణి ఇటీవల మృతిచెందారు. .ఈ విషయం తెలుసుకున్న తణుకు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ విడివాడ రామచంద్ర రావు దుర్గేష్ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇరగవరం మండలం పార్టీ అధ్యక్షులు ఆకేటి కాశీ కూడా పాల్గొన్నారు.

## అన్న కాంటీన్ లో 494 వ రోజు అన్నదానం

అత్తిలి – జనవరి 20( ప్రభాత వార్త ):తణుకు మాజీ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ ఆధ్వర్యంలో అత్తిలి మండల టిడిపి కార్యాలయం వద్ద కొనసాగుతున్న అన్నకాంటీన్ 494 వ రోజు కు చేరుకుంది. అత్తిలి కి చెందిన పిసిని రాంబాబు సహకారం తో అన్న దానం చేశారు. మాజీ ఎమ్మెల్యే రాధాకృష్ణ కుమారుడు నిఖిల్ రత్న అన్న కాంటీన్ ను సందర్శించి దాత రాంబాబును అభినందించారు. అత్తిలి మండల పార్టీ అధ్యక్షుడు ఆనాలఆదినారాయణ రావు, కార్యదర్శి ఆల్తిసత్యనారాయణ, మాజీ ఏఎంసీ చైర్మన్లు పోలిసెట్టి చంటి, దాసం బాబ్జి,పట్టణ ,కోడి కృష్ణారావు,బలుసు వెంకటేశ్వరరావు, మన్యం దానయ్య, బడేటి సర్వేశ్వరరావు , బోడపాటి సూర్యచంద్రరావు , దాసరి నాగరాజు , చేకూరి రవి , పోలిశెట్టి రంగారావు , బలుసు వెంకటేశ్వరరావు, మన్యం దానయ్య, వర్రి శ్రీనివాస్ , దాసరి నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల రాస్తారోకో

అత్తిలి – జనవరి 20( ప్రభాత వార్త ):తమ న్యాయమైన సమస్యలు పరిష్కారం కోసం 40రోజులుగా ఆందోళన చేస్తున్న పట్టించు కోకపోవడమేనా మహిళా సాధికారత అని అంగన్వాడీ యూనియన్ జిల్లా కార్యదర్శి డి. కళ్యాణి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. శనివారం సిఐటియూసీ , టిఎన్టీయూసీ సిపిఐ , సీపీఎం , కాంగ్రెస్ ,టీడీపీ పార్టీలు ఆధ్వర్యంలో నరేంద్ర సెంటర్లో రాస్తారోకో నిర్వహించారు. రాస్తారోకో ప్రారంభంనుండి పోలీస్లు అడ్డుకోవడంతో ఆందోళన కారులు, పోలీస్ లు మధ్య ఘర్షణ జరిగింది. ఈ సమయంలో సిఐటియూసీ జిల్లా కార్యదర్శి పీవీ. ప్రతాప్,సీపీఎం సీనియర్ నాయకులు గార రంగారావులను అరెస్టు చేసి పోలీస్లు జీప్ లో స్టేషన్ లో పెట్టారు. అరెస్టులు చేసిన వారిని విడుదల చేయమని అంగన్వాడీలు పోలీస్ స్టేషన్ ముందు బైటాయించారు. అనంతరం పోలీస్ ప్రతాప్, రంగారావులను విడుదల చేశారు. కోర్టు వద్ద జరిగిన సభలో సిఐటియూసీ జిల్లా కార్యదర్శి పీవీ. ప్రతాప్, టిఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు గండి రామకృష్ణ, సిపిఐ అప్పలస్వామి, టీడీపీ నాయకులు తాత పూడి మారుతీ రావు,కాంగ్రెస్ పట్టణ కార్యదర్శి డి. రామకృష్ణ, ఎస్ఎఫ్ డబ్ల్యూ డిపో కార్యదర్శి యమ్. శ్రీనివాస్ లు మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం అంగన్వాడీ లు పట్ల వ్యవహారిస్తున్న పద్ధతిని ఖండించారు. ఇది ప్రజాస్వామ్యమా నియంతృత్వమా అని ప్రశ్నించారు. గతంలో జగన్ మోహన్ రెడ్డి ప్రతిపక్షం లో ఉన్నప్పుడు ఎ హక్కుతో పోరాటాలు సాగించారో గుర్తు చేసుకోవాలని అన్నారు. .ఈ కార్యక్రమం లో సిఐటియూసీ నాయకులు యన్. ఆదినారాయణ బాబు, అంబటి బ్రమ్మాజీ, రామకృష్ణ, మందులయ్య,కొంగరాపు సత్యవతి, మణి మాలతి, యమ్. జ్యోతి, ప్రమీల, కనక దుర్గ, మంగ తయారు, ధనలక్ష్మి, రజని తదితరులు పాల్గొన్నారు.

## వికాసత భారత సంకల్పయాత్ర సభలో పాల్గొన్న రాజ్యసభ స్టాండింగ్ కమిటీ చైర్మన్ శ్రీ వివేక ఠాగూర్



లింగపాలెం ప్రభాతవార్త జనవరి 19..... వికసిత్ భారత సంకల్ప యాత్ర ద్వారా దేశాన్ని అభివృద్ధి పథంల నడిపించేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈ కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా రాజ్యసభ స్టాండింగ్ కమిటీ చైర్మన్ మరియు ఏలూరు జిల్లా వికసిత్ భారత్ సంకల్పయాత్ర ఇన్చార్జ్ శ్రీ వివేక్ ఠాగూర్ అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముడిచెర్ల గ్రామపంచాయతీ మరియు బోగోలు గ్రామపంచాయతీలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధికారంలో వచ్చిన వెంటనే ఈ దేశ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేశారని ఆయన అన్నారు. పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలను ఆయన అమలుపరిచారని ఆయన తెలిపారు. ఈ పథకాలను ప్రజలు సద్వినియోగం పంచుకోవాలని ఆయన కోరారు. అనంతరం ఐసిడిఎస్ స్టాల్స్ లో చిన్నపిల్లలకు పౌష్టిక ఆహారం అందించారు ఈ కార్యక్రమానికి నూజివీడు సబ్ కలెక్టర్ గారు ఆదర్శ రాజేంద్ర జడ్పీ సీఈవో సుబ్బారావు అగ్రికల్చర్ జెడి రామకృష్ణ అధ్యక్షులు శ్రీ చౌటుపల్లి విక్రమ్ కిషోర్ భారతీయ జనతా పార్టీ చింతలపూడి నియోజకవర్గం కో కన్వీనర్ థిడ్ల ఎంజాల బోగోలు సర్పంచ్ తాడేపల్లి శాంతారావు ముడిచెర్ల సర్పంచ్ రావి రమాదేవి వెంకటేశ్వరరావుఅసెంబ్లీ కన్వీనర్ ఒంటెద్దు యేసు వరప్రసాద్ రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు ఆర్ఎస్ఎస్ చక్రధర్ రావు రాష్ట్ర కిసాన్ మోర్చా కార్మిక సభ్యులు బివి నాగచంద్రారెడ్డి మండల అధ్యక్షులు కుర్ర వెంకట సుబ్రహ్మణ్యేశ్వర వరప్రసాద్ ఎమ్మార్వో మురళీకృష్ణ ఎండిఓ ఆశీర్వాదం ఏడి నాగ మోహన్ జిల్లా శాఖ అధికారులు మండల శాఖ అధికారులు బిజెపి రాష్ట్ర పదాధికారులు జిల్లా పదాధికారులుమండల పదార్ధికారులు గ్రామ ప్రజలు సచివాలయ సిబ్బంది వాలంటీర్సపాల్గొన్నారు

## దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే ఇమిడి ఉంది : జెడ్పీ చైర్మన్ పద్మశ్రీ



ప్రభాతవార్త–ఏలూరు : దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే ఇమిడి ఉందని జిల్లా ప్రజా పరిషత్ ఛైర్పర్సన్ ఘంటా పద్మశ్రీ అన్నారు. జిల్లా పరిషత్ కార్యాలయంలోని సమావేశపు హాలులో శనివారం జరిగిన “విజయ కేతనం” పుస్తక ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ ఛైర్పర్సన్ ఘంటా పద్మశ్రీ, జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఘంటా పద్మశ్రీ మాట్లాడుతూ విద్యార్థులకు 10వ తరగతి పరిక్షల నేపథ్యంలో పరీక్షా ప్రశ్నావళికి అనుగుణంగా జవాబులు వ్రాసేందుకు వీలుగా అర్ధవంతంగా తయారు చేయబడిన విజయకేతనం పుస్తకం నిష్ణాతులైన ఉపాధ్యాయులచే రూపకల్పన చేయబడిందని, ఈ పుస్తకాన్ని విద్యార్థులు అందరూ సద్వినియోగం చేసుకొని మంచి మార్కులు సాదించి తల్లి దండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని పద్మశ్రీ అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ విద్యార్ధులు అందరూ ఈ పుస్తకాన్ని సరిగ్గా వినియోగించుకోవాలని, ఈ సంవత్సరం మన జిల్లాలో 85 శాతం ఉత్తీర్ణత నమోదు కావాలని, తదనుగుణంగా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా వైవిపి బిసి సెల్ అధ్యక్షులు ఘంట ప్రసాద రావు మాట్లాడుతూ ఈ పుస్తకం ముఖ్యంగా వెనుకబడిన విద్యార్ధులకు ఉపయోగపడుతుందని, ఈ పుస్తక రూపకల్పనకు కృషి చేసిన ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణ అధికారి సుబ్బారావు, జిల్లా విద్యాశాఖాధికారి శ్యామ్ సుందర్, జిల్లా పరిషత్ ఉప ముఖ్య కార్యనిర్వాహణ అధికారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలు రాస్తారోకో



పెనుమంట్ర, జనవరి–20, ప్రభాతవార్త: పెనుమంట్ర తహసిల్దార్ కార్యాలయం వద్ద మండల సిఐటియు ఆధ్వర్యంలో 40వ రోజు రిలే నిరాహార దీక్షలు యధావిధిగా కొనసాగుతున్నాయి. పెనుమంట్ర స్థానిక తహసిల్దార్ కార్యాలయం దగ్గర నుండి ర్యాలీగా బయలుదేరి బ్రాహ్మణ చెరువు సెంటర్లో తమ సమస్యల పరిష్కారం కోసం రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియి మండల కార్యదర్శి కోడి శ్రీనివాస్ ప్రసాద్, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కే సుబ్బరాజు, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు బివిజయ్ కుమార్, అంగన్వాడి అధ్యక్ష కార్యదర్శులు వి సరస్వతి, ఎం సాయి మహాలక్ష్మి, కె మౌనిక, అంగన్వాడి కార్మికులు టి ఎల్ డి భవాని, రాజ్యలక్ష్మి, భవాని, లక్ష్మి, దుర్గ, సూర్యప్రభ, చంద్రకళ తదితర కార్మికులు పాల్గొన్నారు.

## బూరుగుగూడెం నుండే రాజకీయం చేస్తా
### - మాజీ ఎమ్మెల్యే రామకోటయ్య



చాట్రాయి, జనవరి 20, ప్రభాతవార్త : చాట్రాయి మండలంలోని బురుగుగూడెం నుండే రాజకీయ కార్యకలాపాలు కొనసాగిస్తానని నూజివీడు మాజీ శాసనసభ్యులు డాక్టర్ చిన్నం రామకోటయ్య అన్నారు. బూరుగుగూడెం గ్రామంలో నాటి ప్రముఖ రాజకీయ నాయకుడు గడ్డం సత్యనారాయణ రెడ్డి గృహాన్ని కొనుగోలు చేసిన ఆయన శనివారం గృహప్రవేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వేలాదిమంది అభిమానులు తరలి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూజివీడు నియోజకవర్గం నుండి స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగుతున్నందున బూరుగు గూడెం నుండి కలిసి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. చాట్రాయి మండలం సొంత మండలం కావడంవల్ల తన అభిమానులతో కలిసి రాజకీయం చేయాలనే ఆలోచనతో ఉన్నట్లు చెప్పారు. నియోజకవర్గంలో రెండు ప్రధాన పార్టీలతో సమానంగా ప్రచారం చేయడంతో పాటు గెలుపు కోసం ప్రయత్నిస్తానని చెప్పారు. జనవరి నెల నుండి తన రాజకీయ ప్రణాళిక రూపొందిస్తున్నామని ఆ విధంగా కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా పనిచేసే ప్రజల మన్నలలో పొంది గెలువు కోసంకృషి చేస్తానని చెప్పారు. నూజివీడు నియోజకవర్గంలో ఎన్నో సమస్యలు ఉన్నాయని పాలకులు పట్టించుకోకపోవడం వల్ల గ్రామాలు దారుణమైన పరిస్థితుల్లో ఉన్నాయని చెప్పారు. తాను 2009లో ఎమ్మెల్యేగా విజయం సాధించిన నాడు ప్రజా సమస్యలపై నిత్యం పోరాడి సమస్య పరిష్కారం చేశానని అది నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసు అని చెప్పారు. ఆ నమ్మకంతోనే ఎన్నికల బరిలోకి స్వతంత్ర అభ్యర్థిగా దిగుతున్నానని ఇచ్చిన ప్రతి హామీ నిలబెట్టుకుంటానని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో దారా సుందరం, గోళ్ళ సురేష్, నియోజకవర్గంలోని అభిమానులు విరివిగా పాల్గొన్నారు.

## నిడదవోలులో జయహెూ బిసి కార్యక్రమాన్ని ప్రారంభించిన
### - మాజీ ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు



నిడదవోలు జనవరి 20 (ప్రభాతవార్త) : తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు పట్టణంలో తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన జయహెూ బిసి కార్యక్రమాన్ని నియోజకవర్గ కార్యాలయం వద్ద ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ ఇన్చార్జ్ బూరుగుపల్లి శేషారావు. ఈ సందర్భంగా ఆయన బిసి ప్రచార రథాన్ని ప్రారంభించారు అనంతరం ప్రదర్శనగా పట్టణంలోని ఏడో వార్డు వడ్డీల వీధిలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ తెలుగుదేశం పార్టీ బీసీలకు అండగా ఉన్నదని తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో ఆదరణ లాంటి పథకాలతో బీసీ లో ఉన్న అన్ని వృత్తుల వారికి పనిముట్లు సబ్సిడీ రుణాలు మంజూరు చేసిన ఘనత తెలుగుదేశం పార్టీ దేనిని ఆయన తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వ బీసీలను అణగదొక్కి వారికి ఇచ్చే సబ్సిడీ రుణాలను సైతం నిలుపుదల చేసిందని కార్పొరేషన్ల పేరుతో వారి అనుచర వర్గానికి పదవుల పంపిణీ తప్ప బీసీ వర్గాలకు చేసింది ఏమీ లేదని అన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే బీసీ వర్గాలకు తాము చేయనున్న వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కమిటీ విడుదల చేసిన జయహెూ బీసీ కరపత్రాలను ఇంటింటా పంపిణీ చేశారు. తెలుగుదేశం పార్టీకి బీసీలంతా అండగా ఉండి రానున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీని అఖండ మెజారిటీతో గెలిపించి చంద్రబాబు ముఖ్యమంత్రి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు కొమ్మిన వెంకటేశ్వరరావు కార్యదర్శి తిరుపతి సత్యనారాయణ కౌన్సిలర్ కారింకి నాగేశ్వరరావు పలువురు జనసేన, టిడిపి బీసీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న అంగన్వాడీల సమ్మె



నిడమర్రు ప్రభాతవార్త : నిడమర్రు మండలం .అంగనవాడి సమ్మె సమస్యలు పరిష్కరించాలి నిడమర్రు సెంటర్లోఅంగన్వాడి వర్కర్ సమ్మె 40రోజుకి చేరుకుంది అంగన్వాడి వర్కర్స్ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ ప్రదర్శన చేస్తూనిడమర్రు మూడు రోడ్ల కూడలో మెయిన్ రోడ్డుపై కూర్చొని బైఠాయించి రాష్ట్ర రోకో చేశారు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు నారపల్లి రమణారావు మాట్లాడుతూ ప్రభుత్వం మొండివైఖరి విడనాడి. కార్మికులపె బెదిరింపులు మానుకోవాలని టెర్మిలేషన్ల లెటర్ లో ఇచ్చి ఉద్యోగాలు తొలగిస్తామని కార్మికులు బెదిరిస్తు. ప్రభుత్వానికి ఏజెంట్లుగా అధికారులుఉన్నారని చట్ట వ్యతిరేకబెదిరింపు చర్యలలు మానుకోవాలనిరాష్ట్ర కేంద్రంలో విజయవాడలో నిర్వాదికి నిరాహార దీక్ష చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం కార్మికుల నమ్మించి మోసం చేసి ఓట్లు వేయించుకున్న తర్వాత ప్రభుత్వం దుర్మార్గపు చర్యలు పూనుకోవడం. ప్రభుత్వం చేతకానితనమని నిదర్శనం మని వెంటనే సమ్మెన విరమించడానికి తగు చర్యలు తీసుకోవాలని చెప్పేసి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారుదారిలో వెళ్తున్న ఉంగుటూరు నియోజవర్గ ఎమ్మెల్యే పుప్పాల శ్రీనివాసరావు కారునుఅంగనవాడి వర్కర్స్ ముట్టడించి 40 రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం ప్రభుత్వం పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానం అమలు చేయాలని వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలోరైతు సంఘం నాయకులు కోన శ్రీనివాసరావు కానూరు రాజు ఉంగుటూరు నియోజవర్గం ఎస్సీ సెల్ నాయకుడు నేకూరి ఆశీర్వాదం అంగన్వాడీ కార్యకర్తలకు సంఘీభావం తెలియజేశారు కంచ వరప్రసాద్నమ్మ్ కు మద్దతు తెలిపారు ప్రేమలతసుభాషిని ఎస్ కే రబియా నాగేశ్వరి ధనలక్ష్మి రామలక్ష్మి జయమ్మ నిమ్మలపార్వతి. పతివాడ వర లక్ష్మి కేకేడి మల్లేశ్వరి ఎస్కే షబీనా తదితరులు నాయకత్వంంచారు.

# మండల రెవెన్యూ కార్యాలయం ముందు ఏలూరు నుండి చింతలపూడి వెళ్లి రహదారి పై రాస్తారోకో



లింగపాలెం ప్రభాతవార్త జనవరి 20 :అంగన్ వాడి వర్కర్లు, హెల్పర్స్ కు కనీసం వేతనం 26వేలు ఇవ్వాలని, సుప్రీం కోర్టు ఆదేశాలను అమలు చేయాలనీ సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పి. రామకృష్ణ డిమాండ్ చేశారు. శనివారం నాడు లింగపాలెం మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జరిగే సమ్మెకు మద్దతుగా ఈ రోజు ఏలూరు నుండి చింతలపూడి వెళ్లే రహదారిపై రాస్తారోకో నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా పి. రామకృష్ణ మాట్లాడుతూ అంగన్వాడి సమ్మె 40 రోజులు చేరుకున్న అంగన్వాడీల పట్ల రాష్ట్ర ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. శనివారనాడు సమ్మెక మద్దతుగా ఏలూరు నుండి చింతలపూడివెళ్లే రహదారిపై అంగన్వాడీలు, వ్యవసాయ కార్మికులు కలిసి రాస్తారోకో నిర్వహించడం జరిగిందన్నారు. 5రోజుల నుండి అంగన్వాడీలు విజయవాడ రాష్ట్ర కేంద్రంలో నిరవధిక నిరాహారదీక్ష లకు దిగిన ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. బిజేపి ప్రభుత్వం పేదరికం, పోషకాహారలోపం ఆకలి సమస్యను పూర్తిగా నిర్లక్ష్యంచేసి ఐసిడిఎస్కి నామమాత్రంగా నిధులు కేటాయించిందన్నారు. పెరుగుతున్న ధరలతో ఇది ఏ మాత్రం సరిపోని నిధులతో సెంటర్స్ ఎలా నడపాలి అని ప్రశ్నించారు. ఆకలి మరణాల సూచిలో భారతదేశం 107 వ స్థానంలో ఉంది. దీని నుండి బయటపడటానికి లబ్దిదారులకి మెరుగైన ఆహారం అందించే దిశలో బడ్జెట్ కేటాయించలని డిమాండ్ చేశారు. ఐసిడిఎస్ లక్ష్యానికి విరుద్ధంగా సెంటర్లు కుదించటానికి నూతన విద్యావిధానాన్ని తీసుకువచ్చి సెంటర్లను మెర్జ్ చేస్తున్నరని ఆవేదన వ్యక్తం చేశారు. లబ్ధిదారులను కుదించటానికి పోషణ ట్రాక్ యాప్ను తీసుకు వచ్చిందన్నారు. గత 48 సంరాల నుంచి గర్భిణీలకు, బాలింతలకు, చిన్నపిల్లలకు అనేక సేవలందిస్తున్న అంగన్ వాడిలకు కనీసం ఉద్యోగ భద్రత లేదన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెరగలేదని,సంక్షేమ పథకాలు అమలు చెయ్యటంలేదని విమర్శలు చేశారు. రకరకాల యాప్ల తెచ్చి అంగన్వాడీలకు పనిభారం పెంచారని మండిపడ్డారు. సెంటర్లను బలోపేతం చెయ్యడానికి సరిపోను నిధులు కేటాయించకుండా లబ్దిదారులకి నాశిరకం సరుకులను సరఫరా చేస్తున్నారని తెలిపారు . కొత్తగా గర్భిణీలు, బాలింతలకు ఫేస్ యాప్ తీసుకొచ్చారన్నారు. ఫోన్లు పనిచేయకపోయినా, నెట్ సిగ్నల్ లేకపోయినా అమలు చెయ్యాలని అధికారులు అంగన్వాడీలను మానసిక వేదింపులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ కార్మిక సంఘం, జిల్లా కమిటీ సభ్యులు డి.దాస్, జ్యోతి, అంగన్వాడీ సంఘం నాయకులు బీజేఎన్ కుమారి, ఈశ్వరి, మేరీ, మార్తామ్మా, రజిని, మల్లేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 14 వరకూ భద్రతా మాసోత్సవాలు



భీమవరం జనవరి 20 ప్రభాతవార్త :ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతా మాసోత్సవాలుఈ నెల 15న ప్రారంభమైన ఈ రోడ్డు భద్రతా మాసోత్సవాలు 14 ఫిబ్రవరి వరకు కొనసాగుతాయి. రోడ్డు ప్రమాదాలను నివారించడం రోడ్డు ప్రమాదాల వలన మరణాలు జరగకుండా చూడటం ప్రధాన ఉద్దేశం గా ఈ నెల రోజులపాటు ఈ రోడ్డు భద్రతా మాసోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ పశ్చిమగోదావరి జిల్లా రవాణా అధికారి అడ్డగడ వీరయ్య చౌదరి తెలిపారు. ఈ కార్యక్రమాలలో యాక్సిడెంట్ మరియు డ్యామేజ్ రికార్డు ఉన్న డ్రైవర్ల అందరికీ కౌన్సిలింగ్ నిర్వహించడం. దూర ప్రాంత సర్వీసులు తిరిగే డ్రైవర్లకు తగిన సూచనలు ఇవ్వడం. డ్రైవర్లకు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు జరిగినది, లేనిది నిర్ధారించుకోవడం. బ్రీత్ అనలైజర్స్ తో ఉద్యోగులు అందరిని పరీక్షించడం. బస్సుల యొక్క ఫిట్నెస్ పరీక్షించడం, బ్రేకులు లైట్లు వైపర్లు తదితర వాటిని మంచి కండిషన్లో పెట్టడం. గేట్ మీటింగ్లు నిర్వహించి సిబ్బందికి తగిన సూచనలు ఇవ్వడం. విశ్రాంతి గదులను తనిఖీ చేసి సిబ్బందికి తగిన సౌకర్యాలు కల్పించడం రూట్ మ్యాప్ లను తయారుచేసి యాక్సిడెంట్ స్పాట్ ల గురించి వివరించడం. భద్రత సూక్తులను బ్యానర్లపై ప్రదర్శించటం. అనుభవజ్ఞులైన వారితో డ్రైవర్లకు మెకానికల్ మరియు ఇతర సిబ్బందికి క్లాసులు నిర్వహించడం. సిబ్బంది కుటుంబ సభ్యులతో సంభాషించి కౌన్సిలింగ్ నిర్వహించడం, రక్తదాన శిబిరాన్ని నిర్వహించి రక్తదానాన్ని ప్రోత్సహించడం.చివరి రోజైన ఫిబ్రవరి 14న ప్రమాద రహిత డ్రైవర్లను సత్కరించి అవార్డులను అందజేయడం జరుగుతుంది.రోడ్లపై ప్రమాదాలను నివారించే ఉద్దేశంతో తలపెట్టిన ఈ కార్యక్రమాన్ని జిల్లాలోని నాలుగు డిపోలలో ఇప్పటికే ప్రారంభించామని చివరి రోజున జిల్లా కేంద్రమైన భీమవరంలో ముగింపు కార్యక్రమం జరుగుతుందని జిల్లా ప్రజారమణాధికారి ఏ వీరయ్య చౌదరి తెలిపారు.

# బాలికలు, మహిళలు ఫిర్యాదు చేసే ధైర్యం కలిగిఉండాలి
## న్యాయమూర్తి శ్రీ సత్యాదేవి

భీమవరం జనవరి 20 ప్రభాతవార్త : ప్రతి ఒక్క మహిళ, బాలిక సమస్యను చెప్పగలిగే నేర్పరితనం, ఫిర్యాదు చేసే ధైర్యం అలవారాచుకోవాలని, లైంగిక వేధింపులు నిరోధక చట్టాలపై ప్రతి మహిళకు అవగాహన కలిగి ఉండాలని,మూడవ అదనపు న్యాయమూర్తి, చైర్ పర్సన్ పి.శ్రీ సత్యా దేవి విజ్ఞప్తి చేసారు.శనివారం స్థానిక కోర్టు సమావేశ మందిరంలో మహిళలపై లైంగిక వేధింపులు నిరోధక చట్టం పై అవగాహన ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మూడవ అదనపు న్యాయమూర్తి, చైర్ పర్సన్ పి.శ్రీ సత్యా దేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ మహిళలు, బాలికలను రక్షించడానికి ఎన్ని చట్టాలు ఉన్న మనలో ఐక్యత లేకపోయినా, బాధితులకు సంఘీభావం తెలపకపోయినా మనకు ఉన్న హక్కుల గురించి అవగాహన లేకపోయినా వాటిని సమర్థవంతంగా వినియోగించు కోలేమని న్యాయ మూర్తి అన్నారు. మన కళ్ళముందే ఒక మహిళకు అన్యాయం జరిగినప్పుడు దానిని అందరూ సామూహికంగా ఖండించడంతో పాటు బాధితురాలు పూర్తిస్థాయిలో సంఘీభావం తెలిపి ఆమె తరపున ధైర్యంగా పోరాడి, పిర్యాదుకు సహకరించాలన్నారు. ప్రతి ఒక్కరిలో తమ హక్కులపై పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉన్నపుడే మనకు ఆత్మస్థైర్యం, సమస్యను ఎదుర్కొగలమని ధీమా ఉంటుందన్నారు. జిల్లాలో మహిళలు, బాలికల హక్కులు పై ఐసిడిఎస్ శాఖ, అనేక సంస్థలు పనిచేస్తున్నాయని ఆమె తెలిపారు. బాధిత మహిళల సమాచారం, ఫొటోలు వివిధ ప్రచార మాధ్యమాల ద్వారా ప్రసారం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నిందితుడు పై తీసుకున్న చర్యలు మీడియా తెలిపినా పర్వాలేదని, అప్పుడే వారికి భయం ఉంటుందన్నారు. ప్రభుత్వ కార్యాలయంలో లంచం తీసుకుంటే చర్యలు, టోల్ ఫ్రీ నెంబర్లు ఎలా ఉంటాయో, అదేవిధంగా మహిళలపై లైంగిక వేధింపులు జరగకూడదని,




జరిగితే పడే శిక్షలు ట్రోల్ ఫ్రీ నెంబరు బోర్డులు పెట్టాలన్నారు. ప్రతి కుటుంబంలో అమ్మా, నాన్న, సోదర, సోదరీ మణులు మధ్య ఎటువంటి వాతావరణం ఉంటుందో అదే విధంగా ప్రభుత్వ, ప్రవేటు కార్యాలయాలు, సంస్థల్లో ఉండాలన్నారు. లైంగిక వేధింపులు నిరోధించాలని మౌత్ టు మౌత్ తో పాటు, విస్తృత ప్రచారం జరగాలని మూడవ అదనపు గౌరవ న్యాయమూర్తి, చైర్ పర్సన్ పి.శ్రీ సత్యా దేవి కోరారు.ఈ సమావేశంలో న్యాయమూర్తులు బి అప్పల స్వామి, ఏ పవన్ కుమార్, జి సురేష్ బాబు, డి ధన రాజు, బార్ అసోసియేషన్ ప్రెసిడెంటు యం.వి రమణారావు, జిల్లా ఐసిడియస్ అధికారి బి.సుజాతా రాణి, విద్యాశాఖ సహాయ సంచాలకులు కె.సంధ్య, ఆర్డీవో కార్యాలయం ఏవో ఏ.శివ కృష్ణ, ఆర్టీసీ పర్సనల్ ఆఫీసరు యల్.గీతావాణి, కన్స్యూమర్స్ అసోసియేషన్ ప్రెసిడెంటు వి.కరుణాకరరావు, వివిధ శాఖల సూపర్డెంట్లు, మహిళా ఉద్యోగులు, కోర్టు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# విద్యాసాగర్ ను పరామర్శించిన శ్రీ రంగనాథరాజు



పోడూరు, జనవరి–20, ప్రభాతవార్త: పోడూరు మండల పరిషత్ అధ్యక్షురాలు సబ్బితి సుమంగళి భర్త సీనియర్ వైసీపీ నాయకులు విద్యాసాగర్ విజయవాడ గన్నవరం సమీపంలో శుక్రవారం రాత్రి ప్రమాదానికి గురయ్యారు. ఈయన విజయవాడ పిన్నమనేని సిద్ధార్థ హాస్పిటల్ నందు చికిత్స పొందుతూ ఉన్నారు. ప్రమాద విషయం తెలుసుకున్న ఆచంట శాసనసభ్యులు చెరుకువాడ శ్రీ రంగనాథరాజు రాత్రి నుంచి ఆసుపత్రి వైద్య సిబ్బందితో విద్యాసాగర్ ఆరోగ్య పరిస్థితి, మెరుగైన వైద్యం కోసం వివరాలు అడిగి తెలుసుకుంటున్నారు. శనివారం ఉదయం విజయవాడ బయలుదేరిన శ్రీ రంగనాథరాజు మెరుగైన వైద్యం కోసం విద్యాసాగర్ ను అనూ న్యూరో మరియు కార్డియాక్ హాస్పిటల్, ఎనికేపాడు, ఆసుపత్రికి తరలించడం జరిగింది.

# రవి కుమార్ ను పరామర్శించిన గుడాల



పోడూరు,(పాలకొల్లు ) జనవరి–20, ప్రభాతవార్త: పోడూరు మండలం జిన్నూరు గ్రామానికి చెందిన దాసరి రవికుమార్ విజయవాడకు డా.బి ఆర్ అంబేద్కర్ స్మృతి వనం ప్రారంభోత్సవానికి బస్సులో వెళ్తుండగా గాయపడ్డారు. ప్రమాదం జరిగిన వెంటనే పాలకొల్లు నియోజకవర్గ వైకాపా ఇంచార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) స్పందించి విజయవాడలో ఆసుపత్రిలో ప్రధమ చికిత్స చేయించి మెరుగైన వైద్యం కోసం భీమవరం వర్మ ఆసుపత్రికి తరలించారు. శనివారం దాసరి రవికుమార్ ను భీమవరం ఆసుపత్రి లో పలకరించి ఆయన ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు. రవికుమార్ కుటుంబానికి అన్నివేళలా తోడుగా ఉండి ఆదుకుంటామని తెలిపారు.

# ముద్రగడను కలిసిన సర్పంచ్ పాలా



నిడమర్రు న్యూస్ ప్రభాతవార్త : నిడమర్రు మండలం అడవి కొలను గ్రామ సర్పంచి పాలా వెంకటేశ్వరరావు జనసేన పార్టీ కాపు నాయకులు ముద్రగడ పద్మనాభంను తన స్వగ్రామం కిర్లంపూడి లో మర్యాదపూర్వకంగా కలిసా రు. జనసేన పార్టీలో చేరినట్లయితే జనసేన పార్టీ బలోపేతం అవుతుందని ఆయన జనసేనపార్టీలో జాయిన్ అయినట్లయితే అభివృద్ధి చెందుతుందని అడవికొలను గ్రామ సర్పంచి జనసేన పార్టీ నాయకులు పాల వెంకటేశ్వర రావు గాక తన కమిటీ లో ఏడుగురి వార్డు నెంబర్లు ఒక ఎంపీటీసీని గెలిపించుకున్న జనసేన పార్టీ అడవికులను గ్రామ సర్పంచ్ పాల వెంకటేశ్వరరావు కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం కలిసి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ జనసేన పార్టీ లో ఆయన ఆహ్వానాన్ని ఆకర్షిస్తున్నట్లుగా ఆయన రాకతో నూతన ఉత్తేజాన్ని ఆంధ్ర రాష్ట్రం సంతరించుకుంటుందంటూ ఉంగుటూరు నియోజకవర్గ నాయకులు పాల వెంకన్న తెలియజేస్తూ ముద్రగడ పద్మనాభం గారి స్వగృహంలో ఆయన కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు ఆయన వెంట ముత్యాల వాసు ముత్యాల శ్రీనివాస్. గుండా బత్తుల శ్రీనివాసరావు ఉన్నారు.

# సబ్ జైలును సందర్శించి ఆహార సదుపాయాలను అది తెలుసుకున్న సివిల్ జడ్జి సి మధుబాబు



చింతలపూడి ప్రభాతవార్త జనవరి 20.... చింతలపూడి సబ్ . జైలు, చింతలపూడి. జడ్జి సి. మధు బాబు ఛైర్మన్ మరియు జూనియర్ సివిల్ జడ్జి శనివారం చింతలపూడి సబ్ జైలు ను సందర్శించి ముద్దాయిల కేసు వివరాలు అడిగి తెలుసుకున్నారు, అలాగే వారికి అందుచున్న ఆహార వసతి వైద్య సదుపాయాలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఆర్థిక స్తోమత లేక న్యాయవాది నీ పెట్టుకొలేని వారికి ఉచిత న్యాయ సహాయం, న్యాయవాదిని కోర్టు ద్వారా ఏర్పాటు చేస్తారని, చెడు పనులు మాని, కష్టపడి పని చేసుకుని బ్రతకాలని తెలియ చేశారు. ఇందులో జడ్జి %జ% మధు బాబు, న్యాయవాదులు బుల్లా యేసు పాదం, పింగుల దేవిడ్ రాజు, పార లీగల్ వాలంటీర్ అక్బర్ అలీ, జైలు సూపరింటెండెంట్ గోలి వెంకటేశ్వర రావు సిబ్బంది పాల్గొన్నారు.

## నా ఓటు -నా బాధ్యత...ప్రచార సెల్ఫీబోర్డు...
### -సెల్ఫీదిగిన కలెక్టర్ వెంకటేష్




ప్రభాతవార్త–ఏలూరు : ప్రతి ఒక్కరూ నిర్భయంగా ఓటుహక్కు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ అన్నారు. రానున్న ఎన్నికల నేపద్యంలో శనివారం ఏలూరు కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన నా ఓటు–నా బాధ్యత అనే సెల్ఫీ బోర్డును కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ కూడా సెల్ఫీ తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేను ఓటుహక్కు కలిగియున్నాననే నినాదంతో ఓటర్లంతా రానున్న ఎన్నికల్లో తమ ఓటుహక్కు వినియోగించుకోవాలన్నారు. ఓటు సామాన్యుల వజ్రాయుధమని రాజ్యాంగం కల్పించిన ఓటుహక్కును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజాస్వామ్య మనుగడను కాపాడుకోవాలంటే ఓటుహక్కు ఒక్కటే మార్గమన్నారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమీషనరు ఎస్.వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# దళిత ఓట్లుతోనే వైకాపాను గద్దించుతాం



పోడూరు, జనవరి–20, ప్రభాతవార్త: జగన్ ప్రభుత్వంను అధికారంలోకి తెచ్చిన దళిత ఓట్లతోనే మళ్లీ గద్దె దింపుతామని టిడిపి, జనసేన ఎస్సీ నాయకులు స్పష్టం చేశారు. పోడూరు మండలం మట్టపర్రు గ్రామ సర్పంచ్ దొమ్మెటి శ్రీను ఆధ్వర్యంలో శనివారం దళితులకు ప్రభుత్వం రద్దు చేసిన 27 పథకాలను అమలు చేయాలని కోరుతూ నాయకులు ఇంటింటి ప్రచారం చేపట్టారు. వైసీపీ ప్రభుత్వం నాలుగున్నర సంవత్సరాల పాలనలో రద్దయిన పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు. దళితుల సంక్షేమం కోరుకునేది టిడిపి, జనసేన కూటమి మాత్రమే అన్నారు. సంక్షేమ పథకాలను రద్దు చేయడం వల్ల అనేకమంది దళితులు అన్యాయానికి గురవుతున్నారని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో దళితులంతా టిడిపి జనసేన వైపే ఉంటారని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్లమెల్లి వెంకటరావు, ముప్పిరి సత్యనారాయణ, కొండేటి జీవరత్నం, మైగాపుల శ్రీను, జనసేన నాయకులు పితాని వెంకట్, ఉన్నమట్ల ప్రేమ్ కుమార్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# అల్ ఇండియా మహా సభలు జయప్రదం చేయాలి




వేలేరుపాడు:జనవరి 20 ప్రభాత వార్త : సిపిఐ ఎం ఎల్ ప్రజాపంథా జంగారెడ్డిగూడెం డివిజన్ కమిటీ సమావేశం వేలేరుపాడు పార్టీ కార్యాలయం లో జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎం ఎల్ ప్రజాపంద, పిసిసి ఎమ్మెల్ రెవల్యూషనరీ ఇన్సివేటివ్ పార్టీలు ఐక్యం కావాలని నిర్ణయించాయి. ఈ మూడు పార్టీలు కలిసి ఆల్ ఇండియా పార్టీగా ఏర్పడుతున్నాయి. పార్టీ పేరును మాస్ లైన్ పేరుతో నడపాలని నిర్ణయించాయి. ఈ సందర్భంగాతెలంగాణ రాష్ట్రం ఖమ్మంలో2024 మార్చ్ 3వ తేదీన వేలాది మందితో బహిరంగ సభ 14 రాష్ట్రాల నుండి 300 మంది ప్రతినిధులతో ఆల్ ఇండియా మహాసభలు జరపాలని నిర్ణయించాయి. సబల కార్యక్రమం విజయవంతం కోసం ఒక ఆహ్వాన సంఘాన్ని ఏర్పాటుచేయాలనిరాష్ట్ర కమిటీ నిర్ణయించింది. మూడవ తేదీన జరిగే బహిరంగ సభకు కామ్రేడ్ సిపిఐ ఎం ఎల్ ప్రజా పందా తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, సిపిఐ ( ఎంఎల్ ఆర్ ఐ ) కార్యదర్శి ప్రదీప్ సింగ్ ఠాగూర్, పిసిసి సిపిఐ ఎం ఎల్ కార్యదర్శి సుభాష్ దేవ్, సిపిఐ ఎం ఎల్ ప్రజాపంధ రాష్ట్ర సెక్రటరీ సభ్యులు రామచంద్ర, రమక్క, రాయల చంద్రశేఖర్, గోకినపల్లి వెంకటేశ్వరరావు, గుమ్మడి నరసయ్యలు ఉపన్యాసాలుగా ఉంటారు. సభకు కచ్చల రంగారెడ్డి అధ్యక్షులుగా ఉంటారు.

# అభివృద్ధి, సంక్షేమమే మా ధ్యేయం...
## - విప్ గ్రంధి శ్రీనివాస్



భీమవరం జనవరి 20 ప్రభాతవార్త అభివృద్ధి, సంక్షేమమే తమ ధ్యేయంగా పనిచేస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. భీమవరంలో శనివారం పలు అభివృద్ధి కార్యక్రమాలను ఆయన ప్రారంభించి విలేకరులతో మాట్లాడారు. ముందుగా 34 వ వార్డులో 20 లక్షల 50 వేల నిధులతో సీత టవర్స్ నుండి గోపికృష్ణ టవర్ వరకు, ఎస్ ఆర్ కె ఆర్ రోడ్డు నుండి ఏ ఎస్ ఆర్ కళ్యాణ మండపం వరకు నిర్మించిన బీటీ రోడ్డును ఆయన ప్రారంభించారు. అనంతరం 35వ వార్డులో 19 లక్షల50 వేల నిధులతో ఆదర్శనగర్ రెండవ వీధి నుండి వంశీకృష్ణ నగర్ లోని కాస్మో క్లబ్ వెనుక వరకు నిర్మించిన సిసి రోడ్డును ఆయన ప్రారంభించారు. తదుపరి 35వ వార్డులో 29 లక్షల 50 వేల నిధులతో ఉండి రోడ్డు నుండి వి ఎస్ ఎస్ గార్డెన్స్ వరకు నిర్మించిన బీటీ రోడ్డును, 36వ వార్డులో 10 లక్షల 50 వేల నిధులతో సత్యవతి నగర్ టౌన్ స్టేషన్ కాంపౌండ్ వాల్ నుండి ఎలక్ట్రికల్ సబ్ స్టేషన్ వరకు నిర్మించిన సిసి రోడ్డును, 37వ వార్డులో 23 లక్షల 50 వేల నిధులతో నిర్మించిన బీటీ రోడ్డును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నాలుగున్నర ఏళ్లుగా భీమవరం పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. ముఖ్యంగా భీమవరం పట్టణంలో ఇప్పటి వరకు చూస్తే దాదాపుగా 100 కోట్లకు నిధులు పైబడి అభివృద్ధి పనులు చేయడం జరిగిందన్నారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో తాను భీమవరంలో 100 పడకల ఆసుపత్రి కోసం ప్రతిపాదనలు చేశానని, నేడు ఆయన తనయుడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నాలుగు ఎకరాలలో 100 పడకల ఆసుపత్రి నిర్మాణాన్ని చేపట్టడం జరిగిందన్నారు. యనమదుర్రు డ్రైన్ పై నిరుపయోగంగా ఉన్న వంతెనలకు అప్రోచ్ రోడ్ల నిర్మాణానికి 36 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని ప్రస్తుతం టెండర్ ప్రక్రియ జరుగుతుందని త్వరలోనే పనులు కూడా ప్రారంభించడం జరుగుతుందన్నారు. కంపోస్ట్ యార్డు కు ఆరున్నర ఎకరాల భూమిని సేకరించిన తో పాటు అక్కడికి వెళ్లేందుకు రోడ్డు నిర్మాణానికి కూడా చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు. అభివృద్ధి అనేది ఒక బాధ్యతగా తీసుకుని పనిచేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. వేరువేరుగా జరిగిన ఈ కార్యక్రమాలలో ఎంపీపీ పేరిచర్ల విజయ నర్సింహరాజు , మున్సిపల్ మున్సిపల్ కమిషనర్ ఎం శ్యామల, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ కామన నాగేశ్వరరావు, గాదిరాజు సుబ్రహ్మణ్యరాజు, ఏఎస్ రాజు, నడింపల్లి అప్పలరాజు, చిలుకూరి బోసురాజు, ,గొట్టుముక్కల రామకృష్ణంరాజు, సీతారామరాజు, చెన్ను చంటి, కొప్పర్తి వీర రాఘవులు, రేవూరి గోగిరాజు, పత్తి నరసింహారావు, దంతులూరి లక్ష్మీపతి రాజు, నాగదుర్గ, చిన్నమిల్లి వెంకటరాయుడు తిరుమాని రాము, మండలి నరేంద్ర, చింతలపాటి సుబ్రమణ్య రాజు, ముదునూరి స్వాతి సుబ్బరాజు, అడపా బాబ్జి, గొట్టుముక్కల సుబ్బరాజు, పూజారి రంగ, ముత్యాల బుజ్జి మానేపల్లి నాగన్న బాబు,తదితరులు పాల్గొన్నారు .

# ప్రయాణం సురక్షితం, సుఖప్రదం కావాలి
## జిల్లా ఎస్.పి యు.రవి ప్రకాష్.

భీమవరం జనవరి 20 ప్రభాతవార్త : ప్రయాణం సురక్షితం, సుఖప్రదం కావాలని జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ యు.రవి ప్రకాష్ అన్నారు. 35వ జాతీయ రహదారి భద్రతా మాసొత్సవాలను జిల్లా ఎస్పీ శనివారం ఎస్పీ కార్యాలయంలో భద్రతా మాసొత్సవాల కరపత్రాలు, గోడ ప్రతులు, బ్యానర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ యు.రవి ప్రకాష్ మాట్లాడుతూ ఈ నెల 20వ తేదీ నుండి ఫిబ్రవరి 19 వ తేదీ వరకు రహదారి భద్రతా మాసొత్సవాలు జరుగుతాయన్నారు. రహదారి భద్రతపై ప్రతి ఒక్కరూ విధిగా అవగాహన కలిగి ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. రహదారి భద్రత నియమాలు పాటించాలని, కుటుంబాన్ని, ఆత్మీయులను గుర్తు పెట్టుకోవాలని, డ్రైవింగ్ చేసేటప్పుడు పూర్తి అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. జిల్లా రవాణా అధికారి టి.ఉమా మహేశ్వరరావు మాట్లాడుతూ రహదారి భద్రతా మాసొత్సవాలలో భాగంగా నిర్దేశిత తేదీలలో వివిధ కార్యక్రమాలను చేపడుతున్నట్లు చెప్పారు. అవగాహనా సదస్సులు, ర్యాలీలు , వర్క్ షాప్ లు, స్టూడెంట్స్ కు క్విజ్లు, మెడికల్ క్యాంపులు, స్కూల్ బస్సు మరియు వివిధ క్లాస్ ఆఫ్ వెహికల్ గల వాహన చోదకులకు శిక్షణ ఇవ్వడం, కాలేజీ స్టూడెంట్స్ తో వంటి కార్యక్రమములు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం వలన అనర్థాలు, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం వలన అనర్థాలు, హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగంపై ద్విచక్ర వాహన ర్యాలీ, ఆపదలో ఆదుకునే చట్టాలపై అవగాహన, ఆటోమొబైల్ డీలర్లను భాగస్వామ్యం చేస్తూ ఆటో డ్రైవర్లకు అవగాహన, మోటారు వాహనాల చట్టం క్రిం




కార్యక్రమములో మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్లు సిహెచ్ వెంకట రమణ, కె.ఎస్.ఎన్. ప్రసాద్, అసిస్టెంట్ మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్లు ఎం. రవి కుమార్, ఎన్.ఎల్.ఎస్ లక్ష్మి, అసిస్టెంట్ మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

# వరిలో శిక్షణ మరియు సందర్శన కార్యక్రమం



పెనుమంట్ర, జనవరి–20, ప్రభాతవార్త: మండలంలోని మారుటేరు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం నందు శిక్షణ మరియు సందర్శన కార్యక్రమం సహ పరిశోధనా సంచాలకులు డా.ఎం.భరతలక్ష్మి అధ్యక్షత శనివారం జరిగింది. ముఖ్య అతిథిగా జిల్లా వ్యవసాయ అధికారి జెడ్. వెంకటేశ్వరరావు విచ్చేసారు. ఈ సందర్భంగా డా ఎం.భరతలక్ష్మి మాట్లాడుతూ జిల్లా లో కేవలం 40%--%50 శాతం విస్తీర్ణంలోనే నాట్లు పూర్తి అయ్యాయని అన్నారు. ఫిబ్రవరి మొదటి వారానికి మొత్తం వారి నాట్లు పూర్తి కావొచ్చని ఆశాభావం వ్యక్తం చేసారు. గత దాళ్వా లో రైతులు ఎదుర్కొన్న కాండం తొలిచే పురుగు, సల్ఫైడ్ విషప్రభావం, బాక్టీరియా ఆకు ఎండు తెగుళ్ళ పై వ్యవసాయ అధికారులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ దాళ్వా లో కొన్ని మండలాలలో రైతులు సాగుచేస్తున్న ఆర్.ఎన్.ఆర్ 15048 రకాన్ని రైతులు, శాస్త్రవేత్తలు ఎప్పటికప్పుడు సందర్శించి తగిన సూచనలు చేయాలని తెలిపారు. మారుటేరు పరిశోధనా స్థానం నుండి విడుదల చేయబడిన నూతన రకాలపై క్షేత్ర పరిశీలనలు చేపట్టాలని, దానికి కావలసిన విత్తనాలను మేము అందిస్తామని తెలిపారు. జిల్లా వ్యవసాయ అధికారి జెడ్ వెంకటేశ్వర రావు మాట్లాడుతూ దాళ్వాలో 115-120 రోజుల్లో కోతకు వచ్చే మధ్యస్థ రకాలను రూపొందించవలసిన భాధ్యత శాస్త్రవేత్తలపై ఉన్నదని అన్నారు. అదే విధంగా సార్వాలో 140 రోజుల కాలపరిమితి కలిగిన రకాలను రూపొందించాలని కోరారు. అంతేకాక గత సార్వాలో పాలకొల్లు వ్యవసాయ డివిజన్ లో ఆశించిన తెల్ల దోమ పై వ్యవసాయ అధికారులు, రైతులకు ఎప్పటికప్పుడు అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని కోరారు. తదుపరి డా.టి.శ్రీనివాస్, ప్రధాన శాస్త్రవేత్త (వరి) మాట్లాడుతూ ఈ దాళ్వాలో రైతులు ఎక్కువగా ఎం.టి.యు 1121 సాగుచేస్తారు కాబట్టి, ఆ రకానికి ఆశించే కాండం కుళ్ళు తెగులు, బాక్టీరియా ఆకు ఎండు తెగులు "క్రెసెక్ దశ" పై రైతులకు ముందుగానే అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ సహాయ వ్యవసాయ సంచాలకులు, మండల వ్యవసాయ అధికారులు వారి డివిజన్ లలో ఉన్న వ్యవసాయ పరిస్థితులను తెలియజేశారు. శాస్త్రవేత్తలు, విస్తరణ అధికారుల సందేహాలను నివృత్తి చేసారు.

# ఆయుధ ఫ్యాక్టరీ గ్రామసభను వ్యతిరేకించిన గిరిజనులు



జీలుగుమిల్లి, జనవరి–20, ప్రభాతవార్త: మండలంలోని వంకావారి గూడెం గ్రామంలో నూతనంగా నిర్మించబోయే నేవీ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ నిర్మాణం కొరకు స్థానిక పంచాయతీ వద్ద ఏర్పాటు చేసిన గ్రామసభ తీర్మానాన్ని అడ్డుకున్నారు. ప్రజాభిప్రాయ సేకరణ లో భాగంగా మొదటిసారి గ్రామసభ గత నెల 12వవ తేదీన నిర్వహించగా ఆయుధ కర్మాగారం వద్దంటూ తీర్మానం చేశారు. శనివారం రెండోసారి గ్రామ సభ గ్రామ సర్పంచ్ కుంజ పార్వతి అధ్యక్షతన జరిగిన గ్రామసభను జీలుగుమిల్లి తాసిల్దార్ సుందర్ సింగ్ జంగారెడ్డిగూడెం తాసిల్దార్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి ఎస్ కె కాజా బాబు ప్రజాభిప్రాయ సేకరణకు గ్రామసభ నిర్వహిస్తుండగా వంకావారి గూడెం పంచాయతీలోని గిరిజనులు ఆదివాసి సేన రాష్ట్ర అధ్యక్షుడు మడక వెంకటేశ్వరరావు, గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు తెల్లం రామకృష్ణ, ప్రజా సంఘాల నాయకులు తమ పంచాయతీలో నేవీ ఆర్డినెన్స్ (మందు గుండు సామాగ్రి) కర్మాగారాన్ని నిర్మించవద్దని పంచాయతీ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఇందుకు అధికారికంగా పంచాయతీ రిజిస్టర్లో సంతకాల తో స్టాంపులు వేసి ఇవ్వాలని తాసిల్దార్ కారుకు అడ్డంగా కూర్చుని నిరసన వ్యక్తం చేశారు ఒకోనాక సందర్భంలో పోలీసులు వారికి నచ్చ చెప్పినప్పటికీ కూడా మా వద్దకే వచ్చి సంతకాలు పెట్టి, స్టాంపులు వేయాలని గిరిజన డిమాండ్ చేశారు.

# అంగన్వాడీల సమ్మె నలభై రోజులు




అంగన్వాడీల సమ్మె పరిష్కారం కాలేదు. నరసాపురంలో సిఐటియు ఆధ్వర్యంలో రాస్తారోకో జరిపారు. ప్రభాతవార్త నరసాపురం



# ఆ అయిదేళ్లు జాగ్రత్త..

పిల్లల బంగారు భవిష్యత్తుకి బాల్యమే పునాదంటారు. అందుకే మొదటి అయిదేళ్లూ చాలా కీలకం. ఈ దశలోనే వారి ఎదుగుదల అంతా పూర్తవుతుంది. ఈ సమయంలో వారిపై ప్రభావం చూపే అంశాలనేకం. వాటి విషయంలో జాగ్రత్తగా ఉండాలి. అవేంటంటే..

**వాతావరణం..** పిల్లల ఆరోగ్యంగా ఎదగాలని బలమైన ఆహారం ఇవ్వడానికి ప్రాధాన్యం ఇస్తుంటాం కదా!కానీ చుట్టూ ఉండే వాతావరణం కూడా వారిపై ప్రభావం చూపుతుంది. గాలి, శబ్ద కాలుష్యాలు, గుమగూడిన జనం, వంటివి పిల్లల ఎదుగుదలపై దుష్ప్రభావాలు ఊపుతాయని తాజా పరిశోధనలు వెల్లడించాయి. అందుకే అయిదేళ్లలోపు పిల్లలకు ఇంటి వాతావరణంలోనే కాదు..బయటకు, అవతలివాళ్లూ సానూలంగా స్పందిస్తారు. వీలైనంతవరకూ కోపం, అరవడం వగైరాలకు దూరంగానూ ఉండాలి. ఈ తీరుతో పిల్లలు ఆరోగ్యకరమైన వాతావరణంలో పెరగగలుగుతారు.

**కాలుష్యం...** వాహనాలు, పరిశ్రమల నుంచి విడుదలయ్యే టాక్సిన్లు నాడీవ్యవస్థ మీద దీర్ఘకాలంలో దుష్ప్రభావం చూపుతాయి. అంతేకాదు..ఆస్తమా వంటి శ్వాసకోస సంబంధిత వ్యాధులకీ దారితీస్తాయి. అందుకే అలాంటి వాతావరణానికి దూరంగా.. సాధ్యమైనంత వరకు పచ్చదనం చుట్టూ ఉండేలా చూసుకోవాలి. రణగొణ ధ్వనులు లేని, కాలుష్య రహిత ప్రదేశాలకే ప్రాధాన్యం ఇవ్వాలి. అప్పుడేపిల్లల్లో శారీరక, మానసిక ఎదుగుదల సరిగా ఉంటుంది.

విహారాలకు వెళుతున్నా అక్కడి పరిస్థితులను క్షుణ్ణంగా గమనించుకోవాలి.

**ఇరుగుపొరుగు...** చెబితే కాదు..గమనించడం ద్వారానే చిన్నారులు ఎక్కువగా నేర్చుకుంటారు. కుటుంబ సభ్యులతోపాటు ఇరుగుపొరుగు ప్రభావం కూడా పిల్లలపై ఎక్కువేనట. అందుకే ముందు మీరు చుట్టుపక్కల వాళ్లతో సత్సంబంధాలు మెరుగుపరచుకోండి. చిరునవ్వుతో అందరినీ పలకరించండి.

# రికార్డు పుటల్లోకి సాహస నారి !

**మైనస్ 50 డిగ్రీల ఉష్ణోగ్రత, గంటకు 60 కిలోమీటర్ల వేగంతో వీచే శీతల గాలులు, ఎటుచూసినా మంచు తప్ప మనిషి కానరాడు. మరి, ఇలాంటి చోట నడవడమే ఓ సవాలనుకుంటే.. ఎన్నో సాహసాలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తున్నారు బ్రిటిష్ ఆర్మీ ఆఫీసర్ హర్‌ప్రీత్ చాందీ. భారత సంతతికి చెందిన ఆమె.. అంటార్కిటికాను ఒంటరిగా చుట్టూస్తూ ఇప్పటికే పలు అరుదైన ఘనతలు సాధించారు. తాజాగామరో కొత్త రికార్డును తన ఖాతాలో వేసుకున్నారు. మంచు ఖండంలో కేవలం 31 రోజుల్లోనే 1,130 కిలోమీటర్ల దూరం ఒంటరిగా, అత్యంత వేగంగా స్కీయింగ్ చేసిన తొలి మహిళగా రికార్డులకెక్కారు చాందీ. మహిళలు గట్టిగా అనుకుంటే అసాధ్యమనేదే ఉండదని నిరూపించడమే తన సాహస యాత్రల లక్ష్యం అంటోన్న ఈ ఆర్మీ ఆఫీసర్ గురించి కొన్ని ఆసక్తికర విశేషాలు తెలుసుకుందాం..**

ఓ వైపు వృత్తిని ప్రేమిస్తూ.. మరోవైపు తమ ప్రవృత్తులకు పదును పెడుతుంటారు కొంతమంది మహిళలు. హర్‌ప్రీత్ చాందీ కూడా ఇదే కోవకు చెందుతారు. భారత సిక్కు కుటుంబానికి చెందిన ఆమె కుటుంబ సభ్యులు బ్రిటన్‌లో స్థిర పడ్డారు. దాంతో చాందీ కూడా అక్కడే పుట్టారు. పెద్దయ్యే క్రమంలో సాహసాలపై మక్కువ పెంచుకున్న ఆమె. 2007 లో బ్రిటిష్ ఆర్మీలో చేరారు. ప్రస్తుతం అక్కడి 'ప్రాంతీయ పునరా వాస కేంద్రం'లో ఫిజియోథెరపిస్ట్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. ఈ క్రమంలో గాయపడిన సైనికులు, అధికారులకు శిక్షణ ఇవ్వడం, పునరావాసం కల్పించడం ఆమె విధి.

**ఆమె రికార్డు బద్దలు ....** ఇలా వృత్తిపరంగానే కాదు.. వ్యక్తిగతంగానూ అరుదైన సాహసాలు చేస్తూ మహిళల్లో స్ఫూర్తి నింపాలని లక్ష్యంగా పెట్టుకున్నారు చాందీ. ఈ ఆలోచనతోనే మంచు ఖండం అంటార్కిటికాను చుట్టేస్తూ అనితర సాధ్యమైన రికార్డులు సృష్టిస్తున్నారామె. తాజాగా మరో రికార్డును తన సిగలో చేర్చుకున్నారు చాందీ. అంటార్కిటికాలోని హెర్క్యులస్ ఇన్‌లెట్ నుంచి దక్షిణ ధృవం వరకు.. సుమారు 1.130 కిలోమీటర్ల దూరాన్ని కేవలం 3 రోజుల 13 గంటల 19 నిమిషాల్లో నడిచారామె. దీంతో అటార్కిటికాలో ఒంటరిగా, అత్యంత వేగంగా స్కీయింగ్ చేసిన తొలి మహిళగా చరిత్రకెక్కారు చాందీ. నవంబర్ 26తో తాను మొదలుపెట్టిన ఈ సాహసయాత్రను డిసెంబరు 28తో పూర్తి చేశారు. దీంతో కెనెడా మహిళ కరోలిన్ కొటె రికార్డును బద్దలుకొట్టారు చాందీ. ఈ దూరాన్ని 33 రోజుల్లో పూర్తిచేశారు. నేను చేసిన గత సాహసపాల కంటే ఇది భిన్నమైంది. ఎందుకంటే ఇది వేగంతో ముడిపడి ఉంది. దీనికి తోడు ఇక్కడి ప్రతికూల వాతావరణ పరిస్థితులు ప్రతిక్షణం నాకు సవాలుగా మారాయి. వాటిని ఎదుర్కొంటూ, 75 కిలోల స్లెడ్జ్ (అత్యవసర వస్తువుల, ఆహార పదార్థాలతో కూడిన ప్యాకింగ్)ను లాగుతూ రోజులో సగటున



12-13 గంటలు నడిచేదాన్ని. గత రికార్డును బద్దలు కొట్టాలన్న లక్ష్యంతోనే యాత్ర ప్రారంభించా. అనుకున్నది సాధించినందుకు చాలా సంతోషంగా ఉంది. అంటూ తన ఆనందాన్ని పంచుకున్నా చాందీ.

**సాహసాలతో సహవాసం !.....** సాహసాలతోనే సహవాసం చేసే ఈ ఆర్మీ డాక్టర్. గతంలోనూ పలు అరుదైన రికార్డులకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచారు. ఈ క్రమంలోనే అల్ట్రా మారథాన్స్‌లో భాగంగా సహారా ఎడారిని చుట్టేశారు. ఇక అంటార్కిటికాను చుట్టేయాలన్న లక్ష్యంతో 2022లో దక్షిణ ధృవానికి చేరుకొని.. ఒంటరిగా ఈ సాహస యాత్ర పూర్తిచేసిన మొదటి వర్ణ మహిళ (శ్వేత జాతీయురాలు కాని మహిళ)గా చరిత్ర సృష్టించారు. ఈ మంచు ఖండంలో ఒంటరిగా, ఎవరి సహాయం లేకుండా.. అత్యధిక దూరం ప్రయాణించిన తొలి మహిళగా, తొలి వ్యక్తిగా రెండు గిన్నిస్ రికార్డులు తన సొంతం చేసుకున్నారామె. ఇక తాజాగా అత్యధిక వేగంగా అంటార్కిటికాలో స్కీయింగ్ చేసి మరోసారి రికార్డు పుటల్లోకి ఎక్కారీ సాహసనారి. ఇలా తాను చేసే సాహస ప్రయాణాల్ని లైవ్ మ్యాప్‌లతో పాటు, వాయిస్ బ్లాగ్‌లు, ఫొటోలు, వీడియోల రూపంలో ఎప్పటికప్పుడు సోషల్ మీడియాలో పంచుకుంటారు చాందీ.

**కఠోర సాధనతోనే సాధ్యమైది ....** అంటార్కిటికా వంటి మంచు ఖండానికి ఎదురీదాలంటే.. ఎందుకు ముందు నుంచే కఠోర సాధన చేయాల్సి ఉంటుంది. చాందీ కూడా నెలల పాటు శ్రమించి ఈ సాహస యాత్రలకు సిద్ధపడుతుంటారు. ఇందుకోసం ఫ్రెంచ్ ఆల్ప్స్ పర్వతాల్లో నైపుణ్యాలు నేర్చుకున్నారామె. ఐస్‌ల్యాండ్ కొండపై నడిచారు. అంతేకాదు. గ్రీన్‌ల్యాండ్ ఐస్ షీట్‌పై సుమారు 27 రోజులపాటు గడిపారు. వీటికి తోడు స్లెడ్జింగ్ అలవాటు చేసుకోవడానికి అధిక బరువున్న టైర్‌ను నడుముకు కట్టుకొని లాగడం ప్రాక్టీస్ చేశారు. ఒక్కమాటలో చెప్పాలంటే.. ఇలాంటి కఠోర సాధనే తనను ధైర్యంగా ముందుకు నడిపిస్తుందంటున్నారు చాందీ.

**ఏదైనా సాధించగలం...** మన మనసులో ఎన్నో ఆలోచనలుంటాయి. సాహసాలు చేయాలన్న తపన ఉంటుంది. కానీ 'అది నా వల్లేం అవుతుంది.' అనుకుంటారు చాలామంది. కానీ స్వీయ నమ్మకం ఉంటే ఎంత కష్టమైన పనైనా సునాయాసంగా పూర్తి చేసేయచ్చంటున్నారు చాందీ. నేను వృత్తిని ఎంతగా ప్రేమిస్తానో.. సాహసాలనూ అంతకంటే ఎక్కువగా ఆరాధిస్తాను. అంటార్కిటికాను చుట్టేయాలన్న ఆలోచన కొన్నేళ్ల క్రితమే వచ్చింది. అయితే ఆ సమయంలో ఇది నా వల్ల అవుతుందా అనిపించింది. కానీ అదే ఆలోచనతో మన చుట్టూ గిరిగీసుకోవడం కరక్ట్ కాదని ఆ తర్వాత తెలుసుకున్నా. ఏదైనా చేయగలిగే సత్తా మన సొంతం. అది సాధ్యం కావాలంటే ముందు మనల్ని మనం నమ్మాలి. అంటూ మహిళల్లో ధైర్యాన్ని, స్ఫూర్తిని నూరిపోస్తున్నారీ లేడీ ఆఫీసర్. తన అసలు పేరు కంటే 'పోలార్ ప్రీత్'గానే ప్రపంచ వ్యాప్తంగా చాందీ.. విమెన్ ఇన్ డిఫెన్స్ అవార్డ్స్-2022లో భాగంగా ఉమన్ ఆఫ్ ది ఇయర్ పురస్కారాన్ని అందుకున్నారు.





# ఈ అలవాట్లకు గుడ్‌బై చెబితే మంచిది..

**పెళ్లి, పిల్లలు.. కారణం ఏదైనా విరామ తర్వాత కెరియర్ తిరిగి మొదలు పెట్టాలంటే మనసులో ఎన్నో అనుమానాలు. ఇవి ఆత్మవిశ్వాసాన్ని దెబ్బ తీస్తాయి. కెరియర్‌లో వెనకబడేట్టు చేస్తాయి. కొన్ని అలవాట్లు.. ఆలోచనలకు గుడ్‌బై చెబితే అనుకున్న విధంగా ఉన్నత స్థానానికి చేరుకోవచ్చంటున్నారు నిపుణులు.**

విరామం తర్వాత ఉద్యోగంలో చేరడానికి చాలామంది అధైర్యపడుతుంటారు. వెనకడుగు వేస్తారు. అలాకాకుండా వెళ్లానుకుంటున్న రంగంపై అవగాహన పెంచుకొని, నైపుణ్యాలు సంపాదించుకోవాలి. మార్పు అనగానే భయపడపోకుండా యథాతథంగా స్వీకరించడానికి సిద్ధంకండి. మొదట్లో ఇబ్బంది పడ్డా.. కొన్నాళ్ల తర్వాత దీనికే ఇత భయపడ్డానా అని నవ్వుకుంటారు. లక్ష్యం లేకుండా పనిచేయడం అంటే కళ్లకు గంతలు కట్టుకుని దారీతెన్నూ లేకుండా నడవడంలాంటిది. అలా కాకుండా అ అయిదేళ్లలోపు పదోన్నతి పొందాలి. ఇన్ని ప్రాజెక్టులు పూర్తిచేయాలని లక్ష్యాలు పెట్టుకోండి. దాన్ని చేరుకోవడానికి మిమ్మల్ని మీరు మోటివేట్ చేసుకుంటూ పనిచేయండి. వైఫల్యాలెదురైనా అవి సహజమే అనుకొని మళ్లీ మీ ప్రయత్నం మీరు చేయండి. క్రమంగా అనుకున్న స్థాయికి చేరుకుంటారు. ఇబ్బందులెన్నెదురైనా అనుకున్నది సాధించేవరకు ప్రయత్నం విరమించకూడదని ఉన్నతస్థానాల్లోని మహిళలు తమ అనుభవాల్ని చెబుతుంటారు.

అది నూటికి నూరుపాళ్లూ నిజం. జట్టు సభ్యుల్లో ఆత్మస్థైర్యాన్ని నింపాల్సిన నాయకత్వ బాధ్యతలు ఇస్తే.. అసాధ్యం.. నావల్ల కాదు వంటి మాటలు అనొద్దు. ఇలా మాట్లాడటం వల్ల సభ్యులం దరిలోనూ అపనమ్మకం ఏర్పడుతుంది. ప్రతికూల ఆలోచ నలు, ఆత్మన్యూనతలను తరిమేయడాన్ని సాధనతో సాధించండి. ❑

**చెలి చిట్కా** మందారపూలను తైలంగా చేసి తలకు రాసుకుని అర గంట తర్వాత స్నానం చేస్తే తలలోని చుండ్రు పోతుంది.



# చలిలో వెచ్చని చిరుతిళ్లు

**చల్లచల్లటి సాయంత్రం వేళ వెచ్చవెచ్చటి చిరుతిళ్లు తింటూ వేడివేడిగా టీ తాగుతుంటే.. ఈ నిమిషం ఇలా ఆగిపోతే బాగుండు అనిపించదా చెప్పండి? తరచూ తినే పకోడీలూ, సమోసాలకు బదులు.. ఆదివారం పూట ఈ ఘుమఘుమలాడే ప్రత్యేక స్నాక్స్ చేసి చూడండి. ఇంటిల్లిపాదీ ఆనందించండి !**

## మద్దూర్ వడ

**కావలసినవి :** బియ్యప్పిండి, ఉల్లి తరుగు-అర కప్పు చొప్పున, ఉప్మా రవ్వ, మైదాపిండి-పావు కప్పు చొప్పున, పచ్చిమిర్చి-3, వెన్న-టేబుల్ స్పూన్, కొత్తిమీర తరుగు-2 టేబుల్ స్పూన్లు, ఇంగువ-చిటికెడు, కరివేపాకు-2 రెబ్బలు, ఉప్పు-అర చెంచా, నూనె-తగినంత.

**తయారీ :** ఒక వెడల్పు పాత్రలో బియ్యప్పిండి, ఉల్లి తరుగు, ఉప్మారవ్వ, మైదాపిండి, సన్నగా తరిగిన పచ్చిమిర్చి, కొత్తిమీర తరుగు, కరివేపాకు, ఉప్పు, ఇంగువ, వెన్న, తగినన్ని నీళ్లు వేసి, చపాతీ పిండిలా కలపాలి. పిండిని బాగా మర్దించి చిన్న ఉండలుగా తీసుకుని, చేత్తో అప్పాలుగా ఒత్తుకుని కాగుతున్న నూనెలో బంగారు రంగు వచ్చేదాకా వేయించాలి అంతే.. కరకరలాడుతూ నోరూరించే 'కర్నాటక మద్దూర్ వడలు' తయారైపోతాయి. తిని ఆనందించడమే తరువాయి. ఇవి కొబ్బరి లేదా పుదీనా పచ్చడితో మరింత బాగుంటాయి.



## కుర్థి పొంగనాలు

**కావలసినవి :** నూనె-2 చెంచాలు, ఆవాలు, జీలకర్ర-చెంచా చొప్పున, కరివేపాకు రెబ్బలు-రెండు, క్యారెట్ తురుము, ఉల్లితరుగు-అర కప్పు చొప్పున, కొబ్బరి తురుము- రెండు టేబుల్ స్పూన్లు, పచ్చిమిర్చి-3, చిక్కటి దోశ పిండి లేదా ఇడ్లీపిండి-3 కప్పులు, ఇంగువ పావు చెంచా, కారం-చెంచా, నూనె ఉప్పు-తగినంత కొత్తిమీర తరుగు-పావు కప్పు.

**తయారీ :** కడాయిలో నూనెకాగాక.. ఆవాలు, జీలకర్రవేయాలి ఆవాలు చిటపటలాడాక కరివేపాకు రెబ్బలు, ఉల్లితరుగు, పచ్చిమిర్చి ముక్కలు, క్యారెట్ తురుము వేయాలి. అవి కాస్త వేగాక కొబ్బరి తురుము వేసి ఒక నిమిషం వేయించి దించేయాలి. దోశ లేదా ఇడ్లీ పిండిలో వేయించిన మిశ్రమం, కొత్తిమీర తరుగు, కారం, ఉప్పు, ఇంగువ వేసి కలపాలి. పొంగనాలు పాన్ గుంటల్లో కాస్త నూనె, సిద్ధంగా ఉన్న పిండిని గరిటెడు చొప్పున వేసి మూత పెట్టాలి. రెండు వైపులా కాలనిచ్చి తీసేస్తే సరిపోతుంది.



## పొటాటో చీజ్ బాల్స్



**కావలసినవి :** చీజ్-200 గ్రా, బంగాళదుంపలు-3, మయోనీస్-చెంచా, మిరియాల పొడి, పార్స్లీ పొడి (కొత్తిమీర తరహా ఆకు పొడి)- అర చెంచా చొప్పున మొక్కజొన్న పిండి, బ్రెడ్ పొడి-అర కప్పు చొప్పున, ఉప్పు-తగినంత, నూనె-వేయించేందుకు సరిపడా.

**తయారీ :** చీజ్‌ను చిన్న ముక్కలుగా కట్‌చేసి పక్కనుంచాలి. బంగాళదుంపలను ఉడికించి, పొట్టు తీసి చెంచా మయోనీస్, ఉప్పు మిరియాల పొడి, పార్స్లీ పొడి (కొత్తిమీర తరహా ఆకు పొడి) వేసి మెదపాలి. ఈ మిశ్రమాన్ని చిన్న ఉండలుగా తీసుకుని.. అరచేతిలో చిన్న రొట్టెలా ఒత్తి.. దాని మధ్యలో ఒక్కో చీజ్ ముక్కను ఉంచి, అంచులతో కప్పేసి బాల్స్ సిద్ధం చేసుకోవాలి. రెండు చిన్న పాత్రలు తీసుకుని, ఒకదాంట్లో మొక్కజొన్న పిండి, రెండో దాంట్లో బ్రెడ్ పొడి వేయాలి. ఒక్కో బాల్‌నూ రెండిట్లోనూ ముంచి తీయాలి. అన్ని టినీ అలా సిద్ధం చేశాక.. నూనెలో వేయిస్తే సరి.. రుచకరమైన పొటాటో చీజ్ బాల్స్ రెడీ ! ఇవి గ్రీన్ చెట్నీ లేదా టొమాటో సాస్‌తో తింటే మరింత టేస్టీగా ఉంటాయి.

## వెజిటబుల్ చాప్

**కావలసినవి :** మిరియాలు, సోంపు ధనియాలు, జీల కర్ర- అర చెంచా చొప్పున, యాలకుల-రెండు, దాల్చిన చెక్క-అంగుళం ముక్క, కారం, ఆమ్‌చూర్ పొడి-చెంచా చొప్పున, బ్లాక్ సాల్ట్-అరచెంచా, నూనె-తగినంత, పచ్చి మిర్చి-రెండు, క్యారెట్, బీట్‌రూట్ తరుగు-పావు కప్పు చొప్పు న, అల్లంవెల్లుల్లి ముద్ద-చెంచా, పంచదార-చెంచా, వేయించిన పల్లీలు-రెండు టేబుల్ స్పూన్లు, కొత్తిమీర తరుగు- చారెడు, బంగాళ దుంపలు-నాలుగు, కోటింగ్ కోసం : మైదా పిండి- అరకప్పు, మొక్కజొన్న పిండి, బ్రెడ్‌పొడి-పావు కప్పు చొప్పున.



**తయారీ :** ప్యాన్‌లో మిరియాలు, సోంపు, ధనియాలు, జీలకర్ర, యాలకులు, దాల్చినచెక్కలను సన్నసెగ మీద రెండు మూడు నిమిషాలు వేయించాలి. బంగారు రంగులోకి మారిన తర్వాత మంచి వాసన వస్తుంది. సెగ తీసేసి, చల్లారనిచ్చి గ్రైండ్ చేసి, ఆమ్‌చూర్ పొడి, కారం, బ్లాక్ సాల్ట్ కలపాలి. కడాయిలో ఒక టేబుల్‌స్పూన్ నూనె వేసి తాలింపు దినుసులు వేయాలి. అవి వేగిన తర్వాత పచ్చిమిర్చి ముక్కలు, క్యారెట్, బీట్‌రూట్ తరుగు, అల్లం వెల్లుల్లి ముద్ద వేసి వేయించాలి. రెండు నిమిషాల తర్వాత తయారుచేసుకున్న గరం మసాలా, పంచదార, వేయించిన పల్లీలు, కొత్తిమీర తరుగు, ఉడికించి పొట్టు తీసి మెత్తగా మెదిపిన బంగాళదుంపల ముద్ద వేయాలి. అన్నిటికీ మసాలా పట్టేలా కలియ తిప్పుతూ రెండు నిమిషాలుంచి దించేయాలి. మిశ్రమం చల్లారాక, చిన్న ఉండలుగా తీసుకుని చేత్తో మెదుపుతూ సిలిండర్ ఆకృతులుగా చేసుకోవాలి. కోటింగ్ కోసం ఒక పాత్రలో మైదా, మొక్కజొన్న పిండివేసి, కొన్ని నీళ్లతో పూతపిండి కలపాలి. అది మరీ జారుగా లేదా మరీ గట్టిగా ఉండకూడదు. మరోపాత్రలో బ్రెడ్ పొడి తీసుకోవాలి. వెజిటబుల్ చాప్స్‌ను ముందు పిండిలో, తర్వాత బ్రెడ్‌పొడిలో.. ఇలా రెండుసార్లు ముంచి తీయాలి. వాటిని కాగిన నూనెలో బంగారురంగు వచ్చేదాకా వేయించి కొద్దిగా ఉప్పు చల్లితే సరిపోతుంది. రెండుసార్లు కోటింగ్ ఇవ్వడం వల్ల మరింత క్రిస్పీగా ఉంటాయి. నూనెలో వద్దనుకుంటే అవెన్‌లో 200 డిగ్రీల వద్ద పావుగంట బేక్ చేయొచ్చు. చాప్స్ ఎక్కువుంటే. జిప్‌లాక్ కవర్లో ఉంచి ఫ్రిజ్‌లో పెట్టి, కావాలను కున్నప్పుడు వేయించుకోవచ్చు. వీటిని పశ్చిమ బెంగాల్ వాసులు మహా ఇష్టంగా తింటారు.

## క్రిస్పీ వెజ్ స్ప్రింగ్ రోల్స్



**కావలసినవి :** టొమాటో, బంగాళదుంప ముక్కలు, మైదా పిండి-అర కప్పు చొప్పున, క్యారెట్ ముక్కలు, పచ్చి బఠాణీలు, మొక్కజొన్న పిండి-పావు కప్పు చొప్పున, పచ్చిమిర్చి-2, శొంఠి పొడి, వెల్లుల్లి పొడి, కారం, పసుపు-పావుచెంచా చొప్పున, ఛాట్ మసాలా-చెంచా, కొత్తిమీర తరుగు-చారెడు, ఉప్పు-తగినంత, నూనె- వేయించేందుకు సరిపడా.

**తయారీ :..** కడాయిలో నూనె రెండు టేబుల్ స్పూన్లు వేసి ఉల్లి తరుగు వేయించాలి. అది కాస్త వేగాక.. పచ్చిమిర్చి, క్యారెట్ ముక్కలు, టొమాటో, బంగాళదుంప ముక్కఉ, వెల్లుల్లిపొడి, శొంఠి పొడి, కారం, ఉప్పు, పసుపు ఛాట్ మసాలా వేసి మధ్యలో కలియ తిప్పుతూ పది నిమిషాలు వేయించాలి. అవి వేగాక కొత్తిమీర తరుగు వేసి దించేయాలి. ఒక పాత్రలో మైదాపిండి, మొక్కజొన్న పిండి, కాస్త ఉప్పు, తగినన్ని నీళ్లతో పిండి కలపాలి. పెనం మీద పావు చెంచా నూనె వేసి, కంచెతో అడుగుభాగమంతా పరచుకునేలా చేసి, పిండిలో బ్రష్‌ను ముంచి అదుతూ మొత్తం సర్దాలి. కాస్త కాలగానే తీసేయాలి. ఇలా అతి పల్చటి రొట్టెలు తయారయ్యాక.. ఒక్కో దాని మీద వేయించిన కూరగాయల మిశ్రమం చెంచాడు వేయాలి. ముందు కుడి, ఎడమల్లో మడిచి తర్వాత కింది నుంచి పైకి రోల్ చేయాలి. మడిచేటప్పుడు రొట్టెలకు కాస్త పచ్చిపిండి రాస్తే. విడిపోకుండా రోల్స్ బాగా అంటుకుంటాయి. వీటిని కాగుతున్న నూనెలో వేయించుకుంటే సరి. రుచకరమైన క్రిస్పీ వెజ్ స్ప్రింగ్ రోల్స్' తయారైపోతాయి. ❑


## వారంలో ఒక రోజు..

వారంలో ఒక రోజు ఆహారంలో భాగంగా ఘన పదార్థాలను మానేసి, కేవలం ద్రవపదార్థాలను మాత్రమే తీసు కోవాలి. ఇలా చేస్తే, శరీరంలోని టాక్సిన్లు బయటకు పోతాయి. ఇందుకు నిమ్మరసం, మజ్జిగ, కొబ్బరి నీళు, తాజా పండ్ల రసాలు తాగాలి. అలాగే పండ్లు మాత్రమే తినడం వల్ల కూడా శరీరంలో మలినా లు వలు పలికి పోతాయి. ❑



# దేవుడి వాగ్దానం

కొత్త సంవత్సరంలో ప్రవేశించి అప్పుడే మూడో ఆదివారంలోకి ప్రవేశించాం. దేవుడి మహాకృపను బట్టి నూతన సంవత్సరంలోకి వచ్చాం. చాలామంది వాగ్దానాలను తీసుకునే ఉంటారు. మనం కూడా కొన్ని తీర్మాణాలు తీసుకుని ఉంటాం. ఈ సంవత్సరంలో బాగా ప్రార్థించాలి, మంచి ఆధ్యాత్మిక జీవితాన్ని అనుసరించాలి, దేవుడికి ఇష్టమైనవిధంగా జీవించాలి వంటి ఎన్నో ఆశయాలు, కోరికలు, తీర్మాణాలతో ప్రవేశించి ఉండవచ్చు. మంచి ఆధ్యాత్మిక జీవితాన్ని కలిగి ఉండాలంటే అది మన శక్తి, బలంపై ఆధారపడి కొనసాగించేది కాదు కానీ, దేవుడిపై పూర్తిగా ఆధారపడినప్పుడు మాత్రమే చేయగలం. మన విశ్వాసం దేవుడిపై పరిపూర్ణంగా ఉన్నప్పుడు, దేవుడిలో ఆనందంగా జీవించగలం. సరే, నూతన సంవత్సరంలో మనకు దేవుడు ఇచ్చిన వాగ్దానాలు నమ్మకమైనవి. 'దేవుని వాగ్దానములు ఎన్నియైనను అన్నియు క్రీస్తునందు అవునన్నట్టుగానే (ఆమేన్) యున్నవి గనుక మన ద్వారా దేవునికి మహిమ కలుగుటకై అవి ఆయన వలన నిశ్చయములై యున్నవి' (2 కొరంథీ 1:20). వాగ్దానాలను తీసుకున్న వారు, మొదటగా ఆ వాగ్దానాలను దేవుడే మనకు అనుగ్రహించాడని నమ్మాలి. అంతేకాదు ఆ వాగ్దానాన్ని ప్రతిరోజూ దేవుడి సన్నిధిలో ప్రార్థించాలి. వాటిని నిత్యం జ్ఞాపకం చేసుకుంటూ, విజ్ఞానం ద్వారా దేవుడికి విన్నవించుకుంటూ ఉండాలి. అప్పుడే ఆ వాగ్దానం మన జీవితంలో నెరవేరుతుంది. చాలామంది అదొక చిలకజోతిష్యంగా భావించి, అలా తీసుకుని, ఇలా చదివేసి, పక్కన పడేస్తుంటారు. తమకు అనుకూలంగా ఉంటే సంతోషిస్తారు. లేకపోతే మరొక వాగ్దానం తీసుకునేందుకు ప్రయత్నిస్తారు. కొందరు చాలాభక్తిశ్రద్ధలతో ఆ వాగ్దానాలను దేవుడి సన్నిధిలో ప్రార్థిస్తుంటారు. దేవుడు ఒక ఉద్దేశం, ప్రణాళిక మనపట్ల కలిగి ఉన్నాడు కాబట్టే, ముందుగానే మనల్ని బలపరిచేందుకు, ధైర్యపరి చేందుకు వాగ్దానం చేస్తాడు. బాధల్లో ఉన్నవారు అదొక సంతోషకరమైన వాగ్దానంగా భావించాలి. బంధకాల్లో, ఇబ్బందుల్లో, అనారోగ్యం బట్టి నిరాశలో ఉన్నప్పుడు మనల్ని ధైర్యపరిచేవి వాగ్దానాలే. కాబట్టి వాగ్దానం ఏదైనా దాన్ని పరిపూర్ణమైన విశ్వాసంతో దేవుడి సన్నిధిలో ప్రతిరోజూ గుర్తు చేసుకుంటూ, ప్రార్థించాలి. అప్పుడే ఆ వాగ్దానం మనజీవితంలో నెరవేరుతుంది. లేకపోతే ఎలా తీసుకున్నామో అలాగే మరచి పోతాం. ఆ వాగ్దానం మన జీవితంలో నెరవేరాలనే ఆశయంతో పట్టు దలతో దేవుడికి మొఱ్ఱపెట్టుకుందాం.



అంతర్వాణి

-పి.వాణిపుష్ప

# ఇంగ్లండ్ సిరీస్‌కోసం రింకూసింగ్‌కు పిలుపు!



**ముంబయి:** నయా ఫినిషర్ రింకూసింగ్‌కు టెస్టుజట్టులో ఎంట్రీ ఇచ్చే అవకాశం ఉంది. ఇంగ్లండ్ లయన్స్ జట్టుతోజరిగే రెండుమూడు అనధికారిక టెస్టులకు బిసిసిఐ ఇండియా ఏ జట్టును ప్రకటించింది. మూడో అ నధికారిక టెస్టుజట్టులో యువసంచలనం రింకూసింగ్‌కూడా ఉన్నాడు. రింకూతోపాటు తిలక్‌వర్మ, వాషింగ్టన్‌సుందర్, అర్షదీప్‌సింగ్‌లు ఎంపికయ్యారు. ఆఫ్ఘన్‌సిరీస్‌లో రింకూ, సుందర్, అర్షదీప్‌లు రాణించారు. చివరి టి20లో రోహిత్‌శర్మతోకలిసి రింకూసింగ్ జట్టును ఆదుకుని అందరిప్రశంసలు పొందాడు. మరోవైపు తిలక్‌వర్మ రంజీట్రోఫీలో హైదరాబాద్‌జ ట్టును నడిపిస్తున్నాడు. ఇంగ్లండ్ జట్టుతో జరిగే అనధికారిక టెస్టుమ్యాచ్‌ల్లో సత్తా చాటితే ఇంగ్లండ్‌తో జరిగే టెస్టుసిరీస్‌కు ఎంపికయ్యే ఛాన్స్ ఉంది. 25నుంచి ఇంగ్లండ్‌తో భారత్ ఐదు టెస్టుల సిరీస్ ఆడనున్న విషయం తెలిసిందే. తొలి మ్యాచ్ ఉప్పల్ వేదికగానే జరగనుంది. అయితే తొలిరెండు టెస్టులకు మాత్రమే టీమిండియాను ప్రకటించారు. చివరిమూడు టెస్టులకు ఎంపికచేయాలి. ఇండియా ఏ తరపున రాణించే ఆటగాళ్లకు ఈజట్టులో ఛాన్స్ రావచ్చు. మంచి ఫామ్‌లో ఉన్న రింకూ రెడ్‌బాల్ క్రికెట్‌లో కూడా సత్తాచాటితే టీమిండియా తరపున సుదీర్ఘఫార్మాట్‌లో అడుగుపెట్టవచ్చు. రింకూ ఇప్పటివరకూ 15 టి20లు రెండువన్డేలు ఆడాడు.మరోవైపు జూన్‌లోజరగనున్న టి20 ప్రపంచకప్‌కు ఆతడి ఎంపిక సుమారు ఖరారయింది. ఇప్పటికే కెప్టెన్ రోహిత్‌శర్మ కోచ్ రాహుల్ ద్రవిడ్‌లు సంకేతాలిచ్చారు. రెండో అనధికార టెస్టుకు భారత్ ఏజట్టులో అభిమన్యు ఈశ్వరన్,సాయి సుదర్శన్,రజత్ పటిదార్,సర్ఫరాజ్‌ఖాన్, తిలక్‌వర్మ,కుమార్‌కుషాగ్రా, వాషింగ్టన్ సుందర్, సౌరభ్‌కుమార్, అర్షదీప్‌సింగ్, తుషార్‌దేశ్‌పాండే,వ ఇద్వాత్‌కావరప్ప, ఉపేంద్ర యాదవ్ ఆకాశ్‌దీప్ యశ్‌దయాల్‌లున్నారు. మూడో అనధికార టెస్టులో కూడా సుమారుగా వీరే ఉన్నారు. తొలి రెండు టెస్టులకోసం రోహిత్‌శర్మ, శుభ్‌మన్‌గిల్,యశస్విజైస్వాల్, విరాట్‌కోహ్లీ, శ్రేయస్ అయ్యర్, కెఎల్‌రాహుల్, కెస్‌భరత్, ధ్రువ్‌జురెల్, రవిచంద్రన్ అశ్విన్, రవీంద్ర జడేజా, అక్షర్‌పటేల్, కుల్దీప్‌యాదవ్, మహ్మద్‌సిరాజ్, ముఖేష్‌కుమార్,జస్‌ప్రీత్‌బుమ్రా, ఆవేశ్‌ఖాన్‌లు ఉంటారు.



# టాటాలకే మళ్లీ ఐపిఎల్ టైటిల్‌స్పాన్సర్ హక్కులు!

**న్యూఢిల్లీ:** ప్రపంచ ఫ్రాంచైజీ లీగుల్లో ఐపిఎల్‌దే అగ్రస్థానం. రాబడితోపాటు ఆటలోనూ ఐపిఎల్ తిరుగులేని ఆధిపత్యంతో ఉంది. అందుకే ఐపిఎల్ బ్రాడ్‌కాస్టింగ్ రైట్స్‌తోపాటు టైటిల్‌స్పాన్సర్ హక్కులకోసం ప్రముఖ సంస్థలు తీవ్రంగా పోటీ పడుతుంటాయి. అయితే వచ్చే ఐదేళ్లపాటు టైటిల్ హక్కులను టాటా గ్రూప్‌సంస్థకే వచ్చినట్లు తేలింది. దానికోసం భారీ మొత్తం వెచ్చించనున్నట్లు తెలుస్తోంది. టైటిల్‌స్పాన్సర్ హక్కులను ఐదేళ్లపాటు స్మార్ట్‌ఫోన్‌కంపెనీ వివో 2018లో దక్కించుకుంది. కానీ దౌత్యపరమైన ఉద్రిక్తతలతో నిష్క్రమించింది. వివో ఒప్పందం స్థానంలో టాటాగ్రూప్ 2022లో టైటిల్‌హక్కులు పొందింది. టాటాగ్రూప్ 365 కోట్లు చెల్లించేలా మిగిలిన మొత్తం వివో కంపెనీ ఇచ్చేలా ఒప్పందం జరిగింది. టైటిల్ స్పాన్సర్‌కోసం నిర్వాహకులు బిడ్డింగ్ నిర్వహించారు. ఆదిత్య బిర్లాగ్రూప్ ఏడాదికి 500 కోట్లు చెల్లించేలా 2500 కోట్లతో టెండర్‌వేసింది. ఇదేమొత్తం చెల్లించేందుకు టాటాగ్రూప్ ముందుకువచ్చింది. దీనితో ఇన్విటేషన్ టు టెండర్ డాక్యుమెంట్‌లోని నిబంధనలతో టాటాకే హక్కులు దక్కాయని తెలిసింది. 2028వరకూ కొనసాగే టైటిల్ స్పాన్సర్ హక్కులకోసం టాటా ప్రతి సీజన్‌కు రూ.500 కోట్లు చెల్లించనుంది. లోక్‌సభ ఎన్నికల దృష్ట్యా లీగ్ తేదీలు ఇంకా ఖరారుకాలేదు. కొన్ని మ్యాచ్‌లు శ్రీలంకలో నిర్వహించాలని, ఆదేశ బోర్డు బిసిసిఐని కోరింది. ఇప్పటివరకూ భారత్‌తోపాటు దక్షిణాఫ్రికా, దుబాయ్‌లలో మాత్రమేఐపిఎల్ నిర్వహించారు. ఐపిఎల్ 2024 సీజన్‌లో 74 మ్యాచ్‌లు జరుగుతాయి. అయితే 2025 నుంచి మ్యాచ్‌ల సంఖ్యను పెంచాలని నిర్వాహకులు యోచిస్తున్నారు. 2025, 2026 సీజన్లలో 84కి 2027 సీజన్‌లో 94కి పెంచాలని చూస్తున్నారు.

# ఒకేసారి నలుగురు క్రికెటర్లు ఆటకు గుడ్‌బై!



**వెల్లింగ్టన్:** వెస్టిండీస్ క్రికెట్ బోర్డుకు భారీ షాక్ తగిలింది. పురుషుల క్రికెట్ టీమ్‌సభ్యులు అంతర్జాతీయ మ్యాచ్‌లు వదిలి టి20 లీగ్‌లు ఆడేందుకు ఆసక్తిచూపడంతో ఆజట్టు వెనకబడింది. తాజాగా మహిళల జట్టులోకూడా ఊహించని పరిణామం ఎదురయింది. జట్టులోని కీలకసభ్యులు నలుగురు స్టార్‌ప్లేయర్లు ఒకేసారి రిటైర్మెంట్ ప్రకటించారు. అనిసా మహ్మద్, షకేరా సెల్మాన్, కైసియానైట్, కిషోనా నైట్‌లు అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్‌బై చెప్పారు. విండీస్‌క్రికెట్‌బోర్డు ఈ అంశాన్ని ధృవీకరించింది. ఈనలుగురు కూడా 2016లో టి20 ప్రపంచకప్ గెలిచినజట్టులోసభ్యులు. అయితే మరో ఎనిమిదినెలల్లో బంగ్లాదేశ్ వేదికగా టి20 ప్రపంచకప్ జరగనుంది. ఈ పరిస్థితుల్లో నలుగురు మహిళాక్రికెటర్లు ఆటకు వీడ్కోలు పలకడం చర్చనీయాంశంగా మారింది. విండీస్ క్రికెట్‌ఫ్యాన్స్‌తోపాటు ఇతర దేశాల అభిమానునలు కూడా ఆశ్చర్యం వ్యక్తంచేస్తున్నారు. ఆఫ్‌స్పిన్నర్ అయిన అనిసా మహ్మద్ 2003 లో వెస్టిండీస్ తరపున వచినచంది. 20 ఏళ్ల కెరీర్‌లో 141 వన్డేమ్యాచ్‌ల్లో 141 వికెట్లుతీసింది. షకీరా సల్మాన్ 2008లో ప్రవేశించి ఇప్పటివరకూ 100 వన్డేలు, 96 టి20మ్యాచ్‌లు ఆడింది. 82 వికెట్లు, టి20ల్లో 51 వికెట్లు తీసింది. ట్విన్ సిస్టర్స్ కైసియానైట్, కిషోనా నైట్‌లో సుమారు రెండేళ్లకాలంలోనే అంతర్జాతీయ క్రికెట్‌లోకి వచ్చారు. వికెట్‌కీపర్ కమ్ బ్యాటర్ అయిన కైసియా నైట్ 87 వన్డేల్లో 1327 పరుగులుచేసింది. 70 టి20 మ్యాచ్‌ల్లో 801 పరుగులుచేసింది. మిడిలార్డర్‌లో బానయటర్‌గా నిలిచింది. కిషైనా నైట్ 51 వన్డేలు, 55 టి20లు ఆడితే వరుసగా 851 పరుగులు, 546 పరుగులుచేసింది. ఒకేసారి నలుగురు క్రికెటర్లు రిటైర్మెంట్‌ప్రకటించడం వెస్టిండీస్ క్రికెట్‌లోప్రకంపనలు రేపింది.



శనివారం హైదరాబాద్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న హెచ్‌సిఎ అధ్యక్షుడు జగన్మోహన్‌రావు

# భారత్ -ఇంగ్లండ్ టెస్ట్ మ్యాచ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి

## హెచ్‌సిఎ అధ్యక్షుడు జగన్మోహన్‌రావు వెల్లడి

**హైదరాబాద్, జనవరి 20,ప్రభాతవార్త:** ఐదేళ్ల తర్వాత భాగ్యనగరం అంతర్జాతీయ టెస్ట్‌మ్యాచ్‌కు అతిథ్యం ఇవ్వబోతున్న తరుణంలో హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సిఏ) శుభవార్త తెలపింది. ఇండియా -ఇంగ్లాండ్ మధ్య ఈనెల 25న మొదలుకానున్న తొలిటెస్టులో విద్యార్థులు (స్కూల్ స్టూడెంట్స్)తోపాటు ఆర్మీ జవాన్లకు ఉచితంగా మ్యాచ్‌లను వీక్షించే అవకాశం కల్పించింది. ఈమేరకు శనివారం ఉప్పల్ స్టేడియంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హెచ్‌సిఏ అధ్యక్షులు జగన్మోహన్‌రావు వివరాలు వెల్లడించారు. తాము హెచ్‌సిఏలో ఎన్నికైన తర్వాత నిర్వహించబోతున్న మొదటి అంతర్జాతీయ మ్యాచ్ అని మ్యాచ్ సజావుగా సాగేందుకు అన్నిఏర్పాట్లు చేశామన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మ్యాచ్‌ను ఉచితంగా చూపించాలని నిర్ణయించామని మ్యాచ్ చూడాలనుకునే స్కూల్‌నుంచి లెటర్ అందితేనే వారిని స్టేడియంలోకి ఉచితంగా ఆట చూసేందుకు అనుమతిస్తామన్నారు. ఒక్క స్కూల్‌కు ఒక్కరోజు మాత్రమే అవకాశం ఉంటుందని తెలిపారు. స్కూల్ పిల్లల టికెట్లకోసం ప్రత్యేక మైన డెస్క్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వివరించారు. పాఠశాల విద్యార్థులతో పాటు దేశ సేవ చేస్తున్న ఆర్మీ, నేవీ అధికారులకు ఈటెస్ట్ మ్యాచ్‌ను చూపించాలని నిర్ణయం తీసుకున్నట్లు జగన్మోహన్‌రావు తెలిపారు. ఆర్మీజవాన్‌లతోపాటు వారి కుటుంబసభ్యులకూ మ్యాచ్‌చూసేందుకు అనుమతిస్తామని ఇందుకు ఆసక్తిగలవారు సంబంధిత విభాగాధిపతితో సంతకం చేయించిన పత్రాలను సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు.

# విడాకులతో తెగిపోయిన సానియా షోయబ్ వివాహ బంధం



**కరాచి:** భారత టెన్నిస్‌స్టార్ సానియా మీర్జా పాకిస్తాన్‌క్రికెటర్ షోయబ్‌మాలిక్‌లు విడాకులు ఇరుదేశాల క్రీడా వర్గాల్లో హాట్‌టాపిక్ అయింది. అన్యోన్యంగా కనిపించే ఈ జంటమధ్య చిచ్చు రేపిందెవరంటూ తీవ్రస్థాయిలో చర్చ జరుగుతోంది. కాగా తాను పాకిస్థానీ నటి సనా జావెద్‌ను పెళ్లాడినట్లుచెపుతూ షోయబ్‌మాలిక్ సోషల్ మీడియాలో ప్రకటించడమే ఇందుకు కారణం. సానియా షోయబ్ విడిపోతున్నారంటూ గడచిన కొన్నాళ్లుగా వదంతులు వస్తున్నాయి. ఈక్రమంలో తాజాగా షోయబ్‌సనాతో తన పెళ్లిని ధృవీకరిస్తూ నిజమేనని ప్రకటించాడు. సానియాకు విడాకులు ఇచ్చిన తర్వాత ఈ వివాహంచేసుకున్నాడా? సానియానే షోయబ్‌తో బంధం తెంచుకుందా అన్న చర్చజరుగుతోంది. దీనిపై సానియా మీర్జా తండ్రి ఇమ్రాన్ మీర్జా మాట్లాడుతూ ఖులా పద్ధతినరపకారం సానియా షోయబ్‌కు విడాకులు ఇచ్చిందని తెలిపారు. 2010లో సానియా షోయబ్‌ల వివాహం జరిగింది. 2018లో ఈ జంటకు కుమారుడు ఇజహాన్‌జన్మించాడు. మరోవైపు సనా జావెద్‌కు కూడా ముందే వివాహం జరిగింది. 2020లో పాక్‌కు చెందిన ఒక గాయకుడిని పెళ్లిచేసుకున్న ఆమె 2023లో ఆతడితో విడిపోయింది. ఇదిలా ఉంటే సనాజావెద్‌తో ఉన్న వ్యవహారం తెలిసిన సానియా చెప్పాపెట్టకుండా భారత్‌కు వచ్చేసింద.ఇ ముస్లింలు ఘనంగా జరుపుకునే ఈద్‌పండుగ రోజు కూడా ఇద్దరూ వేరువేరుచోట్ల ఉండటం విడాకుల వార్తలకు బలంచేకూరింది. అయితే ఇటీవలి సానియా పోస్టులు కొంత బలం తెచ్చాయి. వివాహం కష్టం.. విడాకులు తీసుకోవడం కష్టం. మీకష్టమైన మార్గాన్ని మీరు ఎంచుకోండి అని మీర్జా ఇన్‌స్టాస్టోరీపెట్టింది. దీనితో మీర్జా షోయబ్‌లు విడిపోవడం ఖాయం అన్న వార్తలు వెలుగులోకి వచ్చాయి.

# వాణిజ్యం

# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జనవరి 20:** దేశీయ స్టాక్ మార్కెట్లు శనివారం నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి వచ్చిన సానుకూల సంకేతాలతో లాభాల్లో ప్రారంభమైన సూచీలు, ఆరంభ లాభాలను కోల్పోయాయి. చివరికి సెన్సెక్స్ 259.58 పాయింట్లు క్షీణించి 71,423.65 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 50.60 పాయింట్లు నష్టపోయి 21,571.80 పాయింట్ల వద్ద నిలిచింది. హిందుస్తాన్ యూనిలీవర్, టిసిఎస్, ఇండస్ ఇండ్ బ్యాంకు, మహీంద్రా అండ్ మహీంద్రా, హెచ్‌సిఎల్ టెక్నాలజీ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. కోటాక్ మహీంద్రా బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. అయోధ్య రామ మందిరం ప్రారంభోత్సవం నేపథ్యంలో మహారాష్ట్ర ప్రభుత్వం సోమవారం సెలవు ప్రకటించింది. దీంతో శనివారం మార్కెట్లు పనిచేశాయి. భారతీఎయిర్‌టెల్‌కు చెందిన భారతీ హెక్సాకామ్ ఐపిఒకు బోర్డు ఆమోదం తెలిపింది. భారతీ హెక్సాకామ్‌లో ఎయిర్‌టెల్‌కు 70శాతం వాటా ఉండగా, భారత ప్రభుత్వానికి 3శాతం వాటా ఉంది. పిఒలో భాగంగా 5 రూపాయలు ముఖ విలువ కలిగిన 10 కోట్ల ఈక్విటీ షేర్లను ఆఫర్ ఫర్ సేల్ ద్వారా విక్రయించనున్నారు. ఇందుకోసం సెబీకి సంబంధిత పత్రాలను భారతీ హెక్సాకామ్ సమర్పించింది. ఐపిఒలో భాగంగా ప్రభుత్వం తన వాటాను విక్రయించనుంది.



# మాజీ ఉద్యోగులపై కోర్టుకెక్కిన విప్రో..

**న్యూఢిల్లీ, జనవరి 20:** విప్రో మాజీ ఉన్నతస్థాయి ఉద్యోగుల తీరును తప్పుబడుతూ కోర్టును ఆశ్రయించడంపై కంపెనీ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ రిషద్ ప్రేమ్‌జీ స్పందించారు. మాజీ ఎగ్జిక్యూటివ్‌లపై కంపెనీ దాఖలు చేసిన వ్యాజ్యాలపై ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. దావోస్‌లో జరిగిన వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్‌లో రిషద్ ప్రేమ్‌జీ మాట్లాడారు. విప్రో ఉద్యోగులు వారు చేస్తున్న పనిలో గోప్యత పాటించడం అవసరం. ఆ గోప్యతను పాటించేలా చర్యలు తీసుకుంటున్నామని, ఇందులో ఎలాంటి వ్యక్తిగత అంశాలకు తావులేదని చెప్పారు. వ్యాజ్యాలు ఉద్యోగుల ఉపాధిపై దెబ్బకొట్టేందుకు కాదని, కేవలం వారు కుదుర్చుకున్న ఒప్పందాన్ని వ్యతిరేకించినందుకు ఈ చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. ఇక నవంబర్‌లో విప్రోలో సిఎఫ్‌ఒగా పనిచేసన జతిన్ దలాల్‌పై దావా వేసింది. అతను విప్రోలో సిఎఫ్‌ఒగా పనిచేసిన వెనువెంటనే కాగ్నిజెంట్‌లో సిఎఫ్‌ఒగా చేరారు. తద్వారా నిబంధనల్ని ఉల్లంఘించారని ఆరోపించింది. మూడవ త్రైమాసిక ఫలితాలు ప్రకటించిన తర్వాత ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రేమ్‌జీ సిఇఒ థియరీ డెలాపోర్టే గతంలో ప్రస్తావించిన అంశంపై మాట్లాడారు. కంపెనీ మాజీ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ జతిన్ దలాల్, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ మహ్మద్ హాక్‌పై వ్యాజ్యాలు దాఖలు చేయడం కంపెనీ కాంట్రాక్టు ఉల్లంఘించినందుకే తప్పా ఇందులో వ్యక్తిగత అంశాలకు చోటు లేదని చెప్పారు. ఇప్పుడు ఇదే అంశాన్ని రిషద్ ప్రస్తావించారు.



# అంబానీ ఆఫీసులన్నీ క్లోజ్!

**న్యూఢిల్లీ, జనవరి 20:** అయోధ్యలో జనవరి 22న జరుగుతున్న రాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని దేశంలోని ప్రజలే కాకుండా వ్యాపార సంస్థలు కూడా ఆహ్వానిస్తున్నాయి. ఈ అపూర్వ గట్టం సందర్భంగా తమ ఉద్యోగులకు ప్రత్యేక అవకాశాన్ని కల్పిస్తున్నట్లుప్రకటిస్తున్నాయి. తాజాగా రిలయన్స్ ఇండస్ట్రీస్ అయోధ్య రామమందిర కార్యక్రమాన్ని పురస్కరించుకుని తమ సంస్థల ఆఫీసులకు సెలవుదినాన్ని ప్రకటించారు. దీంతో ఉద్యోగులు జనవరి 22న తమ అభీష్ఠ దైవం రాముని కార్యక్రమాన్ని తిలకించేందుకు లేదా ఇంట్లో ప్రత్యేక పూజలు నిర్వహించుకునేందుకు వెసులుబాటు కల్పించబడింది. ముఖేష్ అంబానీ తీసుకున్న ఈ నిర్ణయం కారణంగా దేశంలోని అన్ని రిలయన్స్ కార్యాలయాల్లోని ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. జనవరి 22న రాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం మధ్యాహ్నం 12:20 గంటలకు ప్రారంభమవుతోంది. ఈ అపూర్వ ఘట్టం ఒంటి గంటకు పూర్తవుతుందని సమాచారం. ఇదే సమయంలో కేంద్ర ప్రభుత్వం తన ఉద్యోగులకు ప్రత్యేకంగా సగం రోజును సెలవుగా ప్రకటించింది. ఇందువల్ల సెంట్రల్ ఇండస్ట్రియల్ సంస్థలకు మధ్యాహ్నం 2.30 వరకు సెలవు దినంగా ప్రకటించబడింది.


# ఐపిఒ మోసాలపై సెబి సీరియస్..

**ముంబై, జనవరి 20:** 2023 నుంచి ఇప్పటి వరకు వచ్చిన ఐపిఒల్లో 95శాతం మేర ఇన్వెస్టర్లకు సానుకూల రాబడులను అందించాయి. చాలా తక్కువ సంఖ్యలో మాత్రమై ఐపిఒలుగా వచ్చిన కంపెనీలు నిరాశకు గురిచేసిన విషయం విదితమే. అయితే ఇప్పుడు ఈ ఐపిఒల వెనుక జరుగుతున్న మోసాలు బయటపడినట్లు తెలుస్తోంది. కేపిటల్ మార్కెట్స్ రెగ్యులేటరీ సెబి అందుకున్న సబ్‌స్క్రిప్షన్‌ల సంఖ్యను పెంచిందనే ఆరోపణలపై మూడు ఐపిఒలను మాధబి పూరి బుచ్ పరిశీలిస్తున్నట్లు కథనాలు వెలువరించాయి. అయితే ఈ క్రమంలో సదరు కంపెనీల పేర్లు కానీ, ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకర్ల పేర్లను కానీ ఆమె బయటకు ప్రకటించలేదు. కేపిటల్ మార్కెట్ వాచ్‌డాగ్ ఇటువంటి దుష్ప్రవర్తనలను అరికట్టడానికి చర్యలపై పనిచేస్తోందని అన్నారు. గడచిన కొన్ని నెలలుగా మార్కెట్లోకి ప్రవేశిస్తున్న కంపెనీల లిస్ట్ పెరుగుతున్న క్రమంలో మాధబి చేసిన కామెంట్స్ కీలకంగా మారాయి. వాస్తవానికి గడచిన యేడాదిలో సుమారు 175 ఎస్ఎంఇ కంపెనీల ఐపిఒలు మార్కెట్లోకి అరంగేట్రం చేయగా, దాదాపు 55 మెయిన్ బోర్డ్ కంపెనీల ఐపిఒలు చేయబడ్డాయి. ఈ క్రమంలో ఎస్ఎంఇ సంస్థలు మార్కెట్ల నుంచి దాదాపు రూ.5వేల కోట్లను మూలధన అవసరాల కోసం విజయవంతంగా సమీకరించాయి. అయితే 2022లో 40 ఐపిఒల ద్వారా సేకరించిన రూ.59,303 కోట్లతో పోలిస్తే ఐపిఒల ద్వారా మెయిన్‌బోర్డ్ ప్లేయర్‌ల నిధుల సేకరణ 2023లో 17శాతం తగ్గి 57 కంపెనీల ద్వారా రూ.49,434 కోట్లకు పడిపోయిందని ప్రైమ్ డేటాబేస్ డేటా సూచించింది. 2022లో మార్కెట్లోకి వచ్చి నిరాశకు గురిచేసిన ఐపిఒగా ఎల్ఐసి ఇన్వెస్టర్లకు చేదు అనుభవాన్ని సైతం మిగిల్చింది. ఈ అతిపెద్ద ఐపిఒ నుంచి భారత ప్రభుత్వం ఏకంగా రూ.21వేల కోట్లను పెట్టుబడిదారుల నుంచి సమీకరించింది. ఐపిఒల హడావిడి మధ్య ప్రాథమిక మార్కెట్ కార్యకలాపాల్లో ముఖ్యంగా ఎస్ఎంఇ స్థలంల్లో అధిక వాల్యుయేషన్‌లు, కొన్ని దుష్ప్రవర్తనలపై బుచ్ ఆందోళనలు వ్యక్తం చేస్తున్నారు.




# స్వల్పంగా పెరిగిన పసిడి ధరలు

**ముంబై, జనవరి 20:** ప్రపంచవ్యాప్తంగా మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా దేశీయంగా పసిడి ధరలు ప్రభావితం అవుతున్నాయి. ఈ క్రమంలో పెళ్లిళ్ల సీజన్ తిరిగి ప్రారంభం అవుతున్న వేళ మళ్లీ పసిడి ధరలకు రెక్కలు వస్తున్నాయి. 22 క్యారెట్ల బంగారం ధర శనివారం రూ.100 పెరిగింది. ఈ క్రమంలో చెన్నైలో రూ.58,250, ముంబైలో రూ.57,800, ఢిల్లీలో రూ.57,950, కోల్‌కతాలో రూ.57,800, బెంగళూరులో రూ.57,800, కేరళలో రూ.57,800, పుణెలో రూ.57,800, వడోదరలో రూ.57,800, జైపూర్‌లో రూ.57,950, కోయంబత్తూరులో రూ.58,250, పాట్నాలో రూ.57,850, మైసూరులో రూ.57,800, అయోధ్యలో రూ.57,950, నాసిక్‌లో రూ.57,850, మంగళూరులో రూ.57,800గా కొనసాగుతున్నాయి. అదే విధంగా 24 క్యారెట్ల బంగారం ధర రూ.100 మేర పెరిగాయి. చెన్నైలో రూ.63,550, ముంబైలో రూ,63,050, ఢిల్లీలో రూ.63,200, కోల్‌కతాలో రూ.63,050, బెంగళూరులో రూ.63,050, కేరళలో రూ.63,050, పుణెలో రూ.63,050, వడోదరలో రూ.63,100, జైపూర్‌లో రూ.57,950, కోయంబత్తూరులో రూ.63,550, పాట్నాలో రూ.63,100, మైసూరులోరూ.63,050, అయోధ్య లో రూ.63,200, నాసిక్‌లో రూ.63,100, మంగళూరులో రూ.63,050గా ఉన్నాయి. విజయవాడ, నెల్లూరు, తిరుపతి, కాకినాడ, అనంతపురం, కడప, కర్నూలు, విశాఖపట్నం, హైదరాబాద్, వరంగల్, నిజాంబాద్, ఖమ్మంలలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.57,800లుగా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ.63,050గా కొనసాగుతోంది. ఇదే క్రమంలో వెండి ధర కేజీకి రూ.200 తగ్గి రూ.77వేలుగా కొనసాగుతోంది.



# కోటక్ మహీంద్రా లాభం రూ.4,265 కోట్లు

**ముంబై, జనవరి 20:** ప్రైవేట్ రంగానికి చెందిన కోటక్ మహీంద్రా బ్యాంకు త్రైమాసిక ఫలితాలను విడుదల చేసింది. డిసెంబర్‌తో ముగిసిన మూడవ త్రైమాసికంలో బ్యాంకు ఏకీకృత ప్రాతిపదికన 6.75శాతం వృద్ధితో రూ.4,264.78 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. గతేడాది ఇదే సమయంలో నికర లాభం రూ.3,995.05 కోట్లుగా నమోదైంది. స్టాండ్ లోన్ పద్ధతిలో కోటక్ మహీంద్రా బ్యాంకు లాభం రూ.3,005 కోట్లుగానమోదైంది. గతేడాది ఇదేసమయంలో రూ.2,791.88 కోట్లతో పోలిస్తే అధికం కాగా, సెప్టెంబర్ త్రైమాసికంలో ఆర్జించిన రూ.3,190.97 కోట్లతో పోలిస్తే తక్కువ. మొత్తం ఆదాయం కూడా రూ.10,947 కోట్ల నుంచి రూ.14,096 కోట్లకు పెరిగింది. నిర్వహణ ఖర్చులు రూ.3,751 కోట్ల నుంచి రూ.4,284 కోట్లకు పెరిగాయి. గతేడాది ఇదే త్రైమాసికంలో ప్రివిజన్లు రూ.149.83 కోట్లు కాగా, ఈ సారి ఆ మొత్తం రూ.578.14 కోట్లకు పెరిగింది. ఇది నికర లాభంపై ప్రభావం చూపింది. సెప్టెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో స్థూల నిరర్థక ఆస్తుల నిష్పత్తి 1.72 శాతం కాగా, ఈ సారి 1.73శాతంగా నమోదైంది. ఆర్‌బిఐ మార్గదర్శకాలను అనుసరించి ప్రత్యామ్నాయ పెట్టుబడి నిధుల్లో ఇన్వెస్ట్‌మెంట్‌కుగానూ 190.13కోట్ల రూపాయలు కేటాయించినట్లు బ్యాంకు వెల్లడించింది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.